THE ANDHRA PATRIKA-MADRAS.

సిద్ధముగ నున్నవి! సిద్ధముగ నున్నవి!
కాంచన దీపం
(స్టీవెన్సన్) వెల 1-8-0
అనువాదం: నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

318289

శ్రీ మద్భగవద్గీత
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 128 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారం 8-8-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

కాశ్మీర్ వ్యవహారంలో పరిష్కర్తృత్వ పద్ధతికి ఎన్నడూ అంగీకరించం

జనీవా సంప్రతింపులు

రెండువారాల పర్యంతం జరిగే సూచన

యునైటెడ్ ప్రెస్సు, ఆగస్టు 7. కాశ్మీరు ప్రతిష్టంభనను తొలగించేందుకు ముస్సన్ డి డాక్టర్ గ్రాహం అస్వీకృత ఈ నెల 26వ న జనీవాలో ప్రారంభమయ్యే సంప్రతింపులు కనీసం రెండు వరకూ కూడా కొనసాగవచ్చునని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

జనీవాలో సంప్రతింపులు జరగాలని మొట్టమొదట ప్రతిపాదించినప్పుడు వారంపరిలోపలనే ఈ సంప్రతింపులు పూర్తికావచ్చునని డాక్టర్ గ్రాహం భావించారు. అనుకున్నవిధంగా సంప్రతింపులు వారం పదిరోజులలో ఒకదారికి రాకపోతే మరోవారం పదిరోజులు కూడా ఈ సంభాషణలను కొనసాగించవలసివుంటుందని డాక్టర్ గ్రాహం ఇప్పుడు భావిస్తున్నారు.

డిమిలిటరీకరణకార్యక్రమం అక్కడ జరిగే జనవాక్యనిర్ణయాధికారి అధికారి నిమిత్త పాల్గొనాలని డాక్టర్ గ్రాహం ఇదివరకు సూచించారు తిరిగి ఆ విషయాన్ని జనీవా సంప్రతింపుల్లో గ్రాహం ప్రస్తావించక పోవచ్చునని కమిటీవర్గాలవారు భావిస్తున్నారు.

జనీవా సంప్రతింపులు ముఖ్యంగా డిమిలిటరీకరణ సందర్భంలో వచ్చిన వేచిలను పరిష్కరించవలసి ఉన్నదని తీర్మానపడినదని, డిమిలిటరీకరణ అవసరత పక్షం పైన్యం ఎంతవుండాలనే విషయమై సమాధానం కాంక్షించడమే ఈ జనీవా సంప్రతింపులు ముఖ్యోద్దేశ్యం అని అధికారులు తెల్పుతున్నారు.

అక్కడనుంచి డాక్టర్ గ్రాహం కాశ్మీరు ప్రతిష్టంభనను తొలగించేందుకు పదిరోజుల క్రితం ప్రతిపాదనలు చేయడానికి భారత పాకిస్థాన్ ప్రభుత్వాల యుక్తిని కోరవచ్చును. తిరిగి ఢిల్లీకి వచ్చేముందిలో ఇలాంటి సూచన చేసిన ఉద్దేశ్యం గ్రాహంకు వున్నట్లు లేదు.

లండన్, ఆగస్టు 6: ఇరాన్ ప్రభుత్వానికి అమెరికా రిలీఫ్ డబ్బు ఇవ్వడం యిష్టపోతున్నదనే వదంతి రాజకీయ వర్గాల్లో ప్రచారమవుతున్నది. అమెరికా యిట్టివర్తన తీసుకొనే పక్షాన యితే బ్రిటన్‌కూడా అందుకు యిదే కారణంగా చెప్పుకుని ఇరాన్‌కు ఇవ్వడం మానుకోవచ్చు. ఇట్టి ఋణానికి బ్రిటన్ సుముఖంగా వుండడంవల్ల ఇరాన్‌లో రాయబారాలు తిరిగి ప్రారంభించడం సుకరమవుతుందని రాజకీయ వర్గాల వారు భావిస్తున్నారు. సైనిక ప్రభుత్వాన్ని గుర్తించడానికి అమెరికా ఇరాన్‌కు మిలిటరీ సలహా కార్లను పంపవచ్చునని కూడా తూర్పువర్గాలవారు అంటున్నారు.

ప్రజాసభలో నెహ్రూ ఉద్ఘాటన

శాంతియుత పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తామని ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 7: పార్లమెంటు ప్రజాసభలో నేడు కాశ్మీర్‌ను గూర్చిన చర్చను ప్రారంభిస్తూ, భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ, ఈ సమస్యను తేల్చడం విషయంలో ఇండియా పరిష్కర్తృత్వ పద్ధతికి ఎన్నడూ అంగీకరించదని స్పష్టంచేశారు.

కాశ్మీర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను భగ్నంచేసే ఎట్టి పద్ధతికిగాని మనం అంగీకరించం. అట్లాగే మన కర్తవ్యాన్ని కుంటితం చేయుమాదే ప్రయత్నాలనుకూడా సహించడం జరగదు. ఈ రెండు విషయములు మినహా, కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కరించుకోడానికి ఎన్ని ప్రయత్నాలు చెయ్యాలో అన్ని ప్రయత్నాలు చేస్తాం అని సభ్యులు హర్షధ్వానాలు చేస్తూవుండగా నెహ్రూ ప్రకటించారు.

ఇది మనం అనుసరిస్తున్న పద్ధతి. ఇక ముందు ఆ పద్ధతినే అనుసరిస్తాం. కాశ్మీరీలను నీవు తరుచులోకడం, నీవు ఇచ్చినమాటలను భంగపరచడం, ఇవి మాత్రం పనికిరావు. అదేవిధంగా అటు కాశ్మీర్ ప్రజలకు, ఇటు ఇండియా ప్రజలకు, ఇచ్చిన మాటలను, చేసిన వాగ్దానాలను భంగపరచడం ఎన్నడూ జరగదు అని ఆయన విశదీకరించారు.

కాశ్మీర్ తనకు కావాలని ఇండియాలో చేరింది. ఒక సంవత్సరం క్రిందట, రాజ్యాంగ పరిషత్తుకుగాను అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఇండికాంగ్రెస్ అభ్యర్థులు ఎంతటి ప్రేమ వున్న ఇండియాలో కలిసి వుండాలని వారు ఎంతగా కోరుకున్నదీ, వ్యక్తం అయినాయి. ఇప్పుడు కూడా, మరొప్పుడైనా పరిస్థితి వారి ఈ భావాన్ని తెలుసుకునేందు ఏ ఇతర పైన పద్ధతిని అనుసరించినా, ఇదే ఫలితం కన్పిస్తుంది. అందులో తనకు ఎట్టి అనుమానమూ లేదని నెహ్రూ అన్నారు.

కాశ్మీర్‌కు, ఇండియాకు మధ్య జరిగిన ఒప్పందాన్ని గూర్చి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులలో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని, తిక్కన రాష్ట్రాలకన్నా విశిష్టంగా చూడవలసి వున్నదని నెహ్రూ స్పష్టంచేశారు.

(3-వ పేజీ చూడుడు)

మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ

బ్రిటన్ క్రొత్త ప్రతిపాదన

లండన్, ఆగస్టు 6: మధ్యప్రాచ్య దేశాల భద్రతకై ప్రెస్టిలో ప్రాంతీయ రక్షక దళవ్యవస్థ కొత్త వ్యవస్థనొకటి ఏర్పాటు చేయాలని బ్రిటన్ ఒక క్రొత్త ప్రతిపాదనను చేసింది. ఈ ప్రతిపాదనలను బ్రిటిష్ ప్రభుత్వం మధ్యప్రాచ్య రక్షణపథకంతో సంబంధంగల అన్ని రాజ్యాలకూ పంపవలసి తెలుస్తున్నది. ఈ ప్రతిపాదనలను అమలు పరచేందుకు త్వరలోనే ఆయా రాజ్యాల ప్రతినిధులు సమావేశం కావలసి కూడా తెలుస్తున్నది. ఈజిప్టు రాజకీయ పార్టీలు కుట్రలజరిగే ఈ సమావేశానికి ఈజిప్టు ప్రభుత్వంకూడ ఆహ్వానింపబడవచ్చును.

టర్కీ మంత్రులు అక్టోబరులో బ్రిటన్ వచ్చినప్పుడు మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ ప్రణాళికను గురించి చర్చలు జరగవచ్చు.

అమెరికా వైఖరి

బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిపాదనలు చేస్తే అమెరికా ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు చేయగలదని అమెరికా విదేశాంగ కార్యాధ్యక్షుడు డీన్ ఆచార్డ్‌సన్ వాషింగ్టన్‌లో నేడొక ప్రకటన చేశారు.

నేటి ఈ చర్చను పార్లమెంటు సభ్యులంతా సభకు హాజరై కారణం చేత సభ క్రిక్కిరిసివుంది. అట్లాగే ప్రేక్షకుల స్థానాలుగూడా నిండిపోయినయి. ప్రధాని ఇంతమంది చేరిక సభకు ఉత్తేజం కలిగి మాటలాడుతూ, కాశ్మీర్ విషయమై తాను అనుసరించిన విధానాన్ని ఈ సభలో అధిక సంఖ్యాకులైన సభ్యులేగాక, దేశంలోగూడా అధిక సంఖ్యాకులైన జనం బలపరుస్తున్నట్లు వ్యక్తం చేశారు. ఈ సభవారేగాకు, ఇంతకు ముందు సభవారుగూడా ఈ నావిధానాన్ని ఆమోదించారు. దేశంలో అనేకమంది పెద్దలు, చిన్నలు, మిత్రులు ఈ సమస్యగూర్చి నాకు అనేక వైపు సలహాలు ఇచ్చారు. వాటిని నేను పాటించాను. అట్లాగే విదేశాలకు చెందిన అనేకమంది అనేక సలహాలు ఇస్తున్నారు. వాటిని స్వీకరిస్తాం. కాని ఎక్కువగా మనస్సులకు విరోధాన్ని తెచ్చుకొని సలహా ఇవ్వడం జరుగుతుందో, ఎక్కువగా ఆలోచనలు తెచ్చిపెట్టనుగూడా ఒక దాన్ని జరిచేయడం జరుగుతుందో, దాన్ని మేము తిరస్కరిస్తాం. పెద్దిరింపులతో అయిన సలహా మనకు అక్కరలేదు అని నెహ్రూ అన్నారు.

గ్రామం మధ్యప్రాచ్యాన్ని గూర్చి మాటలాడుతూ, మనకు సంబంధించిన మంతవరకు, ఆయనకు ఈ ప్రయత్నంలో నిజమైనదానా సహాయం చేస్తానని నెహ్రూ ప్రకటించారు.

ఇట్టిపద్ధతిని గూర్చి కొంతమందికి విరుగు పుట్టవచ్చు. అయితే ఈ సమస్య శాంతియుతంగా పరిష్కరించుకోవడం అన్నా, శాంతిని సాధించడం అన్నా, అంతా పాటుపడడానికి యోగ్యమైన విషయాలు కాబట్టి, విరుగులన్నవి పుట్టినా, దాన్ని కొక్కచేయకుండా, ప్రయత్నం చేయడం ఎప్పుడూ ఉచితం అన్న విషయాన్ని మరవడం తగదు అని ఆయన స్పష్టం చేశారు.

ఇంతవరకు మనితిలో ఇండియా ఎట్లా వ్యవహరించిందో, ఇకముందు గూడా అట్లాగే వ్యవహరించగలదని నెహ్రూ చెప్పారు. ఒక సమస్యను పరిష్కరించుకోవలసి వచ్చినప్పుడు దాన్ని శాంతియుతమైన మార్గాల ద్వారా పరిష్కరించుకోడానికి ఎన్ని విధాల కృషి చేయవచ్చునో, అన్ని విధాలా చెయ్యి; అయితే అక్కడిలో నీవు ప్రాణాపదంగా ఎందుకోసే ఏ ముఖ్య విషయాన్ని కలులుకోకు—

"కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు అంటే ప్రత్యేకాభిమానం ఏమీ లేదు"

తనవైఖరిని అపార్థం చేసుకుంటున్నారని పబ్లిక్ వర్కర్సు మంత్రి ప్రకటన

మద్రాసు, ఆగస్టు 6 "కృష్ణా పెన్నారు ప్రాజెక్టు అంటే నాకు ప్రత్యేక పక్షపాతం ఏమీ లేదు. దాని పరిశోధన పూర్తి అయినది. గనుక దీన్ని మద్రాసు ప్రభుత్వంవారు అదనపు ప్రణాళికలో చేర్చవలసిందిగా పరిశోధన పూర్తి అయిన ఇతర ప్రాజెక్టులతోపాటు ప్లానింగ్ కమిషనుకు పంపిస్తున్నారు. అందిరాంపల్లి ప్రాజెక్టు పరిశోధన మాకు తెలిసినంతవరకు కాలేదు. గనుక అదనపు ప్రణాళికలో మద్రాసుకు సంబంధించినంత వరకు దానికి స్థానం లేదు" అని మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సుమంత్రి రంగారెడ్డిగారు నేడు ఆంధ్రప్రతినిధికి చెప్పారు. పత్రికలూ ప్రతినిధులు తమ వైఖరి తెలుసుకొనవలసి తమను ప్రతిరోజూ విమర్శిస్తున్నారనీ, ఈ సందర్భంలో తమను విమర్శించే పాలంతా తమ వైఖరిని తెలుసుకోవడం అవసరమని అన్నారు.

శ్రీ రంగారెడ్డిగారు ఇట్లా చెప్పారు. "కృష్ణా పెన్నారు ప్రాజెక్టుమీద నాకు ప్రత్యేక పక్షపాతం ఏమీ లేదు. ప్లానింగు కమిషనువారి పంచవర్ష ప్రణాళికలో ఏ ప్రణాళికైనా చేర్చవలసిందే వారు కొన్ని పరిశీలనలు పెట్టారు. మొదట నిర్వహణలో ఉన్న ప్రాజెక్టులకు వారు ప్రాధాన్యం ఇచ్చారు. పరిశోధన పూర్తి అయినవాటికి పంచవర్ష ప్రణాళికలో చేర్చని స్కీములు చాలా ఉన్నవి. అదనపు ప్రణాళికలో చేర్చుటకు పరిశోధన పూర్తి అయిన కొన్ని స్కీములను మద్రాసు ప్రభుత్వంవారు పంపాలని చేశారు. అందిరాంపల్లి స్కీము పరిశోధన కాలేదు. అందువల్ల దానికి అదనపు ప్రణాళికలో స్థానంలేదు."

"అందిరాంపల్లి కడపకు దాపుగా వుంది అని ఎప్పుడూ అనలేదు. కడపకన్న నిర్లక్ష్యం చేయబడిన జిల్లా మరొకటి లేదు. మనకు బడిన జిల్లాల అవసరాలను ముందు చూడాలి. మీరు కృష్ణా పెన్నారు అనండి. మరో పేరు పెట్టండి అట్లా అవసరాల తీర్చడం ప్రభుత్వ కర్తవ్యం. రాయలసీమ అవసరాలు తీర్చడం ప్రాధాన్యవృద్ధి అనివుంటే అసలు ఆంధ్ర జిల్లాలవాట అట్లావుండకుండ నేను అవసరమైన రాష్ట్రానికంతటికీ ఉత్తమమైన స్కీమును గూర్చి నిలకడదృష్టిలో యోచించవచ్చును. అందువల్ల అసుగడుక్కి ముప్పుల్ని కలిగించడంవల్ల ఎవ్వరికీ ప్రయోజనం లేదు."

మరి భోగాపురమిటీ సందర్భంలో నీ పేరు చెప్పి మద్రాసు ప్రభుత్వం ఏమిచేస్తుంది. అని ప్రశ్నించగా "భోగాపురమిటీవారి నీ పేరు చెప్పి మనం ఎందుకు ఊహించాలి? తప్పక జరగవచ్చు" అని మంత్రిగారు అన్నారు. కృష్ణాగోదావరీ, పరులపై ఏ ఏ ప్రాజెక్టులు ఎక్కువ ప్రయోజనకరమైనవి పాంతీకరంగాను, ఆర్థికంగాను ఉత్తమమని నిర్ణయాధ్యాలో పరిశీలించవలసినదిగా భోగాపురమిటీ నియమింపబడినది. ప్రాంతీయ అవసరాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్న ప్రజాందోళన ఫలితంగానే గదా అని అడిగగా మంత్రిగారు ఇట్లా బదులు చెప్పారు: "భోగాపురమిటీ నియమించినట్లుగా బయటికి రానున్నదికదా కచ్చితమైన అవగాహన చూపవచ్చు."

వంశధార ప్రాజెక్టు

వంశధార ప్రాజెక్టు పరిశోధనగూర్చి ఇంగా చెప్పారు: "వంశధార్లిగా ఇందుకు అంతోదన జరుగుతున్నదనుట వాస్తవం. దీనుబట్టి వానికన్న ప్రయోజనకారి అన్నదనుట వాస్తవం. అయితే దరాళ్ళ ప్రకారం కొన్ని చిక్కులు వచ్చినవి. దీని పరిశోధన జరగాయినదన్నదనుట నిజం గాదు. ఈ పరిశోధన త్వరగా పూర్తి అయి, ఇది పూనుకోవలసిన ప్రాజెక్టు అని నా వ్యక్తిగత అభిప్రాయం."

ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లుకు ప్రజాసభ ఆమోదం

సలహాసంఘాలఅధికారాల విస్తృతం చేయడానికి ప్రభుత్వ సమ్మతి

డిటెన్షన్ కాలాన్ని ఏడాదికి పరిమితం చేయడానికి పార్లమెంటు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 6: పార్లమెంటు ప్రజాసభ నేడు ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లును ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 298 మంది, బిల్లుకు ప్రతికూలంగా 61 మంది ఓటు చేశారు. బిల్లును 235 ఓట్ల తేడాతో ప్రజాసభ ఆమోదించింది.

నేడు యీ బిల్లునుగూర్చి జరిగిన చర్చలో హోం మంత్రి డా॥ భట్నాగర్ రెండు సవరణలు అంగీకరించారు. ఒక సవరణ అనుసరించి సలహాసంఘాల అధికారాలు మరింత విస్తృతం అవుతాయి. దీన్ని పురస్కరించుకొని సలహా సంఘాల వారు డిటెన్షన్లకు సంబంధించిన సమాచారాన్ని పక్క రాష్ట్రం ప్రభుత్వం కోరవచ్చునని, డా॥ భట్నాగర్ ప్రభుత్వం తెలుపుతుంటే, ఈ బిల్లుకు అధారంగా దేశంలో సూచనలు, విదేశీ ఏజంట్లు, అల్లరిమూకలు తిరిగి చెడగడం అన్న పేరుపెట్టి దేశాన్ని జాగాలోకాపరచవచ్చునని వాదించారు. హోం మంత్రి డా॥ భట్నాగర్ ఈ విధమైన వివరణలకు సమాధానం కల్పించి..బిల్లును తీసుకురావడం ప్రభుత్వానికి ఏమంత సంతోషం కల్గించే విషయం కాదన్నాడు. అయినా దేశంలో జాగ్రత్తన్ని కమ్మే వ్యక్తులు, పౌరులను వ్యక్తులు, పౌరులను వ్యక్తులు గాటట్టి, దీన్ని తీసుకొనాక తప్పదనీని, ఒక సంవత్సరం అనంతరం, పరిస్థితులన్నీ చక్కబడి, ఇట్టి బిల్లు అవసరం అక్కరలేకపోతే అప్పుడే దీన్ని రద్దుచేసి వేయవచ్చునని గూడా ఆయన చెప్పారు.

రాజ్యాంగంలో సవరణను లందరికీ ఓటు నిచ్చి, కేంద్రానికి ఒకసారి ఎన్నికలు జరిపే పాలకాలాన్ని కల్పించింది. ఈ ఎన్నికలు మామూలుగా జరుగుతూ వున్న పక్షంలో రాజ్యాంగాన్ని అందరికీ ఉద్దేశించిన పద్ధతిలో నూర్పుకోవడం సమస్యమాత్రం కాదు. అట్టి సందర్భంలో ప్రభుత్వాన్ని మార్చడానికని, రాష్ట్రాన్ని పగలకు దిగడం కలలో నాకు అర్థం కావడంలేదు. ఎవరన్నా, రాష్ట్రాంతర్వాదా, జిల్లాయొక్క ప్రత్యేక ధోరణ కలిగిన కలవనుకుంటే, వారు సంగతి సందర్భాలు తెలియనివారనే అనాలి ఈ ప్రభుత్వం శాంతియొక్క ప్రదర్శకు, (3-వ పేజీ తరువాయి).

ఆంధ్రజిల్లాల్లో పురపాలక సంఘాలకు ఎన్నికలు

తాత్కాలిక కార్యక్రమ నిర్ణయం: రెండురోజుల్లో అధికార ప్రకటన

మద్రాసు, ఆగస్టు 7: మద్రాసు ప్రభుత్వంవారు ఆంధ్రదేశంలోని మున్సిపాలిటీలను 'ఎ' 'బి' వర్గాలుగా విభజించి ఎన్నికల కార్యక్రమ ముసాయిదాను తయారుచేశారు.

ఒకటి రెండు రోజుల్లో ఖరారుచేసి తేదీలు ప్రకటిస్తారు. ఇప్పటి కార్యక్రమము ఈవిధంగా ఉన్నది.

	'ఎ'వర్గం	'బి'వర్గం
నోటీసు ప్రకటన	ఆగస్టు 11వ తేదీ	ఆగస్టు 28వ తేదీ
నామినేషన్ల స్వీకరణ	ఆగస్టు 19 20 21 తేదీలు	సెప్టెంబరు 6 7 8 తేదీలు
నామినేషన్ల పరిశీలన	ఆగస్టు 22వ తేదీ	సెప్టెంబరు 9వ తేదీ
పోటీలేని పక్షము నామినేషన్ల ఉపసంహరణ	ఆగస్టు 27వ తేదీ	సెప్టెంబరు 13వ తేదీ
పోటీవున్న పక్షము నామినేషన్ల ఉపసంహరణ	సెప్టెంబరు 5వ తేదీ	సెప్టెంబరు 17వ తేదీ
ఎన్నిక జరిగే తేదీ	సెప్టెంబరు 10వ తేదీ	అక్టోబరు 8వ తేదీ
ఫలితాల వెల్లడి	సెప్టెంబరు 17వ తేదీ	అక్టోబరు 7వ తేదీ

ఒక్క తిరుగుబాటుదారుని మటుకు ఎన్నికచేశారు. నోటీసు అక్టోబరు 14 వ్రాస్తారు. అక్టోబరు 15వ తేదీన జరుగుతుంది. 'ఎ' వర్గములోని మున్సిపాలిటీలపేర్లు ఇవి: (1) అనంతపురం, (2) చిత్తూరు, (3) ప్రొద్దుటూరు, (4) కోవెలకొండ, (5) పెద్దాపురం, (6) ఏలూరు, (7) పాలకొల్లు, (8) పర్చూరు, (9) గుడివాడ, (10) కర్నూలు, (11) నంద్యాల, (12) విజయనగరం.

'బి' వర్గంలోని మున్సిపాలిటీలు ఇవి. (1) అనకాపల్లి, (2) భీమునిపట్నం, (3) బిళాంపట్నం, (4) పాలూరు, (5) శ్రీకాకుళం, (6) గూడూరు, (7) నెల్లూరు, (8) బందరు, (9) విజయవాడ, (10) గుంటూరు, (11) తెనాలి, (12) చీరాల, (13) ఒంగోలు, (14) బాపట్ల, (15) అమలాపురం, (16) రాజమండ్రి, (17) కడప, (18) తిరుపతి, (19) హిందూపురం, (20) ఆదోని, (21) బళ్లారి, (22) హుజూరాబాద్.

ఏలూరు మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి

ఏలూరు మున్సిపల్ చైర్మన్ ఓటర్ల జాబితాలతో గాదాలు తేలకలవి ఉన్నందున తమ పట్టణ ఎన్నికలు 'బి' వర్గం ప్రకారం జరుపవలసిందని కోరిన విజ్ఞప్తిని ప్రభుత్వంవారు పరిశీలనతో యోచిస్తున్నారని తెలుస్తోంది.

మద్రాసు, ఆగస్టు 6: పరిషియాలో రాజ్యాంగ చట్టం ద్వారా పార్లమెంటు పద్ధతిలో కూడిన ప్రజాప్రభుత్వం ఏర్పడి 47 సంవత్సరాలైంది. ఆగస్టు 8 తేదీన పరిషియా ప్రజాప్రభుత్వ రాజ్యాంగమునకు వార్షికోత్సవం. ఈ సందర్భంలో పరిషియా చక్రవర్తి యగు షా రేడియోలో ఒక విషయం ప్రసంగించారు. ప్రజలందరూ అయోమయంలో ఉండాలన్నాడు. పరిషియా ప్రధాని మొసాడెక్ ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు. పరిషియాలోని తైల శాయిలు గనుల విషయములో బ్రిటిష్ కంపెనీలకు పరిషియా ప్రభుత్వానికి వచ్చిన వివాదమును విచారించడానికి హేగ్ నగరంలోని అంతర్జాతీయ న్యాయస్థానమునకు విచారణాధికారం లేదని హేగ్‌కోర్టు తీర్పునిచ్చింది. గనుక ఇది పరిషియాకు ఒక విజయం. పరియాకు పార్లమెంటు సహాయంతో ప్రజల తోడ్పాటుతో పరిషియా శాంతి గల చిక్కులను త్వరలోనే తొలగింపవలసివుంటుంది.

పసిఫిక్ ప్రాంత రక్షణ చర్చలు

ఇతర రాజ్యాలను ఆహ్వానింపకుండుటకు హోనోలులూ సమావేశ నిర్ణయం

హోనోలులు, ఆగస్టు 7: పసిఫిక్ ప్రాంతంలో కమ్యూనిస్టు దైవాల్లో రాగల ముప్పుమరించి పసిఫిక్ రక్షణ సంఘ ప్రతినిధులు నేటి సమావేశంలో చర్చించినట్లు తెలుస్తున్నది. ఆదివారం సమావేశంలో అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మంత్రులు ప్రముఖ పాత్రధారులను సమీక్షించారు.

పసిఫిక్ ప్రాంతంలో రక్షణ ఏర్పాట్లు ఏ పరిస్థితిలో వుండి సైనిక సలహాదారులు మంత్రులకు సవివరంగా నివేదించారు.

ఇతర పసిఫిక్ రాజ్యాలను తమ ప్రతినిధులను పరిశీలకులుగా పంపమని కోరకూడదని మంత్రులు సమావేశం తీర్మానించినట్లు యూ పి గా తెలుస్తున్నది. పసిఫిక్ ప్రాంతపు రాజ్యాలు చాలా వున్నవనీ, వందలో కొన్ని రాజ్యాలను పిల్చి, కొన్ని రాజ్యాలను వదలివేయడం సాధ్యంకాదని మంత్రులు భావించి ఈ నిర్ణయానికి వచ్చినట్లు కొన్నిచోట్ల ఉద్యోగి ఒకరు అన్నారు. అయితే ఇతర రాజ్యాలతో అన్ని విషయాలనూ అమూలాగ్రంగా చర్చించాలనే అభిప్రాయాన్ని మంత్రులందరూ వెల్లడించారు

పసిఫిక్ మంత్రి సైనిక ప్రతినిధుల కార్యాలయం కెరల్ హార్బర్ లో ఏర్పాటు కావచ్చునని తెలుస్తున్నది.

ఇక్కడ జరిగిన సమావేశాల్లో పరియా వ్యవహారం సమగ్రంగా చర్చింపబడినట్లు తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికాలో నానాటికి తీవ్రమవుతున్న శాసనధిక్కార ఉద్యమం

ఇప్పటికి 1700 మంది అరెస్టు

జోహన్నెస్‌బర్గు, ఆగస్టు 6: దక్షిణ ఆఫ్రికా రాజధాని నగరం. ఆఫ్రికా అంతటా ప్రబలింది. ప్రత్యేకంగా అరెస్టులు చేయడం, అనగా ఇదివరకు 70, 80 మంది అరెస్టు చేయడం పర్వ సామాన్యమైంది' అని పి. టి. ఐ. విలేకరి తెలుపుతున్నాడు. కొన్ని రోజుల క్రిందట వేలకొద్దిమందిని ఒకటంటూ కోర్టులలో విద్యార్థులు దొమ్మిచేసి, భవనాలను తగలబెట్టారు. పోలీసులు తుపాకులు కాల్చిందాకా వారు వెనక్కిపోలేదు. తమ ఉపాధ్యాయులలో ఒకరిని బర్తరఫు చేయడంవల్ల విద్యార్థులు ఈ అల్లరులు చేశారు. పోలీసులు ఆ విద్యార్థులను వెనకకు తరుముతూ పారిపోకుండా వల్ల గాయపడి రాత్రి అంతా బయట పడివుండేవరకిల్లవారు మరణించారు. ఇంతవరకు 1700 మందిని అరెస్టయినారు శ్వేతీయుల ఉద్యమం కేవలం, గ్రామాలను సూచేలను, ప్రిటోరియాలను గూడా వ్యాపించింది. గ్రామాలలో శ్వేతీయులు ప్రత్యేకించిన ఒక ప్రాంతంగుండా నల్లవి 11 మంది భారతీయులను, ఆఫ్రికన్లను అరెస్టు చేశారు. వివిధ జాతులను వివిధ ప్రదేశాల్లో ప్రత్యేకించే చట్టాలను శ్వేతీయులు కఠినతరిస్తున్నారు. అన్యాయమైన చట్టాలను ధిక్కరించడానికి యిప్పుడు సాగుతున్న ఉద్యమం అంతమయినప్పటికీ ఇంతకంటే బలవత్తరమైన ఉద్యమం ప్రారంభ పడగలదని ప్రభుత్వంవారు కఠినతరమైన చర్యలు తీసికొన దలుస్తున్నారని న్యాయశాఖమంత్రి స్వార్టు చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది స్వార్టు యిలా చెప్పినప్పటికీ పాలనాధికారుల్లో పట్టికమంచి ఆఫ్రికన్లను తొలగించి గూడవను నిరసించుకోవాలని ద. ఆఫ్రికా ప్రధాన మంత్రి తెరపక్కనవారికి సలహా యిచ్చారు. 'బిగ్ కెట్' అనే కెలాల్ పత్రిక ఒకవ్యాసం వ్రాస్తూ శ్వేతీయులలో విద్యావంతులు, విద్యాలేనులకు విచక్షణ చూపాలని వ్రాస్తున్నది. శ్వేతీయులందరిపట్ల విచక్షణ చూపితే అందరు ఏకమవుతారని, ఆఫ్రికన్ జాతీయత పెరుగుతుందని పత్రిక వ్రాస్తున్నది.

మద్రాసు క్యాసినోలో ప్రతిరోజు 3 ఆటలు
8—8—52 నుండి బెల్లంపాలెం మాత్రమే
వాహినీవారి స్వర్గసీమ
భానుమతి * నాగయ్య * జయన్న నటించినది.
డైరక్టర్: B N. రెడ్డి

స్టిల్బ్యాటర్లు:
ఆంధ్ర: ఆంధ్ర ఫిలిమ్ సర్క్యూట్, గాంధీనగర్, విజయవాడ. * కిడెడ్ వర్షాలు: తిరుపతి ఫిల్మ్ బ్యూటింగ్ కంపెనీ, గుంతకల్లు * సైదాబాద్ స్టీల్ కాస్టు ఆఫీసు పిక్చర్సు, కింగ్సువే, సికింద్రాబాద్. * చిత్తూరు, ఉత్తర ఆర్కాట్, దక్షిణ ఆర్కాట్, చెంగల్పట్టు: కుమరవేల్ పిక్చర్సు, మద్రాసు-7.

గంటల పంచాంగం

నందన సంవత్సర శ్రావణ బ॥ తృతీయ
1952 సం॥ ఆగస్టు 8 శుక్రవారం
శు॥తృతీయ ప 2-29 పూర్వా రా 10-18
వర్జ్యం ఉ 6-25 ల 7-52 వ.
బ॥ చవితి ఆగస్టు 9 శనివారం
శు॥ చవితి వ 11-40 ఉత్తరా రా 8-30
వర్జ్యం ఉ 7-11 ల 8 40 వ

ఆంధ్రపత్రిక

ఒకరోజుని యొదలించిన పరపర యత్రియమా కర మనంబున కగు జా
నొకడుంబు నవనీయకునికి వరాయణము పరమదుర్మదమం కెంగ్రన్.(మహాభారతము)

నందన సం॥ శ్రావణ బ॥ తృతీయ
శుక్రవారం

మద్రాసు ప్రభుత్వ ఋణం

రాష్ట్రప్రభుత్వం అయిదు కోట్ల రూపాయిల ఋణాన్ని అడిగితే, రాష్ట్రప్రజలు ఒకే ఒక రోజులో ప్రభుత్వం కోరిన మొత్తం కంటే 26 లక్షల రూపాయిలను అదనంగా చెల్లించారు. మద్రాసుప్రభుత్వంతో బాటు మరి మూడు రాష్ట్ర ప్రభుత్వాలుకూడా ఋణాలను కోరినవి అయితే మద్రాసు ప్రభుత్వానికి లభించినంత శీఘ్రంగానూ, అంత హెచ్చుగానూ ఇతర ప్రభుత్వాలకు లభించలేదు. అంతేగాదు మన్న రాష్ట్రప్రభుత్వం లోగడ రెండు పర్యాయములు ఈవిధంగానే ఋణం చేయ సంకల్పించింది ఎంతో ప్రయత్నంమీద గాని ఆ రెండు సందర్భాల్లోనూ ఋణంలభించిందిగాదు.

రాష్ట్ర ప్రభుత్వంచేసిన ఈ అయిదుకోట్ల ఋణంలో నూ దాదాపు అర్ధభాగం వెనుకటి ఋణంచెల్లింపుకే మిగతా రెండున్నర కోట్ల రూపాయిలను ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించడమౌతుంది ఏయే ప్రాజెక్టులకు ఎంతెంత మొత్తాన్ని వినియోగించ దలచిందీ ప్రభుత్వం ఇప్పటికీ వివరించలేదు అయినా తాము రాష్ట్ర ప్రభుత్వానికిస్తున్న ఋణ ధనందుర్వినియోగం కాదనే సంపూర్ణ విశ్వాసం రాష్ట్ర ప్రజలకు వున్నది.

ప్రభుత్వ ఋణం క్రింద వసూలైన 526 లక్షల రూపాయిలు లోను రెండుకోట్లరూపాయిలు చెన్నపట్నం మినహా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనే లభించింది స్థానిక సంస్థలు యథాశక్తి ఈ ఋణ పత్రాలను కొన్నవి ఒక్క చెన్నపట్నంలో మాత్రమె మూడు కోట్ల రూపాయిలు లభించినవి గ్రామాల్లోని, పట్టణాల్లోని మధ్య తరగతి ప్రజలు ఎంత మొత్తాన్ని చెల్లించారో వివరంగా తెలియలేదు ఈ లెక్కలు చెల్లడి అయినగాని ప్రజా సామాన్యం ఆర్థికస్థితి, కొనుగోలుశక్తి ఎలావున్నదీ గ్రహించడం సాధ్యంగాదు

ఈ ఋణమొత్తం లభించిన పద్ధతినిబట్టి రాష్ట్ర ప్రభుత్వం వారు తాము సంకల్పించిన కొత్త పన్నులనుకూడా చెల్లించగల స్థితిలో ప్రజలు వున్నారని భావించరాదు. బడ్జెట్‌లో ఏర్పడిన లోటును భర్తీచేయక వదలివేసే పద్ధతికి స్వస్తి చెప్పవలసిన సమయం వచ్చిందని, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ హెచ్చరిస్తున్నారు.

చెన్నరాష్ట్ర ప్రభుత్వం దాదాపు మూడుకోట్ల రూపాయిల లోటును భర్తీ చేయవలసివున్నది రెవెన్యూ ఖాతా నుంచి ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చుచేసే ఆదాయాన్ని విరమించి ఋణాలద్వారా లభించిన మొత్తాలతోనే యావత్తు ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించితే బడ్జెట్‌లో ఈ లోటు ఏర్పడదు ద్రవ్యోల్బణం విపరీతంగా వుంటున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం రెవెన్యూ ఖాతానుంచే అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ధనాన్ని కేటాయించుతూ వచ్చింది రాష్ట్రప్రభుత్వాల ఋణాలకు అనుకున్న దానికంటే అధికంగా ధనం లభించింది కనుక ద్రవ్యోల్బణ పరిస్థితులు పూర్తిగా తొలగిపోలేదని భావించరాదు ఇంతవరకూ అలాంటిపరిస్థితులు వుండివుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వాలఋణాలతో అవిపూర్తిగా తొలగిపోయి వుండవచ్చును

ముఖ్య మంత్రి రాజగోపాలాచారిగారు రాష్ట్ర ప్రజలు తమయందు ప్రకటించిన అపూర్వ, అచంచల విశ్వాసానికి ప్రతిఫలంగా తాము సంకల్పించిన కొత్త పన్నులను ఉపసంహరించు కోవడం సమంజసం తాము కోరడమే తడవుగా ప్రజలు సహాయం చేస్తున్నారుగదా అని ముఖ్యమంత్రి ఈ పన్నులనుకూడా విధించడానికి పూనుకుంటే ప్రజల సహనశక్తిని, సహాయం చేయగల స్తోమతును గ్రహించని వారవుతారు

నేపాల్ వాయవ్య సరిహద్దున తిరుగుబాటు

కమ్యూనిస్టు నాయకుని సన్నాహం: ప్రభుత్వ సమీక్షలు

ఖట్మాండు, ఆగస్టు 7: నేపాలులో వాయవ్య సరిహద్దుల్లో జాన్సా జిల్లా ప్రధాన కార్యాలయాన్ని పట్టుకోవాలని జూలై 30 వ తేదీ నాడు స్థానిక కమ్యూనిస్టు వాయపడు ధ్యాన్ బహదూర్ ప్రయత్నించినట్లు, అతని ప్రయత్నాన్ని నేపాల్ సైన్యాలు భగ్నంచేసి, అతణ్ణి, అతనితోపాటు మరి 18 మంది అనుచరులను పట్టుకొన్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఈ జాన్సా అన్నది టిబెట్టు-నేపాల్ సరిహద్దుల్లో వుంది దీన్ని బలపరుచుకోవాలని చేసిన ప్రయత్నంలో ఈ ధ్యానసింగ్ టిబెట్‌లో తాక్లంఖార్ అనే ప్రదేశంలోవున్న చైనా కమ్యూనిస్టులకు గూడా కబురు పెట్టినట్లు, వారు సహాయపడటానికి తిరస్కరించినట్లు తెలుస్తున్నది. ఈ తాక్లఖార్ ఇండియా టిబెట్టు సరిహద్దులకు అనుకొని ఆల్మోరాకు సూటిగా టిబెట్టులో వుంది

ధ్యానసింగ్‌ను అరెస్టు చేసినప్పుడు అతనివద్ద కొన్ని కాగితాలు గూడా దొరికినాయని, ఇప్పుడు నేపాల్ సైన్యం అతణ్ణి, అతని అనుచరులను, ఈ కాగితాలతో సహా, ఖట్మాండు తీసుకువస్తున్నారని తెలుస్తున్నది.

'చేనేత సంఘానికి ధనసహాయ మవసరం

ప్రభుత్వానికి సలహా సంఘం సిఫార్సు

మదరాసు, ఆగస్టు 6 చేనేత నిల్వ వస్త్రముల స్టాకును ఖరీదుచేసి నిల్వ ఉంచే నిమిత్తం చెన్నరాష్ట్ర చేనేత సహకార సంఘమునకు వెంటనే కోటి రూపాయలు ఇవ్వాలనీ, సదుపాయం ప్రభుత్వం త్వరిత గతిలో చేయాలని చేనేత సలహాసంఘం శిఫార్సు చేసింది.

కంట్రోలు వస్తువుల డైరెక్టరు శ్రీ వి వి సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో కమిటీవారు ఇక్కడనే గిరాకీ వున్నందున దేశీయ ప్రత్తితో తయారైన నూలు ఎగుమతిని వెంటనే నిషేధించవలసిందిగా కూడా ప్రభుత్వానికి శిఫార్సు చేశారు.

బజారు పరిస్థితులను పరిశీలిస్తు సమాచారాలను తయారు చేయుటకు గవర్నమెంటు టెక్‌స్టయిల్ ఇన్‌స్టిట్యూట్‌లో పరిశోధన విభాగమును ప్రారంభించాలని కూడా శిఫార్సు చేశారు.

ప్రస్తుతం అమల్లోవున్న హోయస్కీముతో సంబంధంలేకుండా సహకారసంస్థలో చేరదలచుకున్న చేనేత వారందరికీ బాలూధనమును అప్పుగా ఇవ్వాలని పరిశీలనకు రుణ ఇవ్వాలని కోరారు కొత్త మరమగ్గములు స్థాపనకు అనుమతిగాని, కాంపోజిట్ మగ్గములను మార్చుటకుగాని అనుమతించకూడదని కూడా శిఫార్సు చేశారు.

స్టేట్ కౌన్సిల్

రెండు అధికార బిల్లుల ఆమోదం

ఢిల్లీ ఆగస్టు 6. నేడు కవున్సిలుఆఫ్ స్టేట్సు సభయందు కేంద్ర ప్రభుత్వపు జీతబత్తెముల గూర్చిన చట్టము ఆమోదింపబడినది ఈ చట్టమును గూర్చిన చర్చ మూడు గంటలసేపు జరిగింది

మంత్రులకు ఉచితంగా గృహవసతులను కల్పించి జీతముల నిచ్చుటకంటె ఉచిత గృహవసతులు ఆసేవి లేకుండా నెల జీతము మాత్రమే రూ 2500 మొదలుకొని రూ 8,000 వరకు నిర్ణయించవలెనని సోషలిస్టు ప్రజాపార్టీ తాలూకు హైదరాబాదు సభ్యుడు కిషన్ చందుగారు వాదించారు. సభ్యుల వాదతర్కములకు ప్రత్యుత్తరమిస్తూ గోపాలస్వామి అయ్యంగారు యిలా అన్నారు పి. సుందరయ్యగారు చేసిన వాదనను బట్టి మాడ్రాసు మనిషికి సగటున నెలకు రూ 250అయితే అందుకు 200 రెట్లుగా మంత్రులు జీతాలు ఉన్నాయన్నారు ఈ కమ్యూనిస్టు మెంబరు కోరిన ప్రకారముగా రోజు 1కి రూ 10 అలవెన్సును నెలకు రూ 500 చొ॥ జీతమును ఏర్పాటు చేసినట్లయితే, దేశంలోని సగటున మనిషి 1కి ఉంటే ఆదాయమునకు 80 రెట్లుగా మంత్రుల ఆదాయం ఉంటుంది ఈ ప్రకారంగా అయినప్పటికిన్ని సామాన్యజనుల ఆదాయానికిన్ని మంత్రుల ఆదాయాలకున్ను చాలా తారతమ్య వ్యత్యాసం ఉంటుంది. మంత్రులకు విరివిగా యిచ్చినదీలేదు. వారి విషయములో చూపిన నిర్దాక్షిణ్యమూలేదు ప్రధాన మంత్రికి యితర మంత్రులతో సమానంగానాక కొంచెం హెచ్చు జీతం యివ్వవలెనని కుంజ్రూగారు సూచించారు. కాని తమ పాటి మంత్రులకంటె కించిత్తు అయినా ఎక్కువ తీసికొనుటను ప్రధానమంత్రి అంగీకరించడం లేదు.

మంత్రుల జీతాలను రూ 1,000 లకున్ను డిప్యూటీ మంత్రుల జీతాలను రూ 750/-లకున్ను తగ్గించవలెనని పశ్చిమ బెంగాలు కాంగ్రెసుపక్ష సభ్యుడు భూపేంద్రదత్తగారు సూచించిన సవరణ నిరాకరింపబడెను.

పార్లమెంటు మెంబర్లకు ఏవిధమైన గృహవసతి ఏర్పాటుచేయబడుచున్నదో మంత్రులకు కూడా అదేవిధమైన గృహవసతి కౌశల్యం కల్గజేయవలెనని ఒక సవరణను సప్తాగారు ప్రతిపాదించి ఉపసంహరించుకొన్నారు.

ఈ చట్టముయొక్క తృతీయ ప్రతిపాదన చర్చ సందర్భములో కమ్యూనిస్టు సిద్ధాంతాలను పరిగ్గా గ్రహించకుండా గోపాలస్వామి అయ్యంగారు ఉదహరించి ఆక్షేపిస్తున్నారని కమ్యూనిస్టు సభ్యులైన పి. సుందరయ్యగారు అన్నారు

ఆ మాటకు గోపాలస్వామి అయ్యంగారు యిలా అన్నారు నేను భగవద్గీత కంటే ఎక్కువగా కారల్‌మార్క్సు యొక్క కమ్యూనిస్టు సిద్ధాంతాలను గౌరవించను అన్నారు

సుందరయ్యగారు తిరిగి ఏదో లేచి చెప్పబోతూఉండగా, సభాధ్యక్షుడైన సర్ రాధాకృష్ణన్‌గారు యిలా అన్నారు. "కమ్యూనిజం అంటే" తెలిసినవాడెవడూ లేడు ఈ అజ్ఞానంలో తిరతిమ భేదాలు మాత్రం ఉన్నాయన్నారు

మంత్రుల జీతబత్తెముల చట్టం సభవారిచే ఆమోదింపబడింది

ఆటుపిమ్మట వ్యాయశాఖామంత్రి సి. సి. విశ్వాస్ గారు "దరియాప్తు కమిటీల నియామకముల కొరకైన చట్టమును ప్రతిపాదించారు

"ఏవైన కొన్ని వ్యవహార విషయముల గూర్చివదరియాప్తులను జరుపుటకు కమిటీలను మంత్రులు తమ కార్యవర్గము ద్వారా నియమించవలసి వస్తోంది అట్టి కమిటీలను నియమించి దరియాప్తులను చేయించినప్పుడు ఆ కమిటీలు కొనసభ్యుల ద్వారా నియమింపబడలేదనే ఆక్షేపణ వస్తోంది యిట్టి ఆక్షేపణలు సంభవించకుండా ఉండే నిమిత్తము ఈ బిల్లు ఉద్దేశింపబడింది. ఒక కమిటీని ఏ విషయంలో నైనా నియమించవలెనని ప్రజాప్రతినిధి సభవారు ఒక తీర్మానం చేస్తే ఆ తీర్మానమును పురస్కరించుకొని కావలసిన కమిటీని నియమించవచ్చునని ఈ బిల్లులోని 8-వ క్లాసులో నిర్వచింపబడి ఉంది

కాని, అట్టి తీర్మానము ప్రజాప్రతినిధి సభవారు మాత్రమే చేయడం చాలదనియు ఎగువసభయైన కవున్సిలు ఆఫ్ స్టేటు కూడా ఆ తీర్మానాన్ని ఖాయపరచవలెనే నిబంధన ఉండాలనిఅస్పష్ట రాయిగారు వాదించారు

కె. రామారావుగారు —యీ బిల్లు చాలా ఉపయోగకరమైంది. పత్రికా నిర్వహణ వ్యవహారముల గూర్చి దరియాప్తు చేయుట కొక కమిటీ ఏర్పాటు కానున్నది. కాని ఈ చట్టమును ప్రతిఘటించే వ్యాపారాధిపతులు యీ చట్టము వసరించి యేర్పాటుకాగల పత్రికా నిర్వహణ దరియాప్తు కమిటిని ఆక్షేపించి ఆకమిటీ పక్షపాతియైనదికాదని దిక్కరించుటకు ప్రయత్నిస్తున్నట్లుగా ఉంది

సభ్యుల వాదనలకు విశ్వాస్ గారు ప్రత్యుత్తరమిస్తు ఇలా అన్నారు

దరియాప్తు కమిటీలయందు నిష్పాక్షికంగా విషయ పరిశీలన చేసే వారినే నియమిస్తాము కేంద్రప్రభుత్వ మంత్రివర్గము ప్రజాప్రతినిధి సభకు మాత్రమే రాజ్యాంగచట్టము ప్రకారము జవాబుదారీ వహించవలసియున్నది కాని కేంద్రప్రభుత్వం తమకు ఉభయసభలకు సభలకున్ను మంత్రివర్గము జవాబుదారీ వహించవలసిన బాధ్యతలేదు కనుక, ఒక వ్యవహార విషయంలో కమిటీని నియమించాలని ప్రజాప్రతినిధి సభ తీర్మానిస్తే, మంత్రివర్గం ఆ తీర్మానాన్ని శిరసావహించాలి. కవున్సిలు ఆఫ్‌స్టేట్సు సభవారు కూడా తీర్మానం చేయవచ్చు ఈతీర్మానాన్ని కూడా ప్రభుత్వం దయనించి గౌరవిస్తుంది ఈచట్టం ప్రకారంగా కమిటీ నియమింపబడినప్పుడు ఆకమిటి చేయవలసిన దర్యాప్తు సందర్భంలో ఎవరైనను ఏసంజాయిషీ వివరములు కైనను కమిటీకి తెలియజేయవలసినదిగా కోరబడినప్పుడు విధిగా తెలియజేయాలి అని యీచట్టంలో ఉంది

చట్టములోని నిబంధనలను చేర్చేదుగా సభలో చర్చించారు. నేడు రెండు క్లాజులు ఆమోదింపబడెను. మూడవక్లాజులు చర్చకు వచ్చునప్పుడు తిరిగి వాద ప్రతివాదాలు సభలో ప్రారంభమైనాయి రంగారావు బడ్జెటుఖర్చు పద్దుల విషయములో మాత్రం ప్రజాప్రతినిధిసభ వారికి మలబారు చేయగల అధికారం ఉండవచ్చు కాని, కమిటీలను నియమించే విషయంలో ఉభయసభలకు సమాన ప్రతిపత్తిని కల్పించవచ్చు అట్టిపద్ధతికి యీబిల్లులోనే అంకురాలు కలవు చేయవచ్చు ఈమూడో క్లాజు కూడా సభలో ఆమోదింపబడింది. సభ తిరిగి రేపు సమావేశమవుతుంది.

ఉత్తరప్రదేశ్‌లో వనమహోత్సవం

మున్సిపల్ ఎన్నికలకు అభ్యర్థులు

పట్టణ కాంగ్రెసులతో సంప్రదించి నిర్ణయించాలని జిల్లా సంఘాలకు ఆదేశం

విజయవాడలో పి. సి. సి. కార్యవర్గ తీర్మానాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 6: ఆంధ్రప్రదేశ కాంగ్రెసుసమావేశము కార్యవర్గం యీ ఉదయం అధ్యక్షులు శ్రీనిలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది సమావేశానికి కార్య వర్గసభ్యులలో శ్రీయుతులు కాకాని వెంకటరత్నం (ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి) టేకుమళ్ల కూర్మయ్య (ఉపాధ్యక్షులు) అల్లూరి బాపిరాజు, కాళీశ్వరుని పూర్ణ మల్లి భార్గవుడు, మస్సులు సూర్యనారాయణమూర్తి, పేట బాపయ్య (పశ్చిమ గోదావరి, తూర్పు కృష్ణ నిశాఖపట్టణం వ. కృష్ణా జిల్లాల కాంగ్రెసు కమిటి అధ్యక్షులు) ప్రత్యేక ఆహ్వానంపై హాజరయిన 9 మందిలో కల్లూరు చంద్రమౌళి, అలపాటి వెంకట్రామయ్య, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, నుట్నూరు సోమసుందరం, చలసాని రఘునాథరావు, వేముల శేషరావు, మొదలగువారు గలరు.

కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్పించే గడువు ఆగస్టు 31 తో అంతమగునని, ఎట్టి పరిస్థితులలోను అది పొడిగింపబడదని, కాబట్ట కాంగ్రెసు సంఘాలు అనుబంధ సంస్థలవారు విరివిగా సభ్యులను చేర్పించ వలసిందిగా కోరారు.

మున్సిపల్ ఎన్నికలు

పురపాలక సంఘాల ఎన్నికలలో కాంగ్రెసు పోటీచేయుటను గూర్చి చర్చించిన తరువాత పట్టణ కాంగ్రెసు సంఘాలతో సంప్రతించి అభ్యర్థులను నియమించ వలసిందిగా జిల్లాకాంగ్రెసు సంఘాలను కోరారు

గుంటూరుజిల్లా కాంగ్రెసు

లోగడ జూలై 6-వ తేదీన ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము వారు చేసిన తీర్మానమును రద్దుచేయుచూ, 17-7-52 తేదీనాటి అఖిలభారత కాంగ్రెసు వారి "సర్క్యులరు" ననుసరించి గుంటూరు జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటి పునర్నిర్మాణమును నిలుపుదల చేయుచూ, లోగడ శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతను గల కార్యవర్గమును తిరిగి పని చేయునట్లు తీర్మానించారు.

ఎన్నికలు త్వరలో నే రానున్నవని కావున యిప్పటికి గ్రామాలలో అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటు చేసి, ఎన్నికలకు సన్నద్ధము అగుటకు వ్యవధి లేదని అందువలన కొత్త అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటుచేయుట నిలుపుదల చేసి, యిదివరలో పనిచేయుచున్న కాంగ్రెసు కమిటీలు పనిచేయవలసినదిగా అఖిలభారత కాంగ్రెసు వారు సర్క్యులరు జారీచేశారు.

గుంటూరుజిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీలోని భారీలను భర్తీ చేయవలసినదిగా శ్రీ కళా వెంకటరావుగారి జూలై 6వ తేదీన ప్రదేశ్ కాంగ్రెసుకమిటీవారు కోరిన సంగతి పాఠకులకు విదితమే

మద్రాసు ప్రభుత్వపు 'ఐదుకోట్ల ఋణమునకు' అప్పుయిచ్చిన వారిని, ప్రత్యేకంగా చిన్నవర్తకులను, రైతులను, మధ్యతరగతి ప్రజలను అభినందించారు

మిగులు ప్రాంతాలలో గూడ ఎక్కువగా ధాన్యం దిగుబడులు ఏర్పాటుచేసి ప్రజలకు బియ్యం అందించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఒకనెల వాయిదా వేయాలని

ఏలూరు, ఆగస్టు 6 ఈ హాయంత్రి శ్రీల బ్రహ్మయ్యగారి అధ్యక్షతను జరిగిన ఏలూరు పురపాలక సంఘ సమావేశంలో, పెద్దాపురంలో జరుగుటకు మ్యునిసిపల్ కౌన్సిల్స్ ఇన్స్పెక్టరు వారిచే నిర్ణయింపబడిన పురపాలక సంఘ ఎన్నికలను ఒక నెలవరకూ వాయిదా వేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ, ఏకగ్రీవంగా తీర్మానింపబడింది.

తీర్మానంలో, ఎన్నికలు జరిపేందుకు తగిన ఎన్నికాధికారులను నిర్ణయించడంలోగూ, ఎన్నికలు జరిపే ప్రదేశాలు నిర్ణయించడంలోనూ యిబ్బందులు ఎదుర్కోవలసివస్తున్నదనీ, ముఖ్యమైన వ్యక్తులుపోటీ ఎన్నికల జాబితాలలో లేవనీ, జాబితాలు చాలా లోపభూయిష్టంగా ఉన్నవనీ, అనేకమందివల్ల తెలుపబడిన ఆక్షేపణలదృష్ట్యా యీ ఎన్నికలు ఒక నెల వాయిదా వేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ తీర్మానం మిగిలిన పురపాలక సంఘాలన్నింటికీ తెలియపర్చేందుకు నిర్ణయింపబడింది

రాజకీయ పార్టీలతో నిమిత్తం లేకుండా ప్రజాసేవకులను అభ్యర్థులుగా పెట్టాలి

రాజమండ్రి పౌరసభ తీర్మానం

రాజమండ్రి, ఆగస్టు 6. నిన్న సాయంత్రము 6 గంటలకు వీరేశలింగం పుర మందిరములో శ్రీ పాలక బాపయ్య (కూకీ మునిసిపల్ ఛైయర్మన్) బి ఏ బి. యల్ గారి అధ్యక్షతను జరిగిన పౌరసభలో—రాబోయే మునిసిపల్ ఎన్నికలలో రాజకీయపార్టీల తరపున అభ్యర్థులను నిలుపకూడదనీ, సమర్థులు అయినవారిని ప్రజాభిప్రాయము సేకరించి పార్టీ నిమిత్తం లేకుండా అభ్యర్థులుగా నిలపాలనే అభిప్రాయమును పలువురు వెల్లడించారు పట్టణ పౌరుల్ గ్యమునకు యీపని ఎంతయో అవశ్యకమన్నారు శ్రీ ముట్నూరి వెంకట సోమసుందరం శ్రీ అయ్యగారి చిరంజీవి శ్రీ శివరాజు వెంకటరామారావు, శ్రీ కొట్టూరి సూర్యప్రకాశరావు, శ్రీ బోడపాటి రామలింగంగార్లు యింకా పలువురు ఉపన్యసించారు

10-8-52 తేదీనాటికి రాజమహేంద్రవరములోని వివిధ రాజకీయపక్షాల కార్యకర్తలను ప్రముఖులయిన వ్యక్తులనుకూడా ఆహ్వానించి-ఒక సభజరిపి ఒక విశ్వసంఘటనను యేర్పాటుచేసి తద్వారా యీ ఎన్నికలలో పాల్గొనే యేర్పాటు చేయాలని తీర్మానించబడెను శ్రీ మైలవరపు వెంకటరామశాస్త్రి (అడ్వొకేటు) గారు కన్వీనరుగా మరి సభలకున్ను మంత్రివర్గము జవాబుదారీ వహించవలసిన బాధ్యతలేదు కనుక, ఒక వ్యవహార విషయంలో కమిటీని నియమించాలని ప్రజాప్రతినిధి సభ తీర్మానిస్తే, మంత్రివర్గం ఆ తీర్మానాన్ని శిరసావహించాలి. కవున్సిలు ఆఫ్‌స్టేట్సు సభవారు కూడా తీర్మానం చేయవచ్చు ఈతీర్మానాన్ని కూడా ప్రభుత్వం దయనించి గౌరవిస్తుంది ఈచట్టం ప్రకారంగా కమిటీ నియమింపబడినప్పుడు ఆకమిటి చేయవలసిన దర్యాప్తు సందర్భంలో ఎవరైనను ఏసంజాయిషీ వివరములు కైనను కమిటీకి తెలియజేయవలసినదిగా కోరబడినప్పుడు విధిగా తెలియజేయాలి అని యీచట్టంలో ఉంది

చట్టములోని నిబంధనలను చేర్చేదుగా సభలో చర్చించారు. నేడు రెండు క్లాజులు ఆమోదింపబడెను. మూడవక్లాజులు చర్చకు వచ్చునప్పుడు తిరిగి వాద ప్రతివాదాలు సభలో ప్రారంభమైనాయి రంగారావు బడ్జెటుఖర్చు పద్దుల విషయములో మాత్రం ప్రజాప్రతినిధిసభ వారికి మలబారు చేయగల అధికారం ఉండవచ్చు కాని, కమిటీలను నియమించే విషయంలో ఉభయసభలకు సమాన ప్రతిపత్తిని కల్పించవచ్చు అట్టిపద్ధతికి యీబిల్లులోనే అంకురాలు కలవు చేయవచ్చు ఈమూడో క్లాజు కూడా సభలో ఆమోదింపబడింది. సభ తిరిగి రేపు సమావేశమవుతుంది.

నేతాజీ సుభాసు చంద్రబోసు గూర్చిన సత్యాన్వేషణ

కలకత్తా, ఆగస్టు 6 నేతాజీసుభాస్ చంద్రబోసు మరణించినారనే విషయమును గూర్చిన నిజవిషయమును తెలిసికొనుటకై తగినచర్యలను జరుపవలెనని ఇండియా ప్రభుత్వమును కోరవలెనని అనే తీర్మానం నేడు పశ్చిమబెంగాలు అసెంబ్లీసభలో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ప. బెంగాలు అసెంబ్లీలోని ప్రభుత్వ ప్రతిపక్ష సభ్యులొకరు యిలా చెప్పారు. టాయిహోకూ విమానాశ్రయంవద్ద ఒక విమానం ధ్వంసం అయింది. కాని, ఆ విమానంలో నేతాజీలేరు. కాని ఒక జపానుఅధికారి తాలూకు కుమారుణిలో కలిసి ఓడలో ఎక్కి నేతాజీ వెళ్ళిపోయినాడు. పదకు జపాను అధికారియొక్క కుమారుడు యిప్పుడు రష్యాలో వ్లాడివాస్టకు అనే రేవుపట్టణంలో ఉన్నాడు ఈ విషయంఅంతా నేనుదర్యాప్తుచేశాను. ఒక విచారణముండలిని నియమిస్తే నేను చెప్పిన యీ విషయాలను శోధ చేస్తాను. అని ముహమ్మద్ ముల్లిక్ చౌదరీగారు సభలో అన్నారు. కార్యర్థులాకువారు యీ తీర్మానాన్ని ప్రతిపాదించారు దీనిని మిగతాపార్టీలవారు అందరూ ఆమోదించారు

గ్రామాలకు వైద్య సౌకర్యాలు

అధికారులతో ఆరోగ్య మంత్రి చర్చలు

మదరాసు ఆగస్టు 7: రిటైరుఅయిన డాక్టర్లను గ్రామాలలో ఎత్తివరకు ఉపయోగించుకోవచ్చునని వైద్యపట్టభద్రులను కొంతకాలంపాటు గ్రామాల్లో పనిచేయాలని నిర్బంధించుట అవసరమా? మొరల్ మెడికల్ ప్రాక్టషనర్లకు పట్నీడీలను పెంచుట అవసరమా? అయితే ఎంత?

ఈ విషయాలు గ్రామవైద్యసౌకర్యాలకు సంబంధించిన పలు విషయాలు ఆరోగ్యమంత్రి డాక్టర్ ఎ. బి. పెట్టి సమావేశపరచిన సమావేశంలో చర్చించారు సమావేశమునకు పలువురు డాక్టర్లు అనధికార ప్రముఖులు హాజరయ్యారు.

శ్రీ ఎ. బి. పెట్టి విలేఖరులతో గ్రామాల్లో వైద్యసౌకర్యాలను ఎక్కువ చేయుటగూర్చి డాక్టర్లు, ఇతర పెద్దల అభిప్రాయములను తెలుసుకొనుటకు ఈ సమావేశమును జరిపామని అన్నారు

సమావేశంలో ఇదేగాక గ్రామడిస్పెంసరీల తనిఖీ, మందుల సప్లయి ప్రస్తుత విధానము మార్చుట అవసరమా కాదా అనే విషయాలు గూడ చర్చకు వచ్చాయి

సమావేశం వారి శిఫార్సులను మంత్రివర్గము పరిశీలిస్తుంది.

నేటి సమావేశమునకు హాజరైనవారిలో మెడికల్ కాలేజీడీన్ జనరలు ఆస్పత్రి సూపరింటెండెంటు, డా॥ కె వాసుదేవరావు, డా॥ రాఘవాచారి డా॥ వెంకప్ప మొదలయినవారున్నారు.

ఆరుగురు పెద్దలతో యిందుకుగాను ఒక కమిటీ ఎన్నుకోబడెను

విజయవాడ మునిసిపాలిటీ ఎన్నికలు

వచ్చేనెల 5, 6, 8 తేదీలలో నామినేషన్లు

విజయవాడ, ఆగస్టు 6 మదరాసు రాష్ట్రంలోని పురపాలక సంఘాలకు ఎన్నికల శాస్త్రీయ కార్యక్రమం ప్రకారం విజయవాడ పురపాలక సంఘానికి నామినేషన్లు తీసుకొనుటకు సెప్టెంబరు 5, 6, 8 తేదీలు వోలింగు అక్టోబరు 6 వ తేదీనా నిర్వహింపబడినట్లు తెలిసింది. (స్వ వి)

శాంతిసాధనకు భారతప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించాలి

ప్రపంచనాయకులు, ఇండియాను అందుకు అంగీకరింప చేయాలని క్వేకర్ల సూచన

ఆక్స్‌ఫర్డు, ఆగస్టు 6: భారత ప్రభుత్వంవారి సహాయ సంపత్తి ద్వారా కొరియాలో శాంతి స్థాపించాలని మిత్రబృందంవారి అంతర్జాతీయ సభి (క్వేకర్లు) ప్రపంచ నాయకులకు సేను విజ్ఞప్తి చేసింది.

ఈ విజ్ఞప్తిని పథ్వారు చైనీస్ ప్రధాని, సోవియెట్ విదేశాంగమంత్రి, అమెరికన్ విదేశాంగశాఖ మంత్రి, బ్రిటిష్ విదేశాంగశాఖమంత్రి, భారత ప్రధాని నెహ్రూ, ఉత్తరదక్షిణ కొరియాల ప్రధానులు, సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ - పాన్ - మున్ జాన్‌లో యుద్ధవిరామ కప్పందానికి రాయబారాలు చేస్తున్నవారికు - కాబిల్ ద్వారా పంపారు

విజ్ఞప్తి ఇలా వున్నది -"రాజకీయాధికారం కలవారందరు శాంతి స్థాపనకు నిర్మాణాత్మకమైన కృషిని తిరిగి ప్రారంభిస్తారని మేము ఆశిస్తున్నాము. శాంతి స్థాపనలో సహకరించే సంసిద్ధతను భారతదేశం వెల్లడించింది. భారతదేశ సహాయ సంపత్తిని ఉపయోగించుకొని శాంతి స్థాపించాలని మేము కోరుతున్నాము అధికారపదవులలో వున్నవారందరు శాంతిపథంలో నడవాలని 'మిత్రు'లందరు ప్రార్థించాలి. యుద్ధమువల్ల ద్వేషము, పీడనము, విద్రోహక ఉద్యమములు, అబద్ధపు ప్రచారము, పునరాయుధధారణ, క్రొత్తయుద్ధాలు అనే దుష్ఫలములయము ఉత్పన్నమవుతున్నది ఈగుప్పటలయాన్ని భేదించాలని అన్నిదేశాల ప్రజలను మేము కోరుతున్నాము"

పర్షియా నూనెపై బ్రిటిష్ కంపెనీ అధ్యర్యం

న్యూయార్కు, ఆగస్టు 6 పర్షియన్ నూనె ఇంకా తిమ అన్నేనంటూ ఆంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీవారు అమెరికా పత్రికల్లో ఒక అడ్వర్టైజుమెంటు వేసారు ఈ ఆస్తిని రక్షించుకునేందుకు అవసరమైతే తగిన చర్యతీసుకోగలమని గూడా వీరు ఇందులో పేర్కొన్నారు

ప్రపంచ న్యాయస్థానం తీర్పువల్ల తమ హక్కులకు ఎటువంటి భంగం వాటిల్లలేదని, అందువల్ల ప్రసిద్ధి వహించిన నూనెలాంకర్ల కంపెనీలు, వర్తకులు, పరిష్యా ప్రభుత్వం చేస్తున్న అన్యాయానికి చెయ్యాతి నీయబడదని గూడా ఈ కంపెనీ ఇందులో అందరిని కోరింది.

పాములవాళ్లమూలాన 24 గురి దుర్మరణం

హోషూర్, ఆగస్టు 6 నాగపంచమి రోజున ఒక బస్సు మన్‌మడ్ వెళ్లుతూ వుండెను ఆబస్సువందలి 24గురుప్రయాణీకులలో పాములబుట్టలతో కొంత మంది పాములవాళ్లు కూడా ఎక్కారు. బస్సు కదలికవల్ల బుట్టలు పల్టీచ్చి కొన్ని పాములు డ్రైవరు ప్రక్కన వున్న గాజుమీదికి పాకినవి. వాటిని చూచి డ్రైవరు గాభరపడిపోయి బస్సుపై పట్టు వదిలాడు. బస్సుకొద్దు ప్రక్కన

గుంటూరుమున్సిపాల్టీ పరిపాలన

పౌర సహకారానికి కొత్త చైర్మన్ విజ్ఞప్తి

ఎన్నిక సమావేశంలో జరిగిన సంఘటన వివరాలు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 6 ఈ పురపాలక సంఘాధ్యక్షుపదవికి నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన యడ్లపాటి యల్ బి రావింహారావుగారు పురపాలకసంఘ పరిపాలనా వ్యవహారాలను చక్కదిద్దటంలో ప్రజాభీష్టాన్నానుసరించి వ్యవహరించెదరని ప్రజలు కూడా యథాశక్తి సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

[ఈ ఎన్నిక ఉదంతం సంగ్రహంగా నిన్న ప్రచురించాము. మిగతా వివరాలు యిక్కడ పొందుపరుస్తున్నాం—సం]

నిన్న ఎన్నిక సమయము వరకు (ఉదయం 11 గం॥లు) చాలా ముందే పురపాలక సంఘ భవన ఆవరణలోను అయటకూడ ప్రజలు చాలమంది గుమిగూడారు కొందరు ఎన్నిక జరుగు హాలు వరండాలోకి ప్రవేశించారు కరు హాలులోనే కూర్చున్నారు

లోకల్ బోర్డు యిన్ స్పెక్టరు శ్రీ నాథ్ గారు కూడా యీ పుదయం మక్కడికి విచ్చేసి రావాడారి బంగాలో మకాం చేశారు పురపాలక సంఘ కమిషనరు శ్రీ అంకన్నగారు నాథ్ గారిని కలుసుకొని పురపాలక సంఘ అధ్యక్షుని ఎన్నిక సందర్భంలో సంప్రదింపులు జరిపారు.

సరిగా 11 గంటలకు ఎన్నిక ప్రారంభమగునప్పటికి వరండాలోని ప్రజలను కమిషనరుగారు వెళ్లిపొమ్మని చెప్పినందున పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు, పోలీసు యిన్ స్పెక్టర్లు వాన్ని ఖాళీచేయించి సంఘ ఆవరణ అంతట కాపలా కాచారు.

ఈ సమావేశానికి పౌర్లమెంటు సభ్యులైన శ్రీ యస్. బి యల్ నరసింహం గారుతప్ప మిగిలిన 32 మంది సభ్యులు విచ్చేశారు. సమావేశ కార్యక్రమం ప్రారంభించేస్తూ ఉపాధ్యక్షుడైన శ్రీ సలాంగారు తమకు స్థానిక స్వపరిపాలనశాఖనుండి ఒక తాఖీదు వచ్చినదనియూ అందులో తాము (అధ్యక్షుడు) తమ విధులను యింతకు క్రమంగా నెరవేర్చుటలేదని తాము (ప్రభుత్వము) తెలుసుకున్నాం నియు ఆగస్టు 8 వ తారీఖున అధ్యక్షుని ఎన్నిక పక్రమంగా జరుపకపోయినట్లయితే సెక్షన్ 40 క్రింద తమపై చర్య తీసుకోనవలసియుంటుంది ఆ తాఖీదులో ఉదహరింపబడిన్నదని చెప్పారు. యీ తాఖీదుకు ప్రభుత్వము వారు పంపిన తాఖీదు అందుకు తాము సంపదలచుకున్న ప్రత్యుత్తరము సభకారికి చదివి వినిపించారు వారు తమ సమాధానంలో "ప్రభుత్వము వారి నిర్వాహ నిరాధారము అన్యాయము అని అందులకు తమ అసమ్మతి సూచకంగా తాము రాజీనామా చేయుచున్నామని పేర్కొన్నారు. ఈ వుత్తర ప్రత్యుత్తరములు చదివి వినిపించి మినిట్సు బుక్కులో ప్రభుత్వలేఖ అందినట్లును, అందుల్ల సమావేశ కార్యక్రమం తాము తీసుకపదలచుకొనవలే దనియు, ప్రభుత్వ వారి ప్రత్యుత్తరాలు నిరీక్షిస్తూ సమావేశం వాయిదా వేసినట్లు వ్రాసి చదివి వినిపించారు. పలువురు సభ్యులు మినిట్సు బుక్కులో తాము వ్రాసినదానిలోను తాము రాజీనామా సంగతే పేర్కొనకపోదనియు ప్రభుత్వలేఖ లేదిగాని సెంట్రుగాని పేర్కొనబడలేదనియుఅందులో మినిట్సు బుక్కులో ఆ విషయము కూడ పేర్కొనవలయునని వాదించారు. ఆపిమట సలాంగారు తాము మినిట్సుబుక్కులో ఏమి వ్రాయవలెనో మకు తెలుసునని, సభ్యులు ఆ విషయం తమకు చెప్పనక్కరలేదని చెప్పగా సభలో తీవ్రవాగ్వివాదం జరిగింది సభ్యులు కొందరు మీ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా నిచ్చారుగాన మీరింక మీ సభాధ్యక్షులు కారు కాబట్టి ఆ స్థానం ఖాళీచేయమని కోరారు. ఇంతకు కమిషనరుగారు అందచేయబడిన మినిట్సుబుక్కు కమిషనరుగారివద్దబల్ల మీద వుండగా సభ్యుడు శ్రీ అంకమ్మగారు తీసుకున్నందున మరల పోలీసు అధికారులు వచ్చి విచారించగా శ్రీ డిపల్లి లక్ష్మీనరసింహారావుగారు తమకు మినిట్సు బుక్కులో నిమిత్తం లేదనియు, శ్రీ సలాంగారు తాము చెప్పినమాటలు మినిట్సు బుక్కులో వ్రాయమని మాత్రమే తాము కోరినా తమకు చెప్పగా, మరల మినిట్సుబుక్కు కమిషనరుగారి పరంచేసి సలాంగారు సమావేశం వాయిదా వేసినందున వారికి సమావేశం పూర్తిచేసి వెళ్లివచ్చునని సలహా యిచ్చారు అంతట సలాంగారు సభ చాలించి వెళ్లిపోయారు. మరి 12 మంది సభ్యులు కూడ వెళ్లిపోయారు మిగతా 19 మంది సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీ ఆర్. యల్ నారాయణగారు అధ్యక్షత వహించవలసిందిగా డా॥ యస్. మల్లిఖార్జునరావుగారు ప్రతిపాదించారు. శ్రీ అంకమ్మ, బుజే సాహెబుగారలు యీ ప్రతిపాదనను బలపరిచారు అంతట శ్రీ ఆర్. యల్ నారాయణగారు అధ్యక్షస్థానం అలంకరించి సమావేశ కార్యక్రమం నిర్వహించారు. సదస్యులలో డా॥ యస్ మల్లికార్జునగారు సభ్యులు పెట్టిన "కమిషనరుగారి అందచేయబడిన మినిట్సుబుక్కు కమిషనరుగారివద్దబల్ల మీద వుండగా సభ్యుడు శ్రీ అంకమ్మగారు తీసుకున్నందున మరల పోలీసు అధికారులు వచ్చి విచారించగా శ్రీ డిపల్లి లక్ష్మీనరసింహారావుగారు తమకు మినిట్సు బుక్కులో నిమిత్తం లేదనియు, శ్రీ సలాంగారు తాము చెప్పినమాటలు మినిట్సు బుక్కులో వ్రాయమని మాత్రమే తాము కోరినా తమకు చెప్పగా, మరల మినిట్సుబుక్కు కమిషనరుగారి పరంచేసి సలాంగారు సమావేశం వాయిదా వేసినందున వారికి సమావేశం పూర్తిచేసి వెళ్లివచ్చునని సలహా యిచ్చారు అంతట సలాంగారు సభ చాలించి వెళ్లిపోయారు. మరి 12 మంది సభ్యులు కూడ వెళ్లిపోయారు మిగతా 19 మంది సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీ ఆర్. యల్ నారాయణగారు అధ్యక్షత వహించవలసిందిగా డా॥ యస్. మల్లిఖార్జునరావుగారు ప్రతిపాదించారు. శ్రీ అంకమ్మ, బుజే సాహెబుగారలు యీ ప్రతిపాదనను బలపరిచారు అంతట శ్రీ ఆర్. యల్ నారాయణగారు అధ్యక్షస్థానం అలంకరించి సమావేశ కార్యక్రమం నిర్వహించారు. సదస్యులలో డా॥ యస్ మల్లికార్జునగారు సభ్యులు పెట్టిన "కమిషనరుగారి మినిట్సుబుక్కు అందచేయబడిన మినిట్సుబుక్కు కమిషనరుగారివద్దబల్ల మీద వుండగా సభ్యుడు శ్రీ అంకమ్మగారు తీసుకున్నందున మరల పోలీసు అధికారులు వచ్చి విచారించగా శ్రీ డిపల్లి లక్ష్మీనరసింహారావుగారు తమకు మినిట్సు బుక్కులో నిమిత్తం లేదనియు, శ్రీ సలాంగారు తాము చెప్పినమాటలు మినిట్సు బుక్కులో వ్రాయమని మాత్రమే తాము కోరినా తమకు చెప్పగా, మరల మినిట్సుబుక్కు కమిషనరుగారి పరంచేసి సలాంగారు సమావేశం వాయిదా వేసినందున వారికి సమావేశం పూర్తిచేసి వెళ్లివచ్చునని సలహా యిచ్చారు అంతట సలాంగారు సభ చాలించి వెళ్లిపోయారు. మరి 12 మంది సభ్యులు కూడ వెళ్లిపోయారు మిగతా 19 మంది సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీ ఆర్. యల్ నారాయణగారు అధ్యక్షత వహించవలసిందిగా డా॥ యస్. మల్లిఖార్జునరావుగారు ప్రతిపాదించారు. శ్రీ అంకమ్మ, బుజే సాహెబుగారలు యీ ప్రతిపాదనను బలపరిచారు అంతట శ్రీ ఆర్. యల్ నారాయణగారు అధ్యక్షస్థానం అలంకరించి సమావేశ కార్యక్రమం నిర్వహించారు. సదస్యులలో డా॥ యస్ మల్లికార్జునగారు సభ్యులు పెట్టిన "కమిషనరుగారి

ఎస్టేట్ల రద్దు ట్రిబ్యునల్సుఉత్తరువులు

హైకోర్టు తీర్పు

మదరాసు, ఆగస్టు 6: ఎస్టేట్ల రద్దు ట్రిబ్యునల్ల చట్టంలో నిర్వచించి యుంటేరీతిని ముగ్గురు సభ్యులుగాక యిద్దరు సభ్యులు గావించిన ఉత్తరవులన్నీ చెల్లజాలవని మదరాసు హైకోర్టు డివిజను చెంచి యీవాళ మధ్యాహ్నం తీర్పుయిచ్చింది.

అట్టి ట్రిబ్యునలుయందు యిద్దరు సభ్యుల పరిష్కారం చేసిన కేసులన్నీ ముగ్గురు సభ్యులు తిరిగి విచారణచేసి న్యాయశాస్త్రం ప్రకారం పరిష్కారం చేయాలనికూడా న్యాయమూర్తులు ఉత్తరవు చేశారు

డివిజను బెంచిగా కూర్చొన్న ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి వి రాజమన్నార్, న్యా॥ టి. యల్ వెంకట్రామయ్యర్ గార్లు మదరాసు ప్రభుత్వమువారు ఎస్టేట్ల రద్దుచట్టం క్రింద ఏర్పాటే ముగ్గురుసభ్యుల ట్రిబ్యునలులో యిద్దరు సభ్యులకూడా కేసులను పరిష్కరించే అధికార మొసగుచూ చేసిన నిబంధనలు చట్టరీత్యా చెల్లదని అభిప్రాయం వెల్లడించారు

రామనాథపురం జిల్లా వాస్తవ్యులు కామా ఉనియు సమ్మాళి మధురలో ఎస్టేట్సు రద్దు ట్రిబ్యునలు నొసగిన తీర్పుమీద సర్టియోరారి రిట్ ఉత్తరవు జారీచేయమని కోరుతూ దాఖలుచేసిన దరఖాస్తుమీద న్యాయమూర్తులు పైవిధముగాతీర్పుయిచ్చారు

మద్రాసులో దేశముఖ్ కార్యక్రమం

మదరాసు, ఆగస్టు 7 ఇండియా ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ సి డి దేశముఖ్ యీ 17 తే మదరాసు వచ్చి 4 రోజులపాటు ఇక్కడ ఉంటారు ఆగస్టు 19 తే శ్రీ దేశ్ ముఖ్ ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారి, ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంతో మదరాసు రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలుగురించి చర్చిస్తారు ఆగస్టు 20 తే దిగువ భవానీ ఇరిగేషన్ ప్రాజెక్టు, మెట్టూరు పవర్ ప్రాజక్టులను చూచి వస్తారు.

మక్కా యాత్రీకుల సంఘం

హోజ్ కమిటీ, అంజుమన్‌ల ఖుద్దమన్‌లతో కలిసి పనిచేస్తూ మక్కా యాత్రికులకు సహాయంగ వుండుటకు ఒక సంస్థను ఏర్పాటుచేయుట గురించి ఆలోచించుటకు 7 తే సాయంగం పెరియ మెట్ సైడెన్ హాస్పిటల్ రోడ్ లోని జమాత్ మసీదువద్ద ప్రముఖ ముస్లిముల సమావేశం జరుగుతుందని జనాబ్ ఎం జె జమాల్ మొయిద్దీన్ వ్రాస్తున్నారు

బొంబాయి ఎసెంబ్లీలో ప్రతిపక్షవర్గంవారి 'వాకౌటు'

అమ్మకం పన్ను బిల్లు ఆమోదానికి అసమ్మతి

పూనా, ఆగస్టు 6 బహుముఖమైన అమ్మకాలపన్ను బిల్లు మూడవ పాఠాన్ని బొంబాయి ఎసెంబ్లీవారు నేడు ఆమోదించారు

బిల్లు 8 వ పాఠానికి తెలిపిన ఆక్షేపణను స్పీకర్ త్రోసివేయగా ప్రతిపక్షవర్గ సభ్యులందరు సభ నుండి వెడలిపోయారు.

సభవారు 2 వ పాఠాన్ని ఆమోదించిన మీదట 8 వ పాఠానికి శ్రీ బి కే డాల్వీ (బెల్గామ్-స్వతంత్రి) ఆక్షేపణ తెలిపాడు. 8 వ పాఠాన్ని వాయిదా వేయాలని కోరాడు కాని యిందుకు అధ్యక్షుడు అంగీకరించలేదు. అందుపై కార్మిక, కర్షకపక్ష నాయకుడైన శ్రీ తులసీదాస్ జాదవ్ నాయకత్వాన ప్రతిపక్షవర్గ సభ్యులందరు సభ నుండి వెళ్లిపోయారు

బొంబాయిలో హర్తాళ్

బొంబాయి, ఆగస్టు 6: వాణిజ్య వ్యాపారములకు ఆటపట్టయిన బొంబాయినగంలో నేడు వర్తక వ్యాపారాలు, పనిపాటలు స్తంభించినవి బహుముఖమైన అమ్మకాలపన్ను విధించే బొంబాయిప్రభుత్వ సూచనకు అసమ్మతి తెలపడానికి ఒకరోజు హర్తాళ్ చేయాల్సిందని బొంబాయి రాష్ట్ర కొత్తపన్నుల ప్రతిఘటన సంఘం చేసిన విజ్ఞప్తి ననుసరించి నగరము నందలి ప్రధాన మార్కెట్లన్నీ బందయినవి. బంగారు వెండి మార్కెటు, ప్రత్తి మార్కెటు, నూనెగింజల మార్కెటు, లోహాల మార్కెటు, చక్కెరమార్కెటు, ఇనుము, ఉక్కు మార్కెటు, నూలుమార్కెటు మూతపడినవి. ఆసియా అంతటిలోను పెద్ద బట్టల మార్కెట్లయిన మంగళదాస్, మూల్జీబట్టల మార్కెట్లు మూడేసు, మందులపాపులన్నీ హరితాళ్ లో చేరాయి కిటికీల ప్రయివేటు బస్సులు, టాక్సీలు ఆగిపోయినవి. వాహనాలు లేకపోవడంవల్ల రైలు మీద, విమానాలమీద, నావలమీద వచ్చిన వారందరు యెక్కడివారక్కడ ఆగిపోయారు రేవుపనివారు సమ్మెయెడల సానుభూతి తెలిపినప్పటికి రేవులో నావలపై పరుకులు ఎక్కించడము, దించడము మున్నగుపనులు జరుగుతునే వున్నాయి. హోటెల్సు, కాఫీ హోటల్సు మూతపడి వుండడంవల్ల కార్యాలయోద్యోగులకు మధ్యాహ్నం ఫలహారాలు లభించలేదు. దక్షిణ బొంబాయిలో సంపూర్ణమైన హరితాళం జరిగింది పారిశ్రామిక ప్రాంతమైన ఉత్తర బొంబాయిలో దాదాపు సగంమందు కాణాలు తెరిచి వున్నాయి బొంబాయి మధ్యభాగమున జనసమ్మర్దంవిశేషంగా వున్న ఖూలేశ్వర్, కాల్బాదేవి, గర్గాములలో ఒక్కదుకాణంగూడా తెరిచిలేదు. హోటళ్లు, కాఫీహోటళ్లు తమలపాకుల అంగళ్లు, బీడీ అంగళ్లు కూడా మూతపడినవి బట్టల విల్లులు, రైల్వేకర్మాగారాలు, ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తూ వున్నవి ఒక సైకిల్ ఫాక్టరీకి ఉదయం వేయినుండి పనివారు పనిలోనికి వచ్చి సెంటనే వెళ్లిపోయారు.

ప్రదర్శనలు-సభలు

మధ్యాహ్న సమయమున వర్తకులు, వర్తకులపట్ల సానుభూతి కలవారు గొప్ప ఊరేగింపుతో చేపతీ సముద్రతీర సైకతాలవద్దకు వెళ్లి బహుముఖమైన అమ్మకాలపన్నుని విధింపుకు అసమ్మతి తెలిపారు ఈ పన్ను విధించే సూచనను ఉపసంహరించుకోకపోతే మరొక హర్తాళ్ జరుగుతుందని, ఆ హర్తాళు పన్ను ఉపసంహరించుకొనబడేవరకు సాగుతుందని సోషలిస్టు నాయకులు, కమ్యూనిస్టు నాయకులు 80 వేలమంది సమావేశమైవున్న చౌపతీ సభలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రజలు ఒర్పుపారం ముట్టిందనీ, తమనోళ్లుమూసివేయడానికి ప్రజలు యింకా యెంతమాత్రమూ సహించరనీ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అశోక్ మెహతాగారు తమ ఉపన్యాసంలో అన్నారు. వర్తక సంఘాల ప్రతినిధులు 80 మంది వుపన్యాసాలు చేశారు. ఈ విషయంలో జోక్యం కలుగజేసుకొని, బొంబాయి ప్రభుత్వం ఈ పన్ను సూచనను ఉపసంహరించుకోనేటట్లు చేయాలని ప్రధాని నెహ్రూగారు, బొంబాయి గవర్నరును, బి పి సి సి అధ్యక్షుడైన శ్రీ ఎస్. కే పాటిల్‌ను కోరి తీర్మానాన్ని సభవారు చేశారు రాజీనామాలు యివ్వాల్సిందని సభవారు కాంగ్రెసు సభ్యులను కోరారు.

అరెస్టులు

రేపు ప్రాంతంలో రైల్వే లారీలు టైర్లను పంక్చరుచేయ ప్రయత్నించినందుకు పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. మధ్య బొంబాయిలో ఫాక్టరీని మూసివేయని యజమానిపై దాడి చేసినందుకు 12 మందిని అరెస్టుచేశారు

ఇది యిలా వుండగా బొంబాయి రాష్ట్రమంతటినుండివచ్చిన 28 వర్తక, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు యిక్కడ సభ చేసి బహుముఖమైన అమ్మకాల పన్నుకు అసమ్మతి తెలిపారు

పూనాలో సంపూర్ణ హరితాళము

పూనా, ఆగస్టు 6 బొంబాయి ప్రభుత్వంవారి అమ్మకాల పన్ను సూచనకు అసమ్మతి తెలపడానికి పూనాలోను, కంటోన్మెంటు లోను సంపూర్ణమైన హరితాళం జరిగింది కాఫీ హోటలవాళ్లు, తమలపాకుల దుకాణాలవాళ్లు, టాక్సీ, సైకిల్‌రిక్షాలవాళ్ళుగూడా హర్తాళ్ లో చేరారు నగరంలోని ప్రధానవీధులు పాడుపడిన ఆకారం తాల్చాయి.

రత్నగిరి

రత్నగిరి, ఆగస్టు 6. అమ్మకాల పన్నుకు అసమ్మతి తెలపడానికి రత్నగిరివర్తకులు నేడు హరితాళం చేశారు హోటళ్ళు, కాఫీహోటళ్ళు గూడా మూతబడినవి థానాలో దాదాపు అన్నిదూకాణాలు మూతపడినవి

అహమ్మదాబాదు

అహమ్మదాబాదు, ఆగస్టు 6 బహుముఖమైన అమ్మకాలపన్నును ఉపసంహరించుకో వలసిందని నేడు ఇక్కడ జరిగిన సహాసభ ప్రభుత్వంవారిని కోరింది ఈ సభలో 75 వేలమంది పాల్గొన్నారు. ప్రసిద్ధ పారిశ్రామికులయిన కస్తూరిభాయ్ లాల్‌భాయ్, అమృతలాల్ హాలో గోవిందదాస్ గార్లు భాయకత్వమున జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపులో వర్తకులు, విద్యార్థులులు, పోషలిస్టులు, కమ్యూనిస్టులు, చాలామంది స్త్రీలు పాల్గొన్నారు మహాసభలో కస్తూర్‌భాయ్ లాల్‌భాయ్ ఉపన్యసిస్తూ ఈ విధంగా పన్నులు విధించెటట్లయితే భవిష్యత్తు దుర్భరంగా వుంటుందన్నారు.

గుజరాత్‌లో అనేకస్థలాల్లో సంపూర్ణమైన హరితాళం జరిగినట్లు వార్తలు వచ్చాయి.

స్వాతంత్ర్యదినోత్సవం

మదరాసు, ఆగస్టు 7. స్వాతంత్ర్య దిన పంచమ వార్షికోత్సవం సందర్భమున ఆగస్టు 15 వ తేదీ కలవు దినముగ ప్రకటించబడింది. ఫాక్టరీలు, ఇతర యజమానులుకూడ కార్మికులకు మజూరీల నష్టంలేకుండా శెలవుదినముగ పరిగణించెదరని ప్రభుత్వంవారు ఆశిస్తున్నారు.

కలెక్టరాఫీసుపక్కస్థలంలో ప.గోదావరిజిల్లాబోర్డు భవన నిర్మాణం

బోర్డుతాలూకుప్రస్తుతస్థలాన్ని గరల్స్ హైస్కూలు కిచ్చివేయాలని ప్రభుత్వ ఉత్తర్వు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 6: ప్రస్తుతం ప.గోదావరి జిల్లాబోర్డు ఆఫీసు స్థలం విషయంలో ప్రభుత్వంవారు తుది నిర్ణయంచేసి ఉత్తర్వులు పంపారు సెంట్ థెరిసాస్ గరల్స్ హైస్కూలు ప్రక్కన ఉన్న స్థలాన్ని హైస్కూలును కాలేజీచేసే ఉద్దేశంతో హైస్కూలు యాజమాన్యంవారు అడుగుతున్నందున వారికివ్వవలసిందని ప్రభుత్వం వారు యీ ఉత్తర్వులో జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ మాగంటి సీతారామదాసుగారిని కోరారు

[బోర్డువారు యిదివరలో ఒకసారి యీ స్థలాన్ని ఆ హైస్కూలుకు యివ్వనంగీకరిస్తే తీర్మానించారు]

శ్రీ సీతారామదాసుగారు ప్రభుత్వం వారి కోరికను అంగీకరిస్తూ, ఈ స్థలం పాఠశాలకు యివ్వడానికి తన కభ్యంతరం లేదనీ, ఐతే, ప్రభుత్వంవారు, కలెక్టరు కార్యాలయం ప్రక్కనున్న స్థలంలో యిదివరలో యిస్తామన్న 8½ ఎకరాలు గాక మొత్తం ప్లాటు 5 ఎకరాలూ బోర్డు భవనం నిర్మించేందుకు యివ్వాలనీ, ఆ స్థలంకూడా వెంటనే బోర్డువారికి వప్పగించాలనీ, ప్రస్తుతం జిల్లాబోర్డు స్థలంలో, బోర్డువారు భవన నిర్మాణం నిమిత్తం ఖర్చుచేసిన మొత్తాన్ని, ఆ స్థలంలో యిదివరకే నిర్మింపబడివున్న భవనాలకు అధికారుల ద్వారా ఖరీదు అంచనా కట్టించి, ఆ మొత్తాన్ని, వెంటనే పాఠశాలాధికారులచేత బోర్డువార్కి ముదరా యిప్పించాలనీ తెలిపారు. ప్రభుత్వంవారి షరతులకు అంగీకరించి, కలెక్టరు ఆఫీసు ప్రక్కనున్న స్థలంలో 8½ ఎకరాలు స్థలం నిన్న బోర్డు అధ్యక్షులకు వప్పగించారు

ప్రస్తుతం బోర్డువారి భవన స్థలాన్ని పాఠశాలాధికారులకు వప్పగించే విషయం రానున్న బోర్డు సమావేశంలో నిర్ణయింపబడుతుందని తెలుస్తోంది.

హైదరాబాదులోని 10 వేల రిక్షాలను యీ 22 వ వరకుండా నిలిపివేయడానికి రిక్షాలు నడిపేవారు తీర్మానించారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లు ఆమోదం

(1-వ పేజీ తరువాయి)

శాంతికి భంగం కల్గించేవారిని యింతమాత్రం సహించదు అని డా॥ ఖట్టూ స్పష్టంగా చెప్పివేసారు.

అదీకాక దేశంలో 99 పాయింట్ 99 మందికి అసలు ఇట్టి బిల్లు అంతా ఒకటి వుందనిగూడా తెలియదు. నిజానికి అట్టి వారిపట్ల ఇది ప్రయోగింపబడదు గూడాను. అయితే, యీ ప్రజలను రెచ్చగొట్టి, వారిచేత చేయించరాని పనులు చేయించేరకం జనం కొంతమంది దేశంలోవున్నారు ఇట్లుతగలబెట్టండి మనుష్యులను చంపండి, మీ యిష్టం వచ్చిన పని చేయండి అని వారిని రెచ్చగొట్టే వారువున్నారు అట్టి వారిపట్లనే ఇది అనుసరిస్తుంది అని ఆయన విశదంచేశారు

బిల్లును గూర్చి క్లాజువారీ చర్చ జరుగుతున్న సందర్భంలో, డిటెన్యూగా పట్టుకోబడిన ఒక వ్యక్తిని, అనంతరం అతడు నిరపరాధి అని తేలిన అనంతరం అతనికి అవసరంగా పట్టుకున్నందుకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని కొంతమంది సభ్యులు సూచించారు మరి కొందరుస్త్రీలమర్యాదలను కాపాడులో చేరిచే పోలీసు ఉద్యోగులను దండించాలని సూచించారు ఈరకమైన విమర్శలకు సమాధానం చెబుతూ, హోం మంత్రి ఖట్టూ, పట్టుకున్న అనంతరం నిరపరాధి అని తేలిన అతనినివదిలిపెట్టి కాస్తారని, ఇక ముదరాతో నిమిత్తం ఏమీలేదని స్పష్టంచేశారు. స్త్రీల మానాన్ని కాపాడే పోలీసు ఉద్యోగులు ఎవరన్నా వుంటే, వారిని శిక్షించేందుకు పకడ్బందీ శాసనాలు వున్నాయని, వాటిని అనుసరించి వారిని శిక్షించవచ్చునని చెప్పారు

చర్చలో డిటెన్యూకు స్టీడరు సహాయం విషయమై గూడా ప్రసక్తి వచ్చింది అట్టి సహాయాలు సలహాసంఘంలో పుస్కలంగా లభించగలదని, అందుకు పేర్కొల్పడర్లను పెట్టుకోవడం అనవసరమని డా॥ ఖట్టూ సమాధానం ఇచ్చారు

శాసనసభ్యులయిన డిటెన్యూలకు కల్పించవలసిన విసులుబాట్లను గూర్చి శ్రీ సంబియార్ చేసిన వాదానికి ప్రత్యుత్తరం ఇస్తూ, అట్టివారికి ఎట్టి విసులుబాట్లు కల్పించాలో పార్లమెంటు ప్రివిలేజస్ కమిటీ చర్చించిందని, త్వరలోఆకమిటీని వేదిక చర్చకు రాగలదని, ఆసందర్భంలో సభ్యులు తమ అభిప్రాయాలు ఏమిటో చెప్పగలవచ్చునని హోం మంత్రి వ్యక్తం చేశారు.

కాశ్మీరు: నెహ్రూ ఉద్ఘాటన

(1-వ పేజీ తరువాయి)

బాగా చర్చలు జరిగిన అనంతరమే, ఈ ఒప్పందాలు కుదిరినట్లు, ఈ చర్చలు గూడా ఎంతో నిర్మొగమాటంగా జరిగినట్లు గూడా ఆయన ఈ సందర్భంలో వెల్లడి చేశారు

ప్రజాసభలో నేను ప్రధాని నెహ్రూ కాశ్మీర్ వ్యవహారాన్ని గూర్చి ప్రతిపాదించిన తీర్మానంమీద చర్చ ప్రారంభమైంది. "జులై 24 న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్నిగూర్చి ప్రధాని చేసిన ప్రకటనను సభవారు చర్చించాలి" అన్న తీర్మానాన్ని ఆయన ఈ సందర్భంలో ప్రవేశపెట్టారు

ఈ తీర్మానానికి దాదాపు 20 దాకా సవరణలు వచ్చాయి ఇందులో కొన్ని ఈ సమస్యను సమతిసుంచి ఉపసంహరించాలని కోరుతున్నాయి మరికొన్ని ఈ రాష్ట్రం అన్ని అధికారాలను ఇండియా సాష్టగతంచేసి, ఇండియాలో ఐక్యం తీయిపోవాలని కోరాయి

ఈ తీర్మానంమీద చర్చలో మొదట డా॥ లంకసుందరం ప్రసంగించారు. జులై 24 వ ప్రధాని చేసిన ప్రకటనను ఆయన ఆమోదించారు. కాశ్మీర్ లో రాజకీయానికి స్వస్తి చెప్పినట్లే, దేశంలో అన్నిచోట్లగూడా రాజప్రముఖ్ పదవులకు స్వస్తి చెప్పాలని ఆయన కోరారు కాశ్మీర్‌ను గూడా తక్కిన రాష్ట్రాలలాగా చూడవలసిందేగాని, దానికి ఏదో విశిష్టత్వం వున్నట్లు భావించడం తగదు అని డా॥ సుందరం హెచ్చరించారు. భద్రతాసంఘంలో ఈ సమస్య విషయమై గట్టిపద్ధతిని అనుసరించడం యోగ్యం అని, ఈ సమస్య అంతర్జాతీయ రాజకీయ చదురంగంలో పావులాగా వాడగలమని భావిస్తున్న రాజ్యాలను గట్టిగా మందలించవలసిందినిగూడా ఆయన కోరారు.

పబ్లిక్ వర్క్సుమంత్రి పర్యటన

మదరాసు, ఆగస్టు 7. పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యస్. రంగారెడ్డిగారు ఈ నెల 8 వ తేదీనుండి 12 తేదీవరకు గుంటూరు కృష్ణాజిల్లాలోపర్యటిస్తారు

8 వ తేదీ రాత్రి కలకత్తా మెయిల్లో బయలుదేరి 9 తేదీ ఉదయం తెనాలి చేరెదరు. 9-0 లకు కారులో గుంటూరు వెడతారు.

10 తేదీ ఉదయం 7 లకు గుంటూరులోబయలుదేరి 9గం లకువిజయవాడ చేరెదరు ఆంధ్రాపవర్ స్కీం, బుడమేరు, కృష్ణకాల్వలను తనిఖీ చేస్తారు

11 వ తేదీ ఉదయం బయలుదేరి మచిలీపట్నంవెళ్లి రేవును తనిఖీ చేసి మరల విజయవాడ మీదుగా కలకత్తా మెయిల్లో 12 వ తేదీ ఉదయం మదరాసు చేరుతారు.

"లోటుబడ్జెటులస్థాయి ఇప్పటికంటె మించరాదు"

భారతప్రభుత్వ ఖజానా మంత్రి హెచ్చరిక

భోపాలు, ఆగస్టు 6 భోపాలులోని ఇండియా గవర్నమెంటు కాలేజీ తాలూకు ఆర్థిక వ్యాపార శాస్త్ర సంఘమును ఉపక్రమిస్తూ ఇండియా ప్రభుత్వఖజానా మంత్రియైన సి డి దేశముఖ్ గారు చెప్పిన ఉపన్యాసంలో యీలా అన్నారు

ప్రస్తుతము భారతప్రభుత్వము ఆదాయమునకు మించిన ఖర్చు చేస్తూ ఆదాయముయొక్క లోటును కన్పించేటటువంటి ప్రభుత్వ ఆయ వ్యయ పట్టికను తయారుచేసి చూపించడం పరిపాటి అయింది. ఈ విధమైన లోటు బడ్జెటులలో చూపించబడే లోటు ఒక్క ప్రమాణమును మించడానికి వీలు లేదు లోటుబడ్జెటులలోని యీద్రవ్య లోటుయొక్క ప్రమాణాన్ని యింకా హెచ్చించడానికి వీలులేదు. ఇంకా హెచ్చిస్తే మితిమీరి పోతుంది. లోటు బడ్జెటును తయారు చేయడం కొత్తగా కనిపెట్టిన విషయంకాదు.

గత సంవత్సరం కంటె యీ సంవత్సరపు బడ్జెటునందు ఎక్కువ లోటు లెక్కల్లో తేల్చబడింది మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో మనము చూపిన అభివృద్ధి బూటకం కాదు ఇప్పుడున్న ధరలు 1948 సం॥ వంటి ధరలు ప్రమాణంలోకి వచ్చాయి రూపాయియొక్క మారకపు విలువ పడిపోయింది మనకు బ్రిటను యివ్వలేని స్టర్లింగు సొమ్ము మొత్తములలో చాలా భాగం మనము వసూలు చేసికొన్నాము. ఇంకా వసూలు కావలసియున్న మొత్తము ఇంకా 4 ఏండ్లకు మనకు సరిపోతుంది. మన ఖజానాలోని సర్టర్లింగు నిల్వలను తగిన ప్రమాణంలో ఉంచడానికి సరిపోతుంది

మన పంచవర్ష ప్రణాళిక ప్రకారం అనేక నిర్మాణ కార్యాలను కొనసాగించవలసిఉంది వాని కన్నింటికి ద్రవ్యం కావాలి. ఈ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసినవి లోపించినవి చాలా ఉన్నాయి. మన అభ్యుదయ ప్రణాళికలకు విదేశీ ద్రవ్యసహాయం కొంతవరకు కావాలి కాని, మనదేశ గౌరవ స్వాతంత్ర్యానికి భంగం రాకుండా విదేశాల సహాయం మనము పొందాలి. సొంత పెట్టుబడిదార్ల ద్వారా పారిశ్రమలు వృద్ధిలోకి రావాలి అందుమూలంగా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం వృద్ధికావాలి అనేక అభివృద్ధి స్కీములకు ప్రజలు తప్పక తోడ్పడగలరు. కాని, వారు ఏవిధంగా తోడ్పడవలెనో ఆ దారిని వారికి చూపించాలి ఒక్కొక్క పెద్ద స్కీమును ఆయాప్రాంతాలకువర్తించు నంతవరకు విభాగంచేసే ఆయాప్రాంతాల ప్రజలు ఆ స్కీములను అంతిమేరకు తోడ్పడేటట్లు చేయాలి ఆయాప్రాంత ప్రజలు కాయకష్టం చేసి ఆయాప్రాజెక్టులను కొనసాగించాలి. ఆయారాష్ట్రాలలోని భూస్వాముల కమతం పద్ధతులనుగూర్చి లెక్కల వివరాలు తయారుచెయ్యాలి వ్యవసాయ భూమిని సక్రమంగా ప్రజలకు పంచవలెను.

గ్రామాభ్యుదయం

మంత్రి పట్టాభి రామారావుగారి సూచనలు

మధుర ఆగస్టు 7 గ్రామాభ్యుదయ కార్యక్రమం ఎక్కువగా గ్రామాణుల స్వయం కృషిపై ఆదారపడి వుంటుందని గ్రామ

ఆంధ్ర విద్యాపీఠ గోష్ఠి సంఘం

వివాదగ్రస్త ప్రాంతాల పరిష్కారానికి సూచన

విజయవాడ, జూలై 31: శ్రీమదాంధ్ర విద్యాపీఠ గోష్ఠి సాధారణ సభ, నిన్న గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతన జరిగినది.

సమావేశ ప్రారంభమున, కందూరి శేషాచార్యులవారి స్మృతికి సంతాపము ప్రకటించారు

గోష్ఠిసంఘమునకు రావుల జీవేంద్ర జాగంగారిని విచారణ కర్తగను, అయ్యంకి వెంకటరమణయ్య, దుగ్గిరాల రామచంద్రమూర్తిగారలను సహాయ కార్యదర్శులుగను ఎన్నుకొన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో వివాదగ్రస్తమైన చెన్నపురి బళ్లారి జిల్లాల సమస్యల పరిష్కారాభ్యర్థనను ఆంధ్రుల తరఫున పట్టిపల్లి రాధాకృష్ణయ్యగారికిని, ఆంధ్రేతరులలో శ్రీమాన్ సి. రాజగోపాలాచార్యులు, ఎస్. నిజలింగప్పగారలకు అప్పజెప్పి, వారి నిర్ణయమునకు ఆంధ్రులెల్లరు శిరసావహించవలెనని కోరుతూ తీర్మానించారు.

స్వతంత్ర భారతమందు గత ఏడేండ్లలో జరిగిన విద్యాభివృద్ధిని పరిశీలించి, యేబదేండ్లనుండి వాంఛించుచున్న జాతీయవిధానము పాటింపబడకుండుటకు విచారిస్తూ, యీ సందర్భమున జాతి ఆశయములు నెరవేరుటకై జాతీయ విద్యాపరిషత్సభ సమావేశపరచుట అత్యావశ్యకమని తీర్మానించారు. ఈ విషయమై వివిధ ప్రముఖులతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుటకు అధ్యక్షులకు అధికారమిచ్చారు

చీరాల స్టూవర్టుపురములమధ్య రామనగర్ అను పేరిట కొత్తరైలుస్టేషను యేర్పాటుచేయాలని కోరుతూ మరో తీర్మానంజేశారు. (స్వ. వి.)

తిరుపతి దేవస్థానం పరిపాలన

హిందూ దేవాదాయ ధర్మాదాయ కమీషనర్ విచారణ

తిరుపతి, ఆగస్టు 1 తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనా వ్యవహారాలను గురించి ప్రభుత్వానికి వెళ్ళిన ఫిర్యాదులను పురస్కరించుకొని, హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల కమీషనర్ టి ఎం చిన్నయ్యపిళ్ళగారు నిన్న యిద్దఱికిపచ్చి విచారణ జరిపారు.

దేవస్థానం కమిటీ మాజీ సభ్యుడు సి. ఎస్. శ్రీనివాసులుశెట్టి, తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఎం. శ్రీనివాసాచారి, తిరుపతి డెమొక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు ఆర్. ఎం. రత్నం, తిరుపతి పత్రికా విలేఖరి ఎ. రంగస్వామి, అర్చకం శ్రీనివాస దీక్షితులు గారలను విచారించారు.

విచారణా నంతరం, కమీషనర్ గారు తిరుమలకు వెళ్ళిరచ్చారు ఈ సాయంత్రం మద్రాసుకు బయలేరి వెళ్లారు

గొల్లపల్లి హరిజనహాస్టల్ విద్యార్థి మృతి

మూలపేడు, జూలై 31: ఈ తాలూకా గొల్లపల్లి గ్రామంలోని రవీంద్ర హరిజనబాలుర వసతిగృహంలో నాలుగవ ఫారంవిద్యార్థి రాజారావు (14 సం॥ కాల వయస్సు) నిన్న ఉదయం 11 గంటలకు హఠాత్తుగా మరణించాడు. 29-వ తేదీరాత్రి భోజనంచేసి పడుకొన్నతరువాత ఒక రాత్రి వేళ జ్వరమువచ్చినదని, ఉదయం 9-30 కం॥ లకు తోటి విద్యార్థులు వచ్చి చూడగా పక్కమీద అటు యిటు కొట్టుకుంటున్నట్లుఆతరువాత కొద్దిసేపటికి ప్రాణంపోయినట్లు తెలియవచ్చినది. వృద్ధులయిన తలిదండ్రులకు ఇతను ఒక్కడే కొడుకు. స్వ. వి.

బళ్లారి పాకీపనివారి కోర్కెలు

పురపాలక సంఘమోదం

(స్వకీయ విలేఖరి)

బళ్లారి, ఆగస్టు 31: వైస్ చైర్మన్ డి. యం ఎ. జలీలు గారి అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘ సమావేశంలో, మున్సిపలు పాకీ పనివారి సంఘం తరఫున అందజేయబడిన పమ్మెనోటీసుపై చర్చ జరిగిన పిమ్మట పాకీపనివారి జీతము గత ఏప్రిల్ నుండి నెలకు 4 రూపాయలు చొప్పున హెచ్చించుటకును, యూనిఫారం అలవెన్సును గురించి రాబోయే బడ్జెటులో ఆలోచించుటకును, జూన్ నెలలో జరిగిన పమ్మెకాలంలో గూడా జీతమిచ్చుటకును, పాకీవాడలో దీపమును, కుళాయిని పెట్టుటకును ఏకగ్రీవంగా అంగీకరించారు

పమ్మెనోటీసును వ్రాతమూలకంగా పాకీపనివారి తరఫున దాసప్పగారు ఉపసంహరించుకొన్నారు. తమవారి కోర్కెలను అంగీకరించినందులకు ఆయన పురపాలక సంఘంవారికి కృతజ్ఞత తెలిపారు.

బళ్లారిజిల్లా ఆంధ్ర కాంగ్రెసు

బళ్లారిజిల్లా ఆంధ్రకాంగ్రెసు పర్యవేక్షణ సమావేశం క్రితం నెల 24 వ తేదీ జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో పి. శోభనాద్రిరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది.

హెచ్ వెంకటేశ్వరరావు, బి. హనుమంతసింగ్, కె యల్. యన్. పోమయాజులు, బారం భీమన్న, కె. పి. సత్యనారాయణశెట్టి, ఎ. పి. పాపయ్యచౌదరి, యల్. శీతారామరెడ్డి, కె. శివరామరెడ్డి, బి. పాపన్నగౌడు, వి.జి.బాటియా, బి.కరిబసప్ప, టి. జి. తిమ్మయ్యశెట్టి ప్రత్యేకాహ్వానం పై వై. బసవగౌడు, డా॥ యం. పక్కిరప్ప ప్రభృతులు వేసులు హాజరైనారు. జిల్లా తాలూకా మండల కాంగ్రెసు కమిటీలసభ్యులు, ఎం॥ ఏల్. ఏ. లు దీక్షువహించి కనీసం 25 వేల మంది ప్రాథమికసభ్యులనైనా చేర్పించవలసినదిగా కోరుతూ తీర్మానించారు

ఆలూరుతాలూకాలోని అన్నిమండల కమిటీల ప్రథమ సమావేశములను ఆగస్టు 10 వ తేదీలోపుగా ముగించవలసినదిగా ఎ. సి. పాపయ్యచౌదరిగారిని కోరుతూ తీర్మానించారు. అదవాని, కాకరాళం మండల కమిటీల ప్రథమ సమావేశములను: ఆగస్టు 10 లోగా జరిపించవలసినదిగా హెడ్ వెంకటేశ్వరరావుగారిని కోరారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘమున భాగిపడిన రాయదుర్గం నియోజకవర్గ స్థానమునకు, హెచ్. వెంకటేశ్వరరావుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఆస్పరి నియోజకవర్గంనుండి జిల్లా కాంగ్రెసు సభ్యత్వమునకు పి. నారాయణరెడ్డిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు..

బళ్ళారిజిల్లా రాయలసీమ ఖాదీ నివారణ సంఘకృషిని వివరిస్తూ కార్యదర్శి సమర్పించిన నివేదికను ఆమోదించారు. బళ్లారిప్రాంతములో పనూలేక ఖాదీనిధి మొత్తం వివరాలతో నివేదిక పంపవలసిందిగా ఖాదీనివారణ కమిటీ అధ్యక్షులైన వై. వి. మహాబలేశ్వరప్పగారిని కోరడమైనది.

ఖాదీనివారణ కృషికిగాను స్థాపించబడిన విజయా భారతీ ఉత్పత్తి క్రయసహకార సంఘము యొక్క కార్యక్రమము మంటుపడియుండుటచేత కేంద్ర ఖాదీనివారణనిధి నుండి ధారాళముగా నిధానమిచ్చి తోడ్పడవలసినదిగా కోరుటకు తీర్మానించారు.

రాబోవు పంచాయితీ ఎన్నికలలో రహస్య ఓటింగు పద్ధతిని ప్రవేశపెట్టవలసిందని, లేకపోతే గ్రామాలకక్షులు ప్రబలునని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

పంచాయితీ అధ్యక్షుడు ఎన్నిక పక్షులచేగాక, ఓటర్లందరిచే ప్రత్యక్షముగా ఎన్నుకోబడుటట్లుగా చట్టమును సవరించాలని గూడా ప్రభుత్వాన్ని కోరారు.

మద్యనిషేధ చట్టమును ఉల్లంఘించువారికి శిక్షావిధానము కఠినతరంగా ఉండేట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు తక్కావి, వ్యవసాయ, ఋణదరఖాస్తులు త్వరగా మంజూరు చేయించవలసిందిగా అర్థించారు.

రాయలసీమ నాలుగుజిల్లాలను ఒక్కటిగా ఏర్పాటుచేయడం గాని, కృష్ణాజిల్లాను గూడా యీజోనులో కలపాలని కోరారు

రాయదుర్గమునకు కర్నూలు నుంచి మేత దిగుమతి

నేడు జరిగిన అహారోత్పత్తి సంఘ సమావేశంలో డి. ఆర్. సుందరం కలెక్టరుగారు రాయదుర్గమునకు కొరతపడిన పశువుల మేతను కర్నూలునుండి దిగుమతి చేయుటకు ప్రయత్నించుచున్నామని తెలిపిరి. (స్వ వి)

రాజకోటలో పాక్ గూఢచారి అరెస్టు

రాజకోట, ఆగస్టు 6: పాకిస్థాన్ పోలీసు అధికారులు ఇక్కడ ఒక ముస్లిం ఇంటిని సోదాచేసి ఇస్లాయిల్ వాలీ అనే ముహమ్మదీయుడిని పాకిస్థాన్ గూఢచారి అనే అనుమానంపై అరెస్టుచేశారు అతడివద్ద ఏ విధమైన అనుమతి పత్రికూ లేనట్లు తెలుస్తున్నది. యు. పి. వి.

శ్రీకాకుళంజిల్లా హరిజన మహాసభ

బీదల హరిజనులకు భూములు మంజూరు చేయాలని విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఆగస్టు 2: ఈ జిల్లా హరిజన 8 వ మహాసభ గత 27 వ తేదీ మధ్యాహ్నం, పాకేటి గురువులు గారి అధ్యక్షతన అముదాలవలస రహదారి బంగళాలో జరిగినది

కర్నిక బైరాగి దాసుగారు సభను ప్రారంభిస్తూ, గత రెండేండ్లనుంచీ, హరిజన సంఘం యేమీ పని చేయలేక పోయిందనీ, యీ సంవత్సరమైనా సరియైన కార్యవర్గమును ఎన్నుకుని, హరిజనులకు ప్రభుత్వం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు రెయ్యి చంద్రయ్య ముద్దాళ లక్ష్మీనారాయణ, కళ్లేపల్లి నూరయ్యగార్లు హరిజన సమస్యలు, ప్రభుత్వ శాసనాలు మొదలగువాటిని గురించి సవివరముగా మాట్లాడారు జంధ్యాల వెంకట సుబ్బారావుగారు మాట్లాడుతూ హరిజనులకు ఆర్థికవిద్య, వ్యావసాయక పదుపాయాలను కల్పిస్తు ప్రభుత్వం ఎన్నో శాసనాలు చేసింది పదుపాయాలను హరిజనులు చక్రమంగాఉపయోగించుకోలేకున్నారని, అన్నారు. థైరియర్ గారు, హరిజన నాయకులు, హరిజనుల హక్కులను గురించి యే మాత్రం పనిచేయడం లేదని విమర్శించారు

బీద హరిజనులకు భూములు మంజూరు చేయాలని, 1948 లో మంజూరు చేసి తిరిగి తీసుకొన్న భూములు యిప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

జిల్లా కమిటీ కార్యవర్గమునకు పాకేటి గురువులగారిని అధ్యక్షులుగను, పాన్నాడ లచ్చన్నగారిని ఉపాధ్యక్షులుగను, కుయ్యి చంద్రయ్య గారిని కార్యదర్శిగను, మరమాన పాపారావు, థైరి యర్రన్నగార్లను సహాయ కార్యదర్శులుగను ఎన్నుకొన్నారు. (స్వ. వి)

సారాదగ్గర ఉంచుకొన్నందుకు 4 మాసాల శిక్ష

శ్రీకాకుళం సెషన్సు జడ్జీ మేజస్ట్రేటు శ్రీ డి. వీరభద్రరావుగారు వై. యర్రయ్యయను పర్వతపేని పేట కాపురస్తునికి 4 మాసాల కఠినశిక్ష విధించారు. యర్రయ్య 2 గాలన్ల సారా తనవద్ద యుంచుకున్నాడనే నేరంక్రింద స్థానిక ప్రొహిబిషన్ యిన్స్పెక్టరుగారు యీ కేసు పెట్టారు

పెద్దదారిపాక గ్రామంలో దొంగతనం

చీపురుపల్లి తాలూకా పెద్ద దారిపాక గ్రామంలో ఒకరియింట రు 2000/- లు విలువగల బంగారు, వెండి వస్తువులు కరెన్సీనోట్లు దొంగిలించబడినవి, జగన్నాథపురం రాజపత్రము పోలీసు యిన్స్పెక్టరు శ్రీ. భగీరథి సర్కిలు యిన్స్పెక్టరు శ్రీ. నారాయణమూర్తి, డిప్యూటీ సూపరింటెండెంటు డి. యస్. పృథ్వీరాజాసింగ్ గార్ల దర్యాప్తు జేపట్టి అస్తిని పట్టుకొన్నారు. (స్వ వి.)

శ్రీకాకుళం జిల్లా గ్రామాభ్యుదయ కమిటీ

ఆగస్టునెల కార్యక్రమం

శ్రీకాకుళం, ఆగస్టు 4. ఈ జిల్లా గ్రామాభ్యుదయ కమిటీ సమావేశం 80-వ తేదీన బూరవల్లి గ్రామంలో కలెక్టరు భగవాన్దాసుగారి అధ్యక్షతన జరిగింది. పోలీసు, ప్రొహిబిషన్ వ్యవసాయ, పి. డబ్ల్యు డి., ఆరోగ్య శాఖాధికారులు, పంచాయితీ ఆఫీసరు శాఖారు రామకృష్ణరావు, శ్రీనివాసరెడ్డి, లొంకా అప్పారావుగార్లు సమావేశానికి వచ్చారు వచ్చేనెల కార్యక్రమం క్రింద డెవలప్‌మెంటు ప్రాంతంలో కి లేడియో పెట్టు, ఒక క్లబ్బు, పొదుపు పథకాలు యేర్పాటు చేయుటకును, గ్రామాలలో స్త్రీలు స్నానము చేయుటకు పదుపాయము కల్పించుటకును నిర్ణయించారు.

జిల్లా విద్యాశాఖాధికారి పర్వతల్ అసిస్టెంటు అను పనగాడ అప్పలస్వామిగారు అభ్యుదయ కార్యక్రమం అమలు జరగుచున్న ప్రాంతమందు, ఒక గ్రామంలో బీద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని సూచించగా, కొర్లి గ్రామములో యేర్పాటు చేయుటకు కమిటీ వారు తీర్మానించారు.

సమావేశ ప్రారంభంలో, పరుపాం రాజగారి మృతికి సంతాపము వెల్లడిస్తు శ్రీనివాసరెడ్డి ఎం. ఎల్. ఎ. గారు తీర్మానం ప్రతిపాదించారు. శాఖారు రామకృష్ణరావుగారు రాజాగారి గుణగణాలను గురించి మాట్లాడారు.

10 మంది గ్రామసేవకులు యిచ్చిన నివేదికలను కమిటీవారు చర్చించారు. గ్రామ సంఘాల నిర్మాణం జరిపించాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి సూచించారు. (స్వ వి.)

రాష్ట్రప్రముఖుల భవిష్యత్తు 'బి' తరగతి రాష్ట్రాల ప్రతినిధుల మహాసభ

పాటియాలా, ఆగస్టు 6: రాజప్రముఖుల భవిష్యత్తును, వారి భరణాల సమస్యను చర్చించడానికి 'బి' తరగతి రాష్ట్రాల ప్రతినిధుల మహాసభను పెప్సూ కాంగ్రెసు కార్యవర్గం పెట్టెంబరు 1-వ వారంలో జరపదలచింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

'హిందీ విశ్వవిద్యాలయంగా మార్చకూడదు'

ఆంధ్ర కమ్యూనిస్టు నాయకుని ప్రసంగం

తణుకు, ఆగస్టు 2. తాలూకా కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యాన, శ్రీమతి అన్నె అనసూయాదేవిగారి అధ్యక్షతన 27 వ తేదీ రాత్రి జరిగిన బహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఉద్దరాజు రామరాజుగారు ప్రసంగిస్తూ, సర్వసంపన్నమైన ఉస్మానియా విశ్వవిద్యాలయమును హిందీ విశ్వవిద్యాలయంగా మార్చనీయకూడదని హెచ్చరించారు.

"ఉత్తరోత్తరా హైదరాబాదు నగరం నిజాంఆంధ్రరాజధాని కాబోతుంది. నిజాంఆంధ్ర ధోర్వడ్డనాజే ముక్కోటి తెలుగుప్రజలు విజ్ఞానవికాసాలతో వర్ధిల్ల గలుగుతారు. హైదరాబాదు నగరందాటి 100 మైళ్లదరకు తెలుగుప్రాంతం విస్తరించిఉన్నది హైదరాబాదు తెలుగునగరం. ఇదే మన రాజధాని. సందేహంలేదు."

హైదరాబాదు సంస్థానాన్ని విభజించనీయకుండా, ఉత్తరాదివారు హైదరాబాదు సిరిసంపదలను, వర్తక వ్యాపారాలను, విశ్వవిద్యాలయాన్ని కబళించుటకు ఎత్తులు వేస్తున్నారు

నైజాం చేసిన మంచి పని యేదైనా ఉన్నదంటే, ఉస్మానియా విశ్వవిద్యాలయ నిర్మాణమేనని చెప్పాలి బ్రహ్మాండమైనఆ విశ్వవిద్యాలయమును ఆధునిక ఎద్దుతుల్లో అన్ని శాస్త్రములు అధ్యయనం చేయు వీలుగా నిర్మించారు. ఒక్క ఆర్ట్సు కాలేజీ భవనానికే 88 లక్షలు వ్యయపరచి కట్టించారు ఇన్ని హంగులతో నిర్మింపబడిన గొప్ప విశ్వవిద్యాలయం భారతదేశంలో కెల్లా యిది ఒక్కటేనేమో. దీనిపై ఉత్తరాదివారి కన్నుపడింది. దీన్ని హిందీ విశ్వవిద్యాలయం చేయాలని పన్నాగం పన్నారు. తెలుగువారంతా యీ పన్నాగమును ప్రతిఘటించాలి

తరువాత జిల్లా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి సంకు అప్పారావుగారు కంట్రోలు రద్దుచేసిన అనంతరం పరిస్థితులనుగురించి ప్రసంగించారు "కంట్రోలు తీసివేయడాన్ని దేశంలోకెల్లా ఒక్క కమ్యూనిస్టుపార్టీయే వ్యతిరేకించింది, కంట్రోళ్ళు రద్దుచేసినందువల్ల కలిగేదుష్ఫలితాలను మేమూహామీ చెప్పాము

ఇప్పుడు కుంటం 2-12-0 అమ్ముతుంటే, జనసామాన్యం యీ హెచ్చు ధర పెట్టి కొనలేక అల్లాడిపోతున్నారు. ఆ నేత్రగ్రామాలో తాటిపట్లు, యీతముద్దలతో జీవిస్తున్నారు"

అధ్యక్షురాలు శ్రీమతి అన్నె అనసూయగారు, శ్రీరం ఐదేండ్ల కాంగ్రెసు పరిపాలనను విమర్శించింది.

తూ.గో. జిల్లా చేనేత సహకార సంఘాలప్రతినిధుల సభ

కాకినాడ, జూలై 31. తూర్పుగోదావరి జిల్లాలోని చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ యం వి, గోపాలరావుగారిచే, కాకినాడలో యేర్పాటు చేయబడింది.

దాదాపు 100 సంఘాల తరఫున ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. మద్రాసురాష్ట్ర చేనేత సహకారసంఘ సభ్యుడు జి. వీరభద్రరావుగారు అధ్యక్షతవహించారు.

ప్రస్తుతం చేనేతవస్త్ర వ్యాపారంలో వచ్చిన మాంద్యమును తన్నివారణోపాయములను సమావేశంలో చర్చించారు. చేనేత సహకార సంఘాలు తమలోతాము పోటీపడే మనస్తత్వం కనపడడం చాలా విచారకరమైన విషయం ఈ పోటీని వీలైనంతత్వరలో నివారించుటకు, అజాదులో చేనేత వస్త్రాలు సరసమైనధరలకు లభించేట్లు చేయడానికి కట్టుదిట్టమగు తర్యలు తీసుకో నిర్ణయించారు.

నూలు ధర తగ్గించాలని, ఉత్పత్తి బొత్తిగా పడిపోయిన కేంద్రాలలో రిలీఫ్ స్కీము అమలుజరపాలని అన్ని సాంకేతికలకు, అన్నిరకాల నూళ్లకు అదివస్త్రంపచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు

సహకారసంఘాల డైరెక్టరుగా నున్న పరిపాలనకు సంబంధించిన డిప్యూటీ రిజిస్ట్రారుగారు అనేక సలహాలిచ్చారు.

తిరుత్తణి రైల్వేస్టేషనులో హిందీపేర్ల తుడిచివేత

తిరుత్తణి, ఆగస్టు 2: ద్రవిడ కజగం, ద్రవిడ అభివృద్ధికజగములకు చెందిన వాలంటీర్లు నిన్న టిదినం తెల్లయారిలో ఊరేగింపును పాగిస్తూ రైల్వే స్టేషను ప్లాట్ ఫారమునిండ వున్న బోర్డులపై ఉన్న హిందీ పేర్లకు తారుపూసి తుడిచివేశారు. సివిల్ పోలీసులు, రైల్వే పోలీసులు వాలంటీర్లను ఏమీ అనకుండా యీపనులను గమనిస్తూ వున్నారు

తిరుత్తణిలోటోలుగేట్లపన్నురద్దు

చాల కాలంగా యీ యూరి యందలి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి సాలుసరి ఆడికృత్తిక తెప్ప ఉత్సవ సమయాల్లో 15 రోజులపర్యంతం వసూలుచేసే టోలుగేట్ల పన్నును రద్దు చేయవలసినదిగా స్థానిక పంచాయితీ బోర్డు సభ్యులు, శ్రీ డి. మునిరత్నం నాయుడు గారి యాజమాన్యమున మొన్న సమావేశమై తీర్మానించారు ఇందుకు పంచాయితీ బోర్డువారిని యిక్కడివారంతా అభినందిస్తున్నారు. స్వ. వి.

ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పరిపాలనా నివేదిక ఆమోదం

ప్రొద్దుటూరు జూలై 31. స్థానిక పురపాలక సంఘ సమావేశం, యీ 30 వ తేదీన చైర్మన్ పొన్నాం ఎర్రమురెడ్డిగారి అధ్యక్షతన జరిగింది 1951-52 పం॥ పరిపాలనా నివేదికను చైర్మన్ గారి రిమార్కులతో సహా ఆమోదించారు.

మునిసిపాలిటీలో తారు రోడ్లు వేయుటకు పంచవర్ష ప్రణాళిక ననుసరించి తయారుచేసిన అంచనాలను ఆమోదించారు చైర్మన్ ఎర్రమురెడ్డిగారు పరిపాలనా నివేదికపై యీ అభిప్రాయం వెల్లడించారు.

1951-52 పరిపాలనలోని లోటుపాట్లు పురపాలక సంఘాధికారులకు అంటకట్టుట సమంజసంకాదు. ప్రభుత్వం మున్సిపాలిటీపట్ల చూపిన ఔదాసీన్యం గూడా కొంతకారణం. మున్సిపాలిటీ అవసరాలను గుర్తించి పకాలములో, సహాయం చేయవంత కాలము మున్సిపాలిటీ అభివృద్ధిని చూపజాలదు. ఇంజనీరింగు సిబ్బంది లేకపోవుటవల్ల ప్రతి సంవత్సరం జరుగవలసిన పనులకు కోటాయింగ బడినమొత్తం నిరుపయోగమై పనులు జరగకుండా పోతున్నవి. ఇంజనీర్లనునియమించవలసిందిగా ప్రభుత్వానికి పంచాయితులు అర్థించినను, అరణ్యరోదనమైనవి. పట్టణమును యీమున్సిపాలిటీకి ఇంజనీరును నియమించడం అవసరం.

పట్టణమునకు నీటి సరఫరా యంత్రము మరకు కౌన్సిలువారుతీర్మానించారు. ఈతీర్మానమును శానిటరీ ఇంజనీరుగారు యింతవరకూ ఆమోదించ లేదు ప్రభుత్వం వెంటనే తగుచర్య తీసుకోవలెను.

బొనస్ప్లానింగు మరూ పర్యైజన్నను నియమించాలి మున్సిపాలిటీలో హైస్కూల్ యాజమాన్యమున ఉన్న రెండు ముఖ్యమైన రోడ్లను పెద్దగా జమ్మలమడుగు బొంబాయిరోడ్డు, చాగలమర్రి కొర్రపాడు యర్రగుంట్లరోడ్డు తారు వేయించుటకు ప్రభుత్వం తన శ్రద్ధ తీసుకోవాలి. (స్వ. వి)

రాయలసీమ "కేసరి"

బళ్ళారి పురపాలక సంఘ కార్యాలయంలో చిత్రపటం ఆవిష్కరణ

బళ్ళారి, ఆగస్టు 2 బళ్ళారి ప్రముఖులలో ఇద్దరైన, కీ॥ శే॥ వగూరు నారాయణరావు, రాయలసీమ కేసరి గుడుదూరు తిమ్మప్పశెట్టిగార్ల చిత్రపటములు నిన్న స్థానిక పురపాలక కార్యాలయంలో ఆవిష్కరింపబడినవి.

ఈ సందర్భంలో జరిగిన సభకు వైస్ చైర్మన్ జలీలుగారు అధ్యక్షత వహించారు

రిటైర్డు కలెక్టరు విరూపాక్షశెట్టిగారు, తిమ్మప్పగారి చిత్రపటమును ఆవిష్కరిస్తూ వారికి "రాయలసీమ కేసరి" అని సర్ విజయాగారు బళ్లారిలో ఆంధ్రమహాసభ జరిగిన సందర్భమున బిరుదునిచ్చారని తెలియపర్చారు. 19 ఏళ్ళు బళ్ళారి వైస్ చైర్మన్‌గా తదితర నిధములుగా, తిమ్మప్పగారు బళ్లారికొరకు చేసిన ప్రజాసేవను శ్లాఘించారు

పిమ్మట తిమ్మప్పగారు, కీ॥ శే॥ నారాయణప్పగారి చిత్రపటమును ఆవిష్కరిస్తూ, వారికి తూడుపొట్టు చైర్మన్‌గా బళ్ళారికి చేసిన సేవ అపారమని కొనియాడించారు

పిమ్మట డి ఎస్ హనుమంతరావు మృత్యుంజయశాస్త్రి, యస్. రాజగోపాల శెట్టిగార్లు మాట్లాడారు.

చిత్రపటములను బహూకరించినది రాజగోపాలశెట్టిగారు. 'టీ' పార్టీతో సభ ముగిసినది.

చిత్తూరు స్టేషనులో హిందీపేర్ల చెరిపివేత

చిత్తూరు, ఆగస్టు 3:

ఇటీవల ద్రవిడ సంఘమునకు చెందిన ఆరుగురు నిన్న ఉదయం హిందీపేర్లను చెరపుటకు రైల్వేస్టేషనుకు వెళ్లారు. ఈ సంగతి తెలిసి పోలీసులు రైల్వేస్టేషనువెళ్లి వారందరి పేరా పోలీసుస్టేషనుకు తీసుకొనివచ్చి పేర్లు వ్రాసుకొని వదలిపెట్టారు.

చిత్తూరు తాలూకాలో వర్షాభావం

మళ్లా మంచినీటికి కరవు

మూడురు నెలలోజులనుండీ యీ తాలూకాలో వానచినుకులేదు. అంతకుపూర్వం కురిసిన వానలకు వేసిన పునాసపైర్లు ఎండిపోతున్నవి. ఇప్పటికైనా వానపడితే, కొద్దో-గొప్పో పండించవచ్చు.

పంటల సంగతలాఉండగా, చిత్తూరు పట్టణంలోనూ, తాలూకాలోని అనేక గ్రామాలలోనూ నీటికి మళ్లా కరవేర్పడింది.

ఖాదీనివారణ పనులు కల్పించాలని, గంజిసత్రాలు ఎక్కువచేయాలని, ఆందోళన అధికమైంది.

ప్రతిరోజు ప్రజలు జిల్లాకలెక్టరు దగ్గరకు వెళ్లేపనిలేదు, ఏదైనా పని చూపండి అని మొరపెట్టుకొంటున్నారు.

బియ్యంధర కొంచెం పెరిగిందిగాని మిగతా వ్యాపారం మందగించింది. గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు పరిసర గ్రామాలలో కలరా ప్రబలమై ప్రజల్ని పీడిస్తోంది. (స్వ. వి.)

విజయవాడలో సోషలిస్టుల సత్యాగ్రహం

శాంతిభద్రతల రక్షణకు పోలీసు బందోబస్తు

విజయవాడ, ఆగస్టు 6 విజయవాడలో ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహం ప్రారంభింపబడిన పదమునాడు శ్రీ పిఠాపురం కృష్ణమూర్తిగారి నాయకత్వాన సోషలిస్టు సత్యాగ్రహులు అయిదుగురు యీరోజు స్థానిక కోర్టులు, తాలూకా ఆఫీసు, ఆంధ్రవర్కర్ సిస్టం సబ్‌కలెక్టరు ఆఫీసు మొదలగు ప్రభుత్వకార్యాలయాలవద్ద పికెటింగు జరిపారు.

సత్యాగ్రహ దళంలోని యితరులు శ్రీయుతులు మూతా అప్పారావు, కొడ్డ రామారావు, తణికెళ్ల సూర్యారావు, చిప్పాడ నారాయణరావుగారలు.

మండల రామకృష్ణారావుగారి ఉపవాసదీక్ష

ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహం విజయవాడలో ఆగస్టు 1 వ తేదీనాడు ప్రారంభింపబడినాడు ఉపవాసదీక్షను పూనిన శ్రీ మండల రామకృష్ణారావు యీరోజుకు 8 పౌన్లు బరువునుకోల్పోయారు నిన్న (4 వ తేదీన) శ్రీయుతులు వెల్లల వెంకటేశ్వరరావు, యం. రాజారావు, టి నరశింహారావు, జి. బుచ్చయ్య, టి వెంకటేశ్వరరావుగారలు సత్యాగ్రహుల జట్టుగా సత్యాగ్రహ ప్రభుత్వ ఆఫీసుల ముందు, ప్రభుత్వ కార్యకలాపాలు తెలుగులో నే జరుపవలసినదిగా పికెటింగు చేశారు. వారి కోర్కెను ప్రభుత్వానికి తెలియజేయగలమని, ప్రభుత్వమే యీవిషయంలో చర్య తీసుకొనవలయునని అధికారులు సత్యాగ్రహులకు తెలిపారు.

"ఆంధ్రరాష్ట్రం వెంటనే కావాలి", "కృష్ణా పెన్నారు ప్రాజెక్టును నిలుపుదలచేయ్యాలి" అని నినాదాలు చేసుకుంటూ పోలిసు సత్యాగ్రహులు వీధులవెంట ఊరేగుతూ ప్రభుత్వ కార్యాలయాలవద్దకు వెళ్లారు.

శాంతి భద్రతలు కాపాడుటకుపోలీసులు తగు బందోబస్తు చేస్తున్నారు.

ఆర్థిక సమతామండాలి

ఆర్థిక సమతామండలి కార్యవర్గ సమావేశము ఆగస్టు 9 నుండి 11 వ తేదీ వరకు వార్ధాలో శ్రీ జె సి కుమరప్ప గారి అధ్యక్షతన జరిగి ఆర్థిక సమానత్వమును బాధించుటకు కార్యక్రమమును తయారు చేయుటను గూర్చి చర్చించగలదని కార్యదర్శి శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు ప్రకటించారు. రామచంద్రరావుగారు 7 వ తేదీన బయలుదేరి వార్ధా వెళ్లుచున్నారు.




దోమ తెరలు
అంతర్జాతీయ ప్రమాణము
ప్రశాంతముగా నిద్రపోవడానికి తెరలు
సుఖముగా నిద్రించి అపాయకరమగు దోమ పోట్లనుండి మీ శరీరాన్

మెరికా అధ్యక్షపదవి: ఐసెన్ హోవరుపోటీ

దశసూత్ర ప్రణాళిక

లాస్ ఏంజెల్సు, ఆగస్టు 8: విదేశ యుద్ధాలలోపొరాడిన అమెరికను యోధుల వార్షిక సమావేశంలో జనరలు అయిసెన్ హోవరు గారికి చెన్నాడే యం. బహుచ్ పతకమునుయిచ్చి వేడు ప్రశస్తానించారు. అమెరికా ప్రెసిడెంటుపదవికి రిపబ్లికను పార్టీతరఫున జనరలు హోవరుగారు అభ్యర్థిగా జూలై 11 తేదీని ప్రతిపింపబడిరి. వైజెప్పన సభ్యానసభలో అయి సెన్ హోవరు ఉపన్యసిస్తూ అమెరికాయొక్క అభ్యుదయానికి 10. సూత్రములను నిర్వచిస్తు ఒక ప్రణాళికను వివరించారు. ఈ పదిసూత్రములు ఎవరంటే "అమెరికాయొక్క నైతికశక్తి ఉత్పత్తిశక్తి, ఆర్థిక బలం వృద్ధిచేయడం. (2) యుద్ధాలమీద ఆధారపడని దేశ అయిశ్వర్యాభివృద్ధి. (3) ప్రపంచరాజ్యాల బలాభివృద్ధి మూలంగా స్థిరమైన శాంతిని పాధించడం (4) అమెరికనుల కందరికి సమానావకాశ స్వాతంత్ర్యం సిద్ధించేటట్లు చేయడం (5) ప్రజల క్షేమానికు తేలకొరకై తగినన బంధనలు సంచడం. (6) హెచ్చు పన్నుల బాధనుంచి, హెచ్చుధరలబాధలనుంచి ప్రజల ఆదాయములను నిల్వలను కాపాడడం అవసరం. (7) అమెరికాలోని అన్నిపార్టీల అన్నివర్గాల క్షేమలాభములకు అనుకూలంగా పరిపాలించడం. (8) ప్రభుత్వ వ్యవహారాలు అందరికు పత్యక్షమైనవి ఉండేటట్లు చేయడం. (9) ప్రాతిపదిక హక్కులకు భంగం లేకుండా కట్టుదిట్టంచేయడం. ప్రభుత్వాధికారులైన వాళ్ళందరూ అమెరికాయొక్క భక్తివిశ్వాసాలుగల అమెరికనులై ఉండేటట్లు చేయడం. (10) ప్రతి అమెరికను పౌరుడును తినకు తన కుటుంబానికి మంచి భవిష్యత్తు పాధించగలననే ఆత్మస్థైర్యం కలిగి ఉండేటట్లు అలాంటాలు కల్పించడం.

గంజి కేంద్రాల నిర్వహణ

చేపంజేరి, ఆగస్టు 2: చిత్తూరుజిల్లా చేపంజేరి ఫిర్కాలో నేటికి మూరు కేంద్రాలుగా నడుపుతున్న గంజిపత్రాలను మరికొంతకాలం నడుపుటకు రాష్ట్ర ప్రభుత్వం గౌతమీ జీవకారుణ్య సంఘం వారు నిశ్చయించారు.

కమ్యూనిస్టు తేదీనా ప్రారంభించి యింతవరకు కొనసాగించిన ఈ గంజిపత్రాలను జూలై నెలాఖరుకి కట్టివేస్తామని అనుకొన్నాము. కాని యిచ్చటి పరిస్థితి చూడగా మొట్ట మొదట కురిసిన వర్షమేగాని తిరిగి ఒకబొట్టు వర్షం యీనాటవరకూ లేదు. మొదటి పర్యాయపంటల్లో గంటి, చోడిచేలు ఎండిపోతున్నవి. బావులలోగూడా నీళ్ళు సమృద్ధిగా లేవు. ఇదివరకుకంటె ఇప్పుడు గంజిపత్రములకు వచ్చేవారి సంఖ్య పెరిగిపోయినది. గంటి చోడిపంటలు చేతికివచ్చేవరకూ గంజిపత్రాలు నడుపు నిశ్చయించాము" అని స్వామి కారుణ్యానంద తెలుపుతున్నారు.

నక్కలదిన్నె గ్రామంలో భూదానం

ప్రొద్దుటూరు, ఆగస్టు 6: అనంతపురం శివారు నక్కలదిన్నె గ్రామంలో శ్రీయుతులు వి. ఎ. ఎస్. నాగిరెడ్డిగారు 50 సెంట్లు, యస్. చిన్ననాగిరెడ్డి 25 సెంట్లు, జి. వెంకటసుబ్బారెడ్డి 30 సెంట్లు, కె. చిన్న నరసారెడ్డి 25 సెంట్లు, యస్. కె. పి. సుబ్బారెడ్డి 20 సెంట్లు, ఎస్. పెద్ద నాగిరెడ్డి 10 సెంట్లు. యస్. రామిరెడ్డి 5 సెంట్లు, భూదానయజ్ఞ కార్యక్రమము సఫలం చేయు నుద్దేశ్యముతో, భూమిలేని బీదలకు దానంచేశారు. ప్రొద్దుటూరు తాలూకా గ్రామాభ్యుదయ ఆఫీసరు ఆర్. జి. నారాయణరాజుగారు వారికి కృతజ్ఞత తెలిపారు.

గాంధిజోస్యులు

మీ భవిష్యత్తుగురించి ప్రశ్న వ్రాయండి. జాతకరీతిగా సంక్షిప్తం రు 1. గ్రహదోష నివర్తి కార్యసిద్ధి గలదును. వి. పి 0-10-0 జాతకాయుశ్శాంతి, వయస్సు తెలుపవలెను పామర్రు అగ్రహారం తిరుత్తణి. P O

కుష్ఠు * బొల్లి

బొగ్గు రా మేహమర్మం, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర క్షేమము" గోపాలపురం, తూ. గోదావరి.

వివాదం లేని 11 జిల్లాలతో వెంటనే ఆంధ్రరాష్ట్రం నిర్మించాలి

గుంటూరుఅఖిలపక్షమహాసభవిజ్ఞప్తి తగాదావిషయాలను ప్రజానిర్ణయానికి వదలాలని సూచన

(స్వకీయ విలేఖరి)

గుంటూరు ఆగస్టు 6:

ఆంధ్రమహాసభవారి ఆధ్వర్యమున నిన్న నాయంకాలము హిందూకళాశాల గ్యాలరీహాలులో పట్టణ అఖిలపక్షసమావేశము సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు చేయవలసిన కృషి చర్చించుటకుగాను ఉన్నవ లక్ష్మీనారాయణపంతులు గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెసు కార్యదర్శి చింతయ్య, కమ్యూనిస్టు సభ్యులు డి. అప్పారావు, వావిలాల గోపాలకృష్ణయ్య, కమలపల్లి శ్రీకృష్ణ (కాపసభ్యులు) లీడేజ్ యూనియన్ ప్రతినిధులు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య, దేశాంజు కృష్ణశర్మ, యువజన సంఘ అధ్యక్షులు పోషి, విద్యార్థి సంఘ ప్రతినిధులు కె. వెంగయ్య, వై శ్రీరాములు, ఆంధ్రమహాసభ ప్రతినిధులు జి, వి. పున్నయ్య శాస్త్రి, మాడభూషి నరసింహాచార్యులు అక్కన ప్రగడ లక్ష్మీనారాయణ మండలపర్తి ఉపేంద్రశర్మగారులు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానంపై ఆంధ్రమహాసభ అధ్యక్షులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారు యీ సమావేశానికి హాజరయినారు. ప్రథమంలో పున్నయ్యశాస్త్రిగారు యీ సమావేశ అవసరాన్ని వివరించారు. అధ్యక్షులు లక్ష్మీనారాయణ పంతులుగారు ఆంధ్రరాష్ట్రోద్యమం మొదటి నుండీ మద్రాసు మన ఆంధ్ర భూభాగం మధ్యలో లేదు కాబట్టి మనకు ముఖ్య పట్టణంగా ప్రధాన కేంద్రంగా మద్రాసు మనకు అక్కరలేదు అనే అభిప్రాయంతోనే ప్రారంభమయిందన్నారు. "మన దురదృష్టమేమోగాని ఆంధ్రభూభాగంలోని ప్రధాన నగరాలన్నీ దేశమధ్యంగా లేక ఏదో ఒక మూలగానే వున్నవి. మద్రాసు ఒక మూల, బెంగుళూరు మరొక మూల, విశాఖపట్టణం వేరొక మూల, నికరాబాదు యింకొకమూల వున్నవి. చెన్నపట్టణం మనకొస్తే బాగుంటుందంటున్నారు కొందరు. నిజమేలోకులసొమ్ము మనకొస్తే బాగానేవుంటుంది. అయితే మనకు రాకటం ఎట్లా?" అన్నారు.

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఉద్యమచరిత్రను వివరించి, "ఇండియన్ రిపబ్లిక్" అంతర్భాగంగానే, ఇండియా, రాజ్యాంగచట్టమునకు అనుగుణంగానే మన ఆంధ్రరాష్ట్రము ఏర్పడవలసిన యున్నది. నెహ్రూను కాదని మనం రాష్ట్రం నిర్మించదలచుకుంటే మరో అయిదేండ్లు ఆగవచ్చే ఏర్పాటులలో నెహ్రూను పదచ్యుతిని చేసి మనం రాష్ట్రం నిర్మించుకోవటం ఒకమార్గం. అది ఎంతవరకు సాధ్యమో ఆలోచించుకోండి. లేక యీ సమయంలో నెహ్రూ పేర్కొన్న వివాద గ్రస్త ప్రాంతముల విషయంలో ఆంధ్రులంతా ఒక అభిప్రాయమునకువచ్చి ఆఅభిప్రాయానుసారం ఆంధ్రరాష్ట్రం నిర్మాణం చేయవలయునని నెహ్రూపై వొత్తిడి చేయడం రెండో మార్గం ఇది సాధ్యమే. దీని కొరకు ఆంధ్ర మహాసభ యిదివరలో ఏది తీర్మానించినప్పటికీ, యిప్పుడు తమ తీర్మానాలను యితరులపై రుద్దక అన్నిపక్షములవారు కలిసి చర్చించి చేయు నిర్ణయాలు అమలు జరుపుటకే కృషి చేయ దలచుకొన్నది. అందువల్ల మద్రాసులో సమావేశంజరిపాం. ప్రతి పట్టణంలో గ్రామంలో సమావేశం జరిపి ప్రజాభిప్రాయాన్ని సంఘటితపర్చాలిగాని నామాటే నెగ్గాలి, మద్రాసు లేని ఆంధ్రరాష్ట్రం మాకు వద్దనే వద్దు అని అనటం సబబు కాదు" అన్నారు.

శ్రీ దేశరాజు కృష్ణకర్మగారు ప్రసంగిస్తూ "మద్రాసు మనది కాదు. దాని భవిష్యత్తు ప్రజాభిప్రాయం, పెబిసైటు నిర్ణయం ద్వారా నిశ్చయింపబడాలి. ఏక భాషా పుత్రుల కొరకు ప్రత్యేక రాష్ట్రం ఎంత జన్మహక్కో ద్విభాషా బహుభాషా ప్రాంతాలు కూడా ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పడటం సమంజసం" అన్నారు.

శ్రీ మూడ భూషి నరసింహాచారిగారు, రాయలసీమ వైఖరి వివరిస్తూ, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రాతిపదికగా, రాయలసీమ జిల్లాలు మద్రాసు యూనివర్సిటీనుండి వేర్పడి ఆంధ్రయూనివర్సిటీలో చేరేటట్టు రాయలసీమప్రజలు శాసనసభ్యులు కృషి చేసి సాధిస్తే మనకు కృషి సుముఖం కాగలదన్నారు. మనం రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంచేసి సర్కారు జిల్లాలను హైదరాబాదు స్టేటులో కలపమంటే నెహ్రూకు సులభంగా అంగీకరిస్తాడేమో నన్నారు.

శ్రీ అక్కిన ప్రగడ లక్ష్మీనారాయణగారు ప్రసంగిస్తూ. ఆంధ్రరాష్ట్రి సమస్య రాజకీయ సమస్య, మద్రాసు నగరంపై హక్కు వదులుకోటానికి, మద్రాసు ప్రజలకు తప్పు మనకి హక్కువుంది అని ప్రశ్నించారు. అల్లాగా రాయలసీమ వారు కూడ ఆంధ్రరాష్ట్రంలో చేరమంటే వారిని బలవంత పెట్టే హక్కుకూడ మనకు లేదు అన్నారు అందువల్ల ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారం నెహ్రూ పేర్కొన్న వివాదప్రాంతాలను ప్రజాభిప్రాయ నిర్ణయానికి వదిలేసి సర్కార్ జిల్లాలను వంటనే రాష్ట్రంగా నిర్మించి రాయలసీమకు ఒక అయిదేళ్లో పదేళ్లో వ్యవధిలోపల ఆంధ్రరాష్ట్రములో చేరటమో, చేరకపోవటమో తేల్చుకుంటే అవకాశం వారికిస్తే బాగుంటుందన్నారు.

రాయలసీమ విద్యార్థి కె. వెంగయ్యగారు రాయలసీమ ప్రజలు ఆంధ్రరాష్ట్రానికి అనుకూలురే అనియు, ఆంధ్రరాష్ట్రం అక్కరలేదనే శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులు కాదనియు, ఆంధ్రరాష్ట్ర సమస్యమీద వారు రాజీనామా చేసి మరల ఎన్నికలలో గెలవమని సవాలు చేస్తున్నామని అన్నారు. రాయలసీమవారికి నాలుగు మంత్రిపదవులిచ్చి శ్రీరాజగోపాలాచారి గారు రాయలసీమ శాసనసభ్యుల ద్వారా సర్కారు జిల్లాలకు రాయలసీమ జిల్లాలను తగవులు పెట్టుటకు పూనుకున్నారన్నారు

జోషిగారు వాయకులు. ఏకార్యక్రమం నిర్ణయిస్తే ఆకార్యక్రమాలు అమలు జరుపుటకు యువజన సంఘాలు కృషి చేస్తవని హామీ యిచ్చారు.

శ్రీ వై. శ్రీరాములుగారు విద్యార్థి సంఘములు ఆంధ్రరాష్ట్ర సాధనవిషయంలో నిరంతర కృషి చేయుటకు సిద్ధంగా వున్నదని ప్రకటించారు.

నేమలపల్లి శ్రీకృష్ణగారు రాయలసీమవారు వెనుకబడి వున్నారు గనుక కొన్నిరక్షణలు, హామీలు కోరుతున్నారు గాని రాష్ట్రనిర్మాణానికి ప్రతికూలకారన్నారు. మద్రాసు విషయం ప్రజాభిప్రాయ నిర్ణయంద్వారాగాని, మధ్యవర్తి పరిష్కారం ద్వారాగాని నిర్ణయించుకోవచ్చు, మద్రాసు నగరం విషయమై మూర్ఖంగా తగవులాడ నవసరం లేదన్నారు.

జొన్నలగడ్డ రామలింగయ్యగారు, శాసనసభ్యులు, యింతవరకు రాష్ట్రనిర్మాణం జరుగనందుకు నిరసన సూచకంగా, మొదట, ఒక వారముక్రిందటి సమావేశాలను బహిష్కరించి, తరువాత కొంతికాలం నిరసన సూచకంగా తితిక్షత్యాగములు పుచ్చుకోకుండా చివరి ఆయుధంగా శాసనసభ్యత్వమునకు రాజీనామాచేసి మరల ఎన్నికల్లో ఆంధ్రరాష్ట్ర సమస్యమీద పోటచేయాలి అని సూచించారు.

అప్పారావుగారు కమ్యూనిస్టు పార్టీవారు తమపార్టీ అభిప్రాయాలు యీ సమావేశాలలో చొప్పించటం లేదని అఖిల పక్ష నిర్ణయాలను పాటిస్తామని వివరించి ప్రతిపట్టణంలోని ప్రజాభిప్రాయం ప్రతిపౌరుని సంతకం సేకరించటంద్వారా సేకరించి నెహ్రూకు పంపాలి అని సూచించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు శాసన సభలద్వారా తలపెట్టిన కృషిని వివరించారు.

తరువాత వివాద రహితమైన 11 జిల్లాలతోనూ బళ్లారి జిల్లాలో నికి తాలూకాలతోను ఆంధ్రరాష్ట్ర నిర్మాణం వెంటనే జరిపి మద్రాసు నగర భవితవ్యం ప్రజాభిప్రాయ నిర్ణయం ద్వారా నిర్ణయించవలయునని ఏకగ్రీవంగా తీర్మానించి యింతవ్యాయమైన ప్రజావాంఛను కేంద్రప్రభుత్వము వారు యిప్పటికి తృణీకరించివల్లయితే ఆంధ్రదేశములో ప్రమాదపరిస్థితులుపరిణమించగలవని యీ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వమును, రాష్ట్రప్రభుత్వమును హెచ్చరించారు.

పామర్రు సమీపంలో లారీ కారుల ఘర్షణ

డ్రైవరు మరణం: లారీకి తీవ్ర నష్టం

పామర్రు, ఆగస్టు 4: మొన్నరాత్రి 60 బస్తాల మినుములు వేసుకొని విజయవాడ వెడుతున్న లారీ, పామర్రు సమీపంలో ఒక చిన్న కారును ఢీకొన్నది. లారీకి చాలా నష్టంకల్గింది. డ్రైవరు లారీక్రింద పడిపోయినాడు బయటకు తీసిన కొన్ని నిముషాలకు మరణించాడు తీవ్రంగా గాయపడిన లారీ క్లీనరును బందరు ఆస్పత్రిలో చేర్చారు.

కాకినాడలో శిశు సంరక్షణాలయం

మున్సిపల్ ఛైర్మన్‌గారిచే ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 4. శ్రీములకుట్ల మహాలక్ష్మమ్మ ఎండోమెంటు నిధినుండి పసిబిడ్డల సంరక్షణార్థమై కాకినాడ జగన్నాథపురం మార్కెటు వద్ద నిర్మించబడిన "ఆనంద విహార్" శిశువనుపు కాకినాడ మ్యునిసిపలు చైర్మన్ డా॥ యింటు సీతాపతిరావుగారిచే నిన్నటిరోజున ప్రారంభోత్సవము జరుపబడెను. శ్రీ కోళ్ల సీతారామయ్య నాయుడుగారు పథకపు అధ్యక్షతన వహించారు. శ్రీదర్భా శివరామదాస్, మండలిక సత్యనారాయణ, కొంబి రాఘవాచార్యులు, నట్ల నారాయణస్వామిగార్లు మరికొందరు మ్యునిసిపలు కౌన్సిలర్లు యీ శిశు సంరక్షణాలయము గురించి మాట్లాడారు వినోద ప్రదర్శనంతో కార్యక్రమము ముగిసింది.

భట్లపాలెం తాటి చెట్టుపై అజ్ఞాత శవం

అమలాపురం పోలీసుల దర్యాప్తు

అమలాపురం, ఆగస్టు 4: భట్లపాలెంగ్రామంలో ఒకతాటిచెట్టుమీద సుమారు తెలియని 25 యేండ్ల యువకుని అజ్ఞాతశవం వ్రేలాడుతుండగాకనుగొనబడింది. శవం క్రుళ్ళిపోయే స్థితిలో ఉన్నది. గత 31 వ తేదీ సివిల్ సర్జన్ డా॥ కె. వి. రమణయ్యగారు శవపరీక్ష జరిపారు

స్థానిక పోలీసులు, సర్కిల్ ఇన్‌స్పెక్టరుబాపనయ్యగారి నాయకత్వాన వెళ్ళి ఆశవాన్ని పరీక్ష నిమిత్తం సివిల్ సర్జన్‌గారికడకు తెచ్చారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శవపరీక్ష జరిగేటప్పుడు హాజరుగా ఉన్నారు. పోలీసు దర్యాప్తు జరుగుతుంది. (స్వ. వి.)

గుండుగొలనుబియ్యం మిల్లు లైసెన్సు రద్దు

ఏలూరు, ఆగస్టు 5: ఏలూరుకు సమీపంలో వున్న గుండుగొలను గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ రైసు మిల్లు (ఉమ్మా కాశీవిశ్వనాథంగారి మిల్లు అని పేరొందినది) లైసెన్సును, ఆ మిల్లు ప్రస్తుత అద్దెదారైన శ్రీ వీరమాచనేని నాగభూషణం గారి ధాన్యసేకరణ లైసెన్సులు వగైరాలను, రద్దు చేస్తూ ప్రభుత్వం వారు తీర్పు జారీ చేశారు. యీ మిల్లు వ్యాపారంపైన వచ్చిన చీకటి బజారు వ్యాపార ఆరోపణలే ఈ చర్యకు కారణం అని తెలుస్తోంది. మిల్లులో వున్న అధికమైన ధాన్యపు నిలవలను యితర ధాన్యసేకరణ ఏజంట్లకు అప్పగింపవలసిందిగా కూడా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఏలూరు కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుని రాజీనామా

గత శనివారం జరిగిన కోఆపరేటివు సెంట్రలు బ్యాంకు డైరెక్టర్ల సమావేశంలో, బ్యాంకు అధ్యక్షులు శ్రీ మొట్టపర్తి సీతారామాంజనేయులు గారు తమ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన రాజీనామా అంగీకరింపబడింది. ఈ సందర్భంలో కొలది దినముల క్రిందట బ్యాంకు డైరెక్టర్లు 14 గురిలో 12 మంది, బ్యాంకు పరిపాలనావసరముల దృష్ట్యా, అధ్యక్షుని రాజీనామా యివ్వవలసిందని కోరుతూ ఒక రిక్విజిషను రాష్ట్రాధికారులనూ; బ్యాంకు డైరెక్టర్ల పోర్టుకూ పంపియుండిరి.

పాఠశాలలో తెలుగు తరగతులకు స్వస్తి

హిందూయూనియన్ కమిటీ స్కూళ్ల తలిదండ్రుల సంఘ తీర్మానం

మదరాసు, ఆగస్టు 5: హిందూయూనియన్ కమిటీ స్కూళ్లలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఎదుకలేకుండా తెలుగు తరగతులను తొలగించివందుకు పాఠశాల నిర్వాహకుల చర్యను తీవ్రంగా ఖండించుచూ పై పాఠశాలయందు అర్థశాస్త్రబోధనైక మిగుల ప్రాముఖ్యముగ వుండిన తెలుగు బోధించుటకు వుత్తర్వు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ ఈనెల 8 వ తేదీన జరిగిన హిందూ యూనియన్ కమిటీ స్కూలు విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ ఎనిమిదవ వార్షికోత్సవములో తీర్మానించారు

ఎస్. ఎస్. యల్. సి విద్యార్థులకు కూడ గవర్నమెంటు కళాశాల విద్యార్థులకు ఇస్తున్నట్లు పుస్తకములకు బదులు పర్సీపికేట్లను ఇచ్చిన ఉపయోగకరంగ వుంటుందని సూచిస్తూ మరొక తీర్మానంచేశారు.

విద్యార్థులకు సెలవుదినములనూ, ఇతర రుసుములను తగ్గించి, బీదవిద్యార్థులకు విద్యార్థి వేతనాలను ఎక్కువగ ఇవ్వాలనీ పాఠశాల పక్రమ నిర్వహణకు ప్రభుత్వం తగు వుత్తర్వులు ఇవ్వాలని కోరుతూ కూడ తీర్మానాలు చేశారు.

శ్రీ వి. కె. వేణుగోపాల్‌ను అధ్యక్షుడుగను శ్రీ టి. కె. వేణుగోపాల్‌ను ఉపాధ్యక్షుడుగను శ్రీ కె. లోకయన్‌ను కార్యదర్శిగను శ్రీ ఎస్. రత్నవేలు మొదలియారు ను కోశాధిపతిగను తిరుగ ఎన్నుకున్నారు.

భూమిశిస్తుపై సర్చార్జీ ప్రతిఘటనకు కృషిక్ పార్టీ నిర్ణయం

అభివృద్ధిపన్ను విషయమై ప్రభుత్వానికి సలహా: విజయవాడ సమావేశంలో కార్యవర్గతీర్మానాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 4. ఆంధ్రకృషికార్‌లోక్ పార్టీ కార్యవర్గ సమావేశము ఆచార్య యన్. జి. రంగా గారి అధ్యక్షతన జరిగినది. శ్రీ జి. హనుమంతరావుగారిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

డా॥ పట్టాభిసీతారామయ్యగారు తమ సభ్యత్వానికి రాజీనామా చేయగా 'లాన్సిలు ఆఫ్ స్టేట్సు' లో ఏర్పడు ఖాళీకి పార్టీ తరఫున శ్రీ యన్. వి. నాయుడుగారిని అభ్యర్థిగా నిర్ణయించారు.

పార్వతీపురం అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అభ్యర్థిని నిర్ణయించుటకు శ్రీయుతులు గౌతు లచ్చన్న, వి. వి. రమణ, గొర్లి సూర్యనారాయణగార్లతో ఒక ఉప సంఘాన్ని నియమించారు.

రాయలసీమ కరువు నివారణ విధిగాను వసూలు చేయు బడిన రూ 7,000 గుంటూరు, కర్నూలు, అనంతపురం, నెల్లూరు, కడప, అనంతపురం జిల్లాలలో శ్రీమతి భారతీదేవి రంగాగారితో సంప్రతించి నూతులు త్రవ్వుటకు వినియోగించుటకు నిర్ణయింపబడింది.

భూమిశిస్తు సర్ ఛార్జీ బిల్లును ఉపసంహరించుకోవలసినదిగా మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ, కృషిక్‌లోక్ పార్టీ తరఫున శాసనసభ్యులు ఈ బిల్లును శాసనసభలలో ప్రతిఘటించాలని అదేశిస్తూ తీర్మానించారు.

ఇరిగేషన్ విషయంలో అభివృద్ధి కాని ప్రాంతాలలో అభివృద్ధి పనులకు డబ్బును కేటాయించే సమయంలో, ఆయా ప్రాంతాలలోని జలాధారాల మరమ్మత్తులకు, అభివృద్ధికి, భూమిరక్షణకు, మురుగునీటి పారుదల ఏర్పాట్లకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలని అంతేకాక అభివృద్ధియైన ప్రాంతాలకు, కాని ప్రాంతాలకు అభివృద్ధి పన్ను సమానంగా విధించడం అన్యాయము అని భావిస్తూ, అభివృద్ధికాని ప్రాంతాలలో తలపెట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు అయ్యే ఖర్చులో 25% మించి పన్ను వేయరాదని, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కనుక అనంతరంగాని యీపన్ను విధించరాదని, ప్రభుత్వ బిల్లులో సూచించిన విధంగా 1943 తర్వాత మొదలు పెట్టబడి పూర్తిచేయబడిన అభివృద్ధి కార్యక్రమాలకు యీ పన్నును వర్తింపజేయ కూడదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

ఎన్నికలు జరుగక ముందే పంచాయితీ చట్టాన్ని సవరించాలని ముఖ్యంగా పన్నులు విధింపు విషయంలో పంచాయితీల అధికారాలు పంచాయితీ బోర్డు అధ్యక్షుల అధికారాలు సవరించుతూ, పంచాయితీ బోర్డులకు యిచ్చిన సివిల్, క్రిమినలు అధికారాలనుమరొక ఉద్యోగికి మార్చాలనీ, జిల్లా బోర్డుల రాష్ట్ర ప్రభుత్వములకు పంచాయితీ బోర్డుల సంబంధాలను సమీక్షించాలనీ కోరారు.

నాలుగైదు మైళ్ల దూరంలో గల గ్రామాలలో చుట్టూను కొనుగా నిర్ణయించి ఆడోనుకు ఒక అగ్నిమాపక దళాన్ని ఏర్పాటు చేయాలనీ, దీనిని ఏర్పాటుచేయుటకయ్యే ఖర్చు లో ముప్పాతిక వంతు యీఖర్చులోని పంచాయితీ బోర్డులు భరించాలనీ, మిగతాది ప్రభుత్వము యివ్వాలనీ, రికరింగ్ (సాలీనా) ఖర్చులో అగ్నిమాపకదళానికి కావలసిన అత్యల్పమగు సిబ్బందికి అయ్యే ఖర్చును జిల్లాలోని పంచాయితీలు భరించవలెనని గ్రామాలలో గ్రామస్థుల స్వచ్ఛంద దళాలను ఏర్పాటుచేసి, అవసరమైనప్పుడు వారికి ప్రోత్సాహకరంగా ఉండే ఎలవెన్సు యిచ్చినచో రికరింగ్ ఖర్చు తగ్గిపోగలదని యిందుకు వలసిన సహాయాన్ని దయతలచి దిగా ప్రభుత్వాన్ని కోరారు.

లండన్‌లో కొత్త సోవియట్ రాయబారి గ్రోమికో

లండన్, ఆగస్టు 5: లండన్‌లోనూ తన సోవియట్ రాయబారి ఆండ్రీ గ్రోమికో గురువారంనాడు ఎలిజబెత్ రాణికి అనవాలు పత్రాలు సమర్పిస్తారు. కేవు అధికారరీత్యా ఆయన బ్రిటిష్ విదేశాంగకార్యదర్శి ఆంథోనీ ఈడెన్‌ను కలిసికొని మాట్లాడతారు.

కార్ల్ మార్క్స్ అవశేషాలను హైగేట్ స్మశానం నుంచి తూర్పు జర్మనీకి మార్చాలని ఆయన బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరుతాడని తెలుస్తున్నది. లండనులో ఆయన మొదట చేసే పనులలో యిది ఒకటిగా వుంటుంది.

భారత ప్రజలకు ఇరాన్‌రాజు శుభాకాంక్షలు

టెహరాన్, ఆగస్టు 4: ఇరాన్‌రాజు షేకు భారత ప్రజలకు తన శుభాకాంక్షలను అందజేశారు. పర్షియా రాజుగారు తన అనవాలు పత్రాలను సమర్పించిన భారత రాయబారి డా॥ తారాచంద్ ద్వారా ఆయన ఈ శుభాకాంక్షలను అందజేశారు. ఇండియా చైనాలలో అవలంబిస్తున్న భూసంస్కరణ విధానాన్ని పర్షియాలో అవలంబించాల్సిందని ప్రధాని అల్లుడు సెనేటర్ మాటిన్‌దఫ్తరీ షేకు సెనేటు సభ్యులను కోరాడు. ప్రజలకు పంచడానికి తనభూమిలో 1000 15 వంతులు యిస్తానని ఆయన అన్నాడు.

క్రీడారంగం:

ఇండియా వార్ ఎక్ షైర్ క్రికెట్ మాచ్

వర్షంవల్ల ఆట ఆపుదల

బర్మింగ్‌హాం, ఆగస్టు 6. ఇండియా వార్విక్ షైర్ల క్రికెట్ మాచ్ నేడిక్కడ ప్రారంభమైంది. ఇండియా టాస్ గెల్చి, బాటింగ్ ప్రారంభించి 2 వికెట్లకు 60 పరుగులు చేసి వరికి వర్షం ప్రారంభమై ఆట ఆగిపోయింది. ఇండియా తరఫున సేన్, గయ క్వాడ్ బాటింగ్ మొదలు పెట్టారు. వార్విక్ షైర్ తరఫున డాలరీ, కార్డ్ వరే బౌలింగ్ ప్రారంభించారు. గయ క్వాడ్ 6 పరుగులు చేసి అవుటయాడు తర్వాత అధికారి పోర్టరు ను 60 కి తీసుకువెళ్లారు. ఆఫ్ తి లో సేన్ పిన్స్ బంతివల్ల అవుటయాడు. హజారేవచ్చి ఒక బంతిని కొట్టడంతో టేబాలు యొక్కవై ఆట నిలిచిపోయింది.

కడప క్రికెట్ మాచ్

కడప, ఆగస్టు 4: స్థానిక కాలేజి టీము కూ, పోస్టల్ టీము కూ నిన్న క్రికెట్ మాచ్ జరిగింది. 25 పరుగులు యొక్కువచేసి కాలేజి టీము గెలిచింది.

స్కోరు: కాలేజి టీము 98 (రామన్న 15, గోపాలాచారి 31) పోస్టల్ టీము 78 (వెంకటేశ్వర్లు 26, భీమరాజ్ 13)

ఒలింపిక్ పోటీలలో ప్రథమ స్థానం

రష్యాకుకూడా లభించిందని రోమనాఫ్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 6: ఒలింపిక్ పోటీలలో ప్రథమస్థానం అమెరికా రష్యాలకు సమంగా లభించిందనీ తుది లెక్కింపులు రెండు దేశాలకూ 494 పాయింట్ల చొప్పునే వచ్చాయనీ, సోవియట్ ఒలింపిక్ జట్టు నాయకుడు నికోలియా రోమనాఫ్ నేడు ఒక ప్రకటన చేశాడు. హంగరీకి 8-వ స్థానం వచ్చిందని కూడా ఆయన అన్నాడు.

ఇంతవరకూ ఈ పోటీలలో సోవియట్ జే అగ్రస్థానం అని రష్యన్ పత్రికలు ప్రకటిస్తూ వచ్చాయి. ఇవ్వాళ అన్ని పత్రికలూ రోమనాఫ్ ప్రకటనను ప్రముఖంగా ప్రకటించాయి.

పోటీలు చాలా గొప్పగా జరిగాయి. రష్యా పాల్గొనడానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వబడ్డది. సోవియట్ ఆటగాళ్ళు చాలా చాకచక్యం చూపారు. అయితే ఫుట్‌బాల్, సైకిల్, ఈత, వాటర్ పోలో పోటీలలో తమ పూర్వస్థానాన్ని పూర్తిగా చూపలేదు. కొందరు రష్యాలో సోవియట్ ఆటగాళ్ళకూ కొన్ని ఇతర దేశాలవాళ్లకూ కావాలని అన్యాయం చేసినమాట నిజం అని రోమనాఫ్ అన్నాడు.

ఇండియా టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్

మద్రాసు, ఆగస్టు 6: ఇండియా టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్‌వారు మధ్యప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్‌కు అఫిలియేషను మంజూరు చేశారు.

స్వదేశం వెళ్ళటానికి రుమేనియా ఆటగాని వైముఖ్యం

హెల్సింకి, ఆగస్టు 6: ఒలింపిక్ పోటీలలో పాల్గొనటానికి రుమేనియా నుంచివచ్చిన జట్టులోని ఒక ఆటగాడు రాజకీయ కారణాలవల్ల స్వదేశం తిరిగి వెళ్ళలేదు. ఇతడు ఇతరదేశాలలో తలదాచుకోగోరి ఇతరుల సహాయం కోరాడు. ఇతనిని ఏదోవిధంగా తీసుకు పోవటానికి తోటివారు ప్రయత్నించారు కాని తనజట్టు టీము బయలుదేరటానికి ఒక గంటముందు ఇతడు వారికి కనిపించకుండా తప్పించుకుని పోయాడు.

రేడియో

శనివారం ఆగస్టు 8 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) బరె 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 1 మద్రాసు (బి) బరె 1-80 మద్రాసు (ఎ) బరె 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 4 పనితనాలు.

సా॥ 5-30 సూరల పత్యనారాయణ (గాత్రం) 5-50 అంబికాల పత్యనారాయణ మూర్తి (వయొలిన్) 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం 6-28 శ్రోతల ఉత్తరాలు 6-30 గ్రామస్థుల కార్

టెండరు నోటీసు

కాకినాడ సంతాయితీ: కాకినాడలోని R. C. పైపులు సప్లయి చేయుటకు సంతాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి తేది 18—8—1952 నాడు సాయంత్రం 5 గంటల వరకు టెండర్లు అందజేయబడును. ఇతర వివరములు సంతాయితీ ఆఫీసులో తెలుసుకొనగలము.

(సం) ఎ. సాంబశివరావు,
సంతాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
సంతాయితీ ఆఫీసు,
4-8-1952. కాకినాడ.

టెండరు నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

3½% యిమిటేషన్ గవర్నమెంట్ సెక్యూరిటీ, మరియు సర్టిఫికెట్ ఆఫ్ ఆబ్లిగేషన్ 17/18% A 1203 సప్లయి చేయుటకు ఏలూరు మునిసిపాలిటీ ప్రచురించిన ఫారములో వున్నట్లు టెండర్లు 18—8—1952 తేదీవరకు కాళులు చేసికొనుచు, టెండర్లు విధ్వంసించిన ఫారములో వున్నట్లు టెండర్లు 18—8—1952 తేదీవరకు కాళులు చేసికొనుచు, టెండర్లు 1-1 గం. 1/- బంగుకు మునిసిపల్ ఖజానాలో జమ్మించి పొందవచ్చును. ప్రతి టెండరు వెంట బయానా మొత్తము రు. 225/-లు చెల్లించవలెను.

మహమ్మద్ మెహదీ హుసేన్,
కమిషనరు.

ప్రకటన

త్రిపురం జిల్లా పులిగుండ తాలూకా లింగాలపల్లి గ్రామములో స్థాపితమై ప్రస్తుతము లిక్విడేషన్‌లో నున్న లింగాలపల్లి కో-ఆపరేటివ్ స్టోర్సులో సర్టిఫికేట్ స్టోర్సు అధిక నిలువ మొత్తము యున్నందున సదరు స్టోర్సుకు సంబంధించి తమకు స్టోర్సు పల్లె రావలసిన మొత్తము ఏవైనా యున్నయెడల ఈ ప్రచురణ తేదీ లగాయతూ 15 దినములలోగా మాకు తగు తిప్పులు నిదర్శనములతో తెలియ జేయనియెడల మా వారసులు ఏ విధమైన బాకీయన్నూ లేదని నిర్ణయించబడు పని యిందుమూలముగా ప్రకటించబడుచున్నది.

(సం) ఎ. నారాయణమూర్తి,
లిక్విడేటర్ & కో-ఆపరేటివ్,
సర్ రిజిస్ట్రారు,
2-8-1952. త్రిపురం.

దక్షిణ రైల్వే

బెంగుళూరు కన్‌టోన్మెంటు బెంగుళూరు సిటీలలో ఇండ్లకు సరుకుల డెలివరీ, సర్వీసులు.

రోడ్డు రవాణాలో అనుభవ

గల, అందుకు అవసరమైన పొదుపు సంపత్తి గలిగియున్న వ్యాపార సంస్థలనుండి మీకు సర్వీసులు నిర్వహించుటకు, టెండర్లు కోరబడుచున్నవి :—

(1) బెంగుళూరు కంటోన్మెంటు స్టేషనుకు చేరిన పార్సెల్సు, గుడ్సు ఇండ్లవద్ద డెలివరీ చేయుట.

(2) బెంగుళూరు సిటీ స్టేషనుకు చేరిన పార్సెల్సు ఇండ్లవద్ద డెలివరీ చేయుట.

3. బుకింగు చేయబడిన కంట్రాక్టరు తెలియజేయబడిన వారము దినములలో సర్వీసులను ప్రారంభించి పని చేయుటకు సిద్ధపడి వుండవలెను.

4. నిర్వహింపవలసిన సర్వీసుల పూర్తి వివరములు, నిర్వర్తింపవలసిన పొదుపు సరకులు, దరఖాస్తు ఫారము వెల 1-8 రు. రు/- లకు తపాలు వ (ఈ సొమ్ము వాపసు చేయబడదు) నెల్లించి దిగువ పంపకము దారునవద్దనుండి పొందవచ్చును. దిపాజిట్టు క్రింద రు. 500/-లు ఈ రైల్వే పే-మాస్టరు అండ్ కాషియరుకు చెల్లించి సదరు రశీదున్ను, దరఖాస్తు ఫారములో జత పరిచి యందు ఫారములో కాబడిన మన్ను చెల్లు బడి పర్సెంటేజ్‌ను టెండరులో కలిపి పంపవలెను.

4. పశ్చిమ రైల్వే జనరల్ మేనేజరు గారిచే కంట్రాక్టరు కాంట్రాక్టు చేయబడును. వారి నిర్ణయము అంతిమమైనదిగా వుండును. ఎట్టి కారణములను తెలుపకనే ఏ టెండరునైనను నిరాకరించుటకు రైల్వేవారికి అధికారము కలదు.

5. గెలుపొందని టెండరు దార్లు దిపాజిట్టు వాపసు చేయబడును. గెలుపొందిన టెండరుదారు యొక్క దిపాజిట్టు కంట్రాక్టు పత్రమునుగా నిర్వహించుటకు అరేడు వ్రాసి యివ్వకలసిన అగ్రిమెంటు కాంట్రాక్టు దిపాజిట్టు భాగముగా వుంచుకొనబడును.

6. టెండర్లు నీలు చేసిన కవర్లలో తపాలలెను. టెండరుమీద "బెంగుళూరు కంటోన్మెంటు, బెంగుళూరు సిటీలలో స్ట్రీట్ డెలివరీ సర్వీసులకు టెండరు" అని వ్రాసి 10-9-52 నాడు సా॥ 4 గంటల లోగా దిగువ సంతకముదారునకు చేరులాగున పంపవలెను. ఈ తేదీ తరువాతి చేరు టెండరున్ను, దిపాజిట్టు రశీదు, రాబడి పన్ను చెల్లు బడి పర్సెంటేజ్ జతపరిచి పంపని టెండర్లున్ను, విచారింపబడవు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
4-8-52 మద్రాసు-8.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, Madras.

డెల్టా ప్రాంతాలలో బియ్యం కరవు

బందరు

బందరు, ఆగస్టు 6: రెండు మర్లబియ్యం బస్తా నిన్న 49 రూ॥ కైంది నేడు బస్తా 82 రూ॥ లు అమ్ముకున్నారు. ఇంకా ధర పెరిగే సూచన కన్పిస్తోంది. ఆహార ఇన్స్పెక్టరు ఇచ్చిన పరిశీలనాదాన నిన్న చౌక డిపోలకు బియ్యం సప్లయి చేయడానికి మిల్లు యజమానులు నిరాకరించారు. ఫలితంగా అనేక చౌకడిపోలు మూసి వేయబడినవి.

ప్రజలు మార్కెటులో హెచ్చు ధరపెట్టి బియ్యం కొనుక్కోవలసి వచ్చింది. చౌకడిపోల వద్దకులు కలెక్టరుకు తెలియచ్చిన తరువాత పాయం త్రానికి బియ్యం సప్లయి చేయబడినది.

ఈ ప్రాంతాలనుంచి బియ్యం ఎగుమతులు నిరాఘాటంగా సాగుతున్నవి. చౌకడిపోలు ఎక్కువచేసి, అన్నిడిపోలకు కావలసినన్ని బియ్యం సప్లయి చేయకపోతే పరిస్థితి క్లిష్టం గా పరిణమించవచ్చు.

నెల్లూరు

ఇక్కడ బియ్యం దొరకడం చాలా కష్టంగా ఉన్నది. వడ్లు పుట్టి 450 రు లు అమ్ముకున్నారు. బియ్యం పెల్లూరు లేదు 0-12-0 0-14-0 బజారులో అమ్ముకున్నారు. ఫలితంగా చౌక డిపోలలో జనసమ్మర్దం ఎక్కువైంది. కావలసినంతగా బియ్యం సప్లయి కావడం లేదని చౌకడిపోలవారు ఫిర్యాదు చేస్తున్నారు. కావలసినంతగా బియ్యం సరఫరా చేస్తామని కలెక్టరుగారు హామీ యిచ్చారు.

ప్రస్తుతం 3 మిల్లు టన్నులు (మిల్లరోజులకు పరిమితం) మాత్రమే నిల్వ ఉన్నదని, 15 రోజుల్లోగా కాకినాడ నూడ్లనుంచి 8 మిల్లు టన్నులు దిగుమతి అవుతుందని, కలెక్టరుగారు మూడిలేఖరికి చెప్పారు.

అవసరతకన పనులు చేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని చౌకడిపోల వర్తకులకు అధికారులు హెచ్చరిక చేశారు. బియ్యం దొరకడం మరీ కష్టమైతే తప్ప కొన్నారులో చౌకడిపో తెరవడం సాధ్యం గాదని కలెక్టరు గారన్నారు. కనపడంట గూడా చేరి కచ్చేట్లు కన్పించడంలేదు. 10 మిల్ల యజమాన్ల డెప్టాభూమిలో పైరు బావులు లేకందున ఎండిపోతున్నవి. ఇంకా 16 రోజుల పాటు ఇలాగే వర్షంలేకపోతే పరిస్థితి మరీ దారుణంగా తయారౌతుంది. అలాంటి పరిస్థితే వస్తే, పెల్లూరు రిజర్వాయరు నుంచి పర్వేపల్లి చెరువుకు నీళ్లు సరఫరాచేయాల్సిందిగా ఉత్తర్వు చేస్తామని కలెక్టరుగారు చెప్పారు.

పెనుగొండ ఫిర్కా ఐక్య ఆహారకమిటీ

8 వ తేదీ ఆదివారం పెనుగొండ ఫిర్కాలో వి-24 గ్రామములనుంచి సుమారు 8000 మంది పెనుగొండలో సమావేశమై చౌక ధాన్యం డిపోలు తెరవాలి, బియ్యంధరలు తగ్గించాలి అని వినాదములు చేసుకుంటూ పట్టణమంతా ఊరేగింపు జరిపారు. పిరంగరు రివిన్యూ యివ్వెక్టరుగార్కి ప్రతి గ్రామంలోను చౌకధాన్యం దుకాణములు తెరిపించవలసినదిగా ఒక మహజరు సమర్పించారు 6 వ తేదీ జిల్లా కలెక్టరుగార్ని స్వయముగా కలుసుకొని పరిస్థితులను వివరీకరించుటకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ క్రింది వారితో పెనుగొండ ఫిర్కా ఐక్య ఆహారకమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీకి అధ్యక్షులు వత్తి వేమారెడ్డిగారు (చేకూరు) చేకల సూర్యనారాయణగారు (పెనుగొండ) కార్యదర్శి; వారి రెడ్డిగారు కోశాధికారి యిచ్చుట ధాన్యంధర యిప్పుడు 82 రూ॥లు అయినా ఫలరూపమ్మడం లేదు: యింకా పెరుగుతుందని పనుకు చిగపట్టుకు కూర్చున్నారు.

మంగళగిరి

ఇచ్చట రూ॥ పాయకు 12 గిద్దలు బియ్యం పబ్లికు సూర్కెటులో అమ్ముచున్నారు. కావల్సిం, బస్తా రు. 80/- పడుచున్నవి. యీ జిల్లాకుంచి విపరీతముగా బియ్యం రాయలసీమకు ఎగుమతి అవుచున్నందు వలన సూర్యోదయపంటజిల్లాలు అరవవారికి కలిపి. ఆంధ్రులకు అన్యాయము చేసినవారవి గ్రూపులు పక్షపాతముగా చేయబడిన పని పలువురు విమర్శించుచున్నారు.

తెనాలి

తెనాలితాలూకా అధికారిపోర్టు కమిటీవారు యిటీవల తాలూకా ఆఫీసులో శ్రీ ఆర్. రామానుజయ్య (తహశీల్దారు) గారి అధ్యక్షతను సమావేశమై ప్రస్తుత ఆహారధాన్యాల ధరలు వాటి సప్లయిలను గురించి చర్చించి ఈ క్రింది తీర్మానం చేశారు (తీర్మానం) ప్రస్తుతం కంట్రోళ్ళు రద్దు చేసిన తర్వాతి ధాన్యం బియ్యం మార్కెట్‌లో విరివిగా ధాన్యం దొరుకుతుంది గాని, ధరలు మాత్రం ఇదివరకున్నా పెరిగిపోయినవి. ధరలు సామాన్యజనానికి అందుబాటులో వుండేటట్లు ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవాలి. ఇంకా పెద్దైతులవద్ద నున్న అదనపు ధాన్యాన్ని సరసమైన ధరలకు తీసుకోవటానికి యేర్పాటు చేయాలి రైతులకు కావలసిన ఎరువులు సరిగా లభించేటట్లు కావాపకటెన్ స్టోర్సుల ద్వారాగాని రిజిస్టర్డు సంస్థలద్వారాగాని అందజేయాలని వ్యవసాయపు అప్పులు అవసరమైన పేదప్రజలకు అందటంలేదని, సరిగా అందేటట్లు చేయటానికి అగ్రికల్చరల్ ఆఫీసర్లు గ్రామాలకు పోయేముందు అందరికీ తెలిసేటట్లు ప్రకటన జరగాలి" అని తీర్మానించారు.

తిరుపతి

ఇటీవల మద్రాసు పడి 0-15-0, 1-0-0 అమ్మిన బియ్యం యిప్పుడు పడి 1-4-0 అమ్ముకున్నారు తగు చర్య తీసుకోకపోతే ధర యింకా పెరుగుతుందని ప్రజలు భయపడుతున్నారు.

రాజమండ్రి

కంట్రోలు ఎత్తివేసినాటికి సుంచం 1 కి రు 2 అమ్మే బియ్యము, ఇప్పుడు సుంచము రు 2-8-0 మార్కెటులో బహిరంగముగా అమ్ముకున్నారు. చౌక బియ్యపు డిపోలు కొన్ని ప్రభుత్వము వారు యేర్పాటు చేశారని తెలుస్తున్నది కాని యింతవరకూ అమ్మకం ప్రారంభించలేదు. యీ డిపోలలో ఎర్ర బియ్యము అమ్ముతారని తెలుస్తున్నది.

బియ్యపుధర విపరీతముగా పెరుగుటవల్ల కార్మికులు కొనుక్కోలేని దుస్థితిలో పడిపోతున్నారనీ, చౌకబియ్యపు డిపోలు వెంటనే తెరిపించి అమ్మకం ప్రారంభించాలనీ, వివాదములు చేస్తూ పట్టణ కార్మికులు 8 వ తేదీ ఉదయం ఊరేగింపుతో సబ్‌కలెక్టరు గారివద్దకు వెళ్లారు ఊరేగింపు వాయకులు శ్రీ ఎ.వి.రమణయ్య శ్రీ దుంగల అప్పల స్వామి శ్రీ పెదిరెడ్లి మల్యాలు గార్లు సబ్‌కలెక్టరుగారి యింటిలోనికి చెల్లి వారితో పైవిషయములు విన్నవించగా వారు పావధానముగావిని, చౌకబియ్యపు డిపోలు వారము రోజులలో బియ్యం అమ్మకం ప్రారంభిస్తామనీ- యీ ధరల హెచ్చు ఎక్కువరోజులపాటుండదనీ ప్రభుత్వము తగు చర్య తీసుకుంటుందనీ శ్రీ బాలసుబ్రహ్మణ్యం ఐ. ఎ. యస్. గారు సమాధాన మిచ్చినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

దక్షిణ కొరియా అధ్యక్ష ఎన్నిక

సింగ్మన్ రీ తిరిగి గెలిచే అవకాశం

పూసాన్, ఆగస్టు 8: దక్షిణ కొరియా అధ్యక్షు ఎన్నికలో సింగ్మన్ రీ తిరిగి ఎన్నికలయ్యే అవకాశం కనిపిస్తోంది. పూసాన్‌లో ఆయనకు ప్రత్యర్థి తోబారిగ్ కంటే కొంతమే ఎక్కువ ఓట్లు వచ్చాయి. రాజధాని అయిన సియోల్ నుంచి వచ్చిన వార్తలను బట్టి మొత్తం లెక్కపెట్టేసరికి ఆయనకు పెద్దమెజారిటీ వస్తుందని తెలుస్తోంది. పూర్తి లెక్కలు రేపు ప్రొద్దుటే తేలగలవని తెలియదు.

ఉపాధ్యక్ష ఎన్నికలో పూర్వపు హోం మంత్రి లీ బమ్ సోను బలపరచడం రీ విరమించుకొన్నాడు. డెమొక్రాటిక్ పేమవలిస్టు పార్టీ అభ్యర్థి చోప్యాంగ్ కే ఎక్కువ ఓట్లు వచ్చినట్లు తెలుస్తోంది.

పాన్‌ముంజాన్ సభాస్థలిలో అమెరికా విమానాల దాడి

పాన్‌ముంజాం సభాస్థలిలో పోమువారంవాడు అమెరికా విమానాలు దాడిచేసినవని కొరియా, చైనా రేడియో ఉద్యోగి అమెరికా రైజాన్ ఉద్యోగికి అధికారిక తెలిపాయట. ఈ విషయాన్ని న్యూచైనా వార్తా సంస్థ ప్రచారంచేసింది.

కొరియా యుద్ధ విరమణ

ముసాయిదా ఒప్పందానికి ఉభయపక్షాంగీకారం

లండను, ఆగస్టు 8 కొరియా యుద్ధ విరమణ చరతుల గూర్చిన వ్యవహార కార్యక్రమమును కూలించడానికి ఒడంబడిక ముసాయిదా విషయములో ఉభయపక్షముల ఆఫీసర్లున్నూ ఒక అంగీకారమునకు వచ్చినట్లు కొరియా నిస్సైనాలోని వార్తాసంస్థ రేడియో వార్తను ప్రకటించింది. ఈ ముసాయిదా కొరియా భాషలో ఇంగ్లీషుభాషలో చైనాభాషలో వ్రాయబడింది. ఈ మూడు ముసాయిదాలు సరిగ్గా ఒక విధంగా ఉన్నవా లేదా అని నిర్ధారించడానికే పరిశీలింపబడి సుకూలుగా చేయబడగలవు యుద్ధ ఖైదీలను ఉభయ పక్షాలవారు వాపసు చేయడం విషయంలో మాత్రం ఇంకా పరస్పరాంగీకారం ఏర్పడలేదు కాని మిగిలిన అన్ని అంశములలోను అంగీకారం కుదిరింది అని బ్రహ్మైనా వార్తాసంస్థ ప్రకటించింది.

వివాహం

కృష్ణాజిల్లా గవర్నమెంటు ప్లీడరు మురుమళ్ల రామకృష్ణరావుగారు తమ ప్రథమపుత్రిక చి॥ సౌ॥ కృష్ణకుమారిని చి॥ గుడివాటి శ్రీరామచంద్రరావుకు యిచ్చి, జూలై 27 వ తేదీన వివాహం చేశారు. పురప్రముఖు లనేకమంది వచ్చి వధూవరుల శుభాశీర్వదించారు. ఆ పాయంకాలం మిత్రులకు అల్పాహారవిందు చేశారు. మద్రాసు గవర్నరు, మంత్రులు ప్రధాన వ్యాయమాత్రి వధూవరులను ఆశీర్వదిస్తూ సందేశాలు పంపారు.

సూర్యాపేట తాలూకాకు ఆహారధాన్యాల సప్లయి

జిల్లా కలెక్టరుగారి హామీ

సూర్యాపేట, ఆగస్టు 6: ఈ తాలూకాకు ఆహారధాన్యాలను అవసరమైనంతవరకు ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నామని నల్లగొండజిల్లా కలెక్టర్ పర్సా వెంకటేశ్వర్రావుగారు తెల్పారు. ఈ తాలూకాలో ఆహార పరిస్థితి, క్లిష్టతరంగా ఉన్నదనే విషయాన్ని మేము గుర్తించాం. కాని, దాన్ని గోరంతలు కొండంతలు చేయకుండా, ధైర్యతలను గుర్తించి పట్టానికి లోబడిఉండాలి. ధైర్యతలను అధిగమించి పనిచేసేటట్లు చేయాలను. డబ్బు లేకుండా ఆహారధాన్యాన్ని ఇప్పించడమని ప్రభుత్వోద్యోగులను కోరడంలో అర్థం లేదు. ధైర్యతలను గుర్తించనిచో సమస్యలు పరిష్కారం కావు. చౌక డిపోలద్వారా గ్రామాలలో, అవసరమైన ఆహారధాన్యాలను అమ్మించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సూర్యాపేటనుండి కొన్ని బందలపల్లాలు పల్లె ప్రాంతీయులు తీసుకొని విక్రయిస్తున్నారు అని కలెక్టరుగారన్నారు.

హమాలీల ఘర్షణ

స్థానిక హమాలీలు ఈ మధ్య ఘర్షణ పడ్డారు. వ్యాపారస్తులు తెప్పించుకునే సరుకులను లారీలపైనుండి మేందించుకొనుటకు, మేందించుకొనుటకు కుదిరాన్నారు. కొందరు, వ్యాపారస్తులు మీరు ఎవరు దక్షు పేమేదించుకుంటారు అని దించుకున్నారు మరికొందరు. పాత హమాలీలు కూలీ దించుకున్నారు. పరిస్థితులు విషమించుకొనుచున్నవి. పరిస్థితులు విషమించకుండా యే దృష్టితో కొందరు పోలీసుకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. (స్వ. వి.)

ఖమ్మంమెట్టు కమ్మవిద్యార్థి సహాయ సంఘం

ఖమ్మంమెట్టు, ఆగస్టు 1: స్థానిక కమ్మవిద్యార్థి సహాయసంఘ కార్యవర్గము జూలై 29-వ సమావేశమైనట్లు భవన నిర్మాణాలు సంఘ అధ్యక్షుడు విద్యాధికారి సంఘ సంపర్కర్త కొమ్మనేని రోశయ్య చౌదరిగారి నిర్యాణమునకు సంతాపము, వారికుటుంబమునకు సానుభూతిని తెల్పుతు, తీర్మానించారు.

రోశయ్యగారి పుణ్యకార్యము చలసాని జనవరి, మరణము, వారి సేవను క్లుప్తముగా చెక్కించి కోటల్ భవనమునకు స్థాపించవలెనని; పెద్ద హాలులో వారిఫోటో పెట్టవలెనని తీర్మానించారు.

సంఘమునకు అధ్యక్షుడుగ చావా వెంకటకోటయ్యగారిని ఉపాధ్యక్షుడుగా వేములపల్లి భాస్కరరావుగారిని, కార్యదర్శులుగ రాపాల్లి శంకరయ్య, దంగేల లింగయ్యగార్లను, సభ్యులుగ కాత పీతారామయ్య, మూడుగండ వెంకటబుచ్చయ్య గోగినేని ముత్తయ్య బోడ్డ సత్యనారాయణ డాక్టరు చాపరాల అళ్వదాసు గంగవరపు లక్ష్మీనారాయణ, కాళుమూరి నారాయణ వంకినేని రామచంద్రయ్య చౌదరి రాదిర్య కాళుపయ్య పోట్ల వెంకటయ్య పలంపల్లి రామచంద్రయ్యగార్లను ఎన్నుకొన్నారు. సంఘ నియమావళిని రుచిరీగా సవరించి వెంటనే సంఘమును రిజిస్టరీ చేయించుటకు తీర్మానించారు.

హరిజనులపై కార్యవర్గం ఆదరోజున కాళుమూరి నారాయణగారి అధ్యక్షతను సమావేశమై కార్యదర్శి కొమ్మనేని రోశయ్యగారి మరణమునకు సంతాపము వెల్లడిస్తూ తీర్మానించారు. వారిపాటి పేదవం కోటేశ్వరిగారిని, కోటి లింగంగారి కార్యవర్గ పర్యవేక్షకుడ్ని, కాళూరి కృష్ణమూర్తిగారిని యెన్నుకొన్నారు.

హరిజనులపై దౌర్జన్యం

జనగాం, ఆగస్టు 6: హైదరాబాద్ దళిత జాతీయ సంఘ కార్యకారిణీ సభ్యులు ముదనాములగారు మరి విలేఖరితో మాట్లాడుతూ హరిజనులపై భూస్వాములు దౌర్జన్యములు చేయుచున్నారు జనగాం తాలూకాలో చేరిన మచ్చుపాడు గ్రామము హరిజనులకు దాదాపు 80 ఎకరాల భూమి స్థానికులకు ప్రభుత్వం ఇచ్చియుండెను. ఆ భూమిలో ఈ సంవత్సరం పిడ్యము చేయబడెను. భూస్వాములు పంట చేసుకు కుళువులచే బెదిరించి పారిపోవునట్లు చేశారు. ఈ విషయాన్ని స్థానిక తహశీల్దారుగారికి తెలిపినా వారు పోలీసుకు సంబంధిత అధికారులకు దర్యాప్తు తీసుకొనుటకై వ్రాసినారు అని వారు చెప్పారు. (స్వ. వి.)

ఇల్లెందు తాలూకాలో

దొంగతనాలు

ఇల్లెందు, ఆగస్టు 6: ఇల్లెందు తాలూకా కాంగ్రెసు అడహాక్ కమిటి అధ్యక్షుడు దాసరి వెంకట్రాములుగారు యీ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు గత రెండు వారాలలో యీ తాలూకాలోని బొమ్మనపల్లి, కుల్తానగరం, ముత్యాలంపాడు, నీమల పాడు, తడికలపూడి, బోడు, యర్లెందు గ్రామాలలో దాదాపు యిరువై దూడు వేల రూపాయల వాత్తు చోరీ అయినది. దీనివల్ల తాలూకాలో ప్రజలు భీతావహం పొంది వున్నారు. పోలీసువారు తగు శ్రద్ధ పత్రులలో దొంగతనాల నివారణను తగుచర్య తీసుకుంటారని ఆశిస్తున్నాము.

ముల్కీ సర్టిఫికెట్ల జారీ నిబంధనల బిగింపు

హైద్రాబాదు మంత్రివర్గ ఉపసంఘ ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 6: ముల్కీ సర్టిఫికెట్లు ఇచ్చే నిబంధనలను, దృఢతరం చేసే పుద్దేశ్యంతో, సవరించేందుకు మంత్రివర్గం ఒక ఉపసంఘమును ఏర్పాటు చేసినట్లు తెలిసింది. తప్పుపాత్యంతెప్పి ముల్కీ సర్టిఫికెట్లు పొందిన వారిపై చర్య తీసుకొనే విషయమై కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది

హరిజన పాఠశాలల పరివర్తన

హరిజనులకు ఉద్దేశించిన ప్రత్యేక పాఠశాలలను సాధారణ పాఠశాలలుగా మార్చడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిసింది అన్ని స్కూళ్లలోనూ అందరికీ ప్రవేశ ముంటోంది కనుక ఈ ప్రత్యేకత అవసరమనీ, పైగా ఈ విధంగా వుండడం మన రాజ్యాంగానికి ధర్మాలకు విరుద్ధమనీ భావించినట్లు తెలిసింది.

సహ విద్య

ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలలోసహ విద్యకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రాథమిక పాఠశాలలో ఇది నిర్బంధం. మాధ్యమిక, ఉన్నత పాఠశాలలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఇష్టంమీద ఆధారపడి వుంటుంది. ఉన్నత పాఠశాలల విషయంలో కొన్ని ప్రత్యేక సందర్భాలలో విద్యాశాఖ డైరెక్టరు అనుమతి కూడా అవసరం.

ఆహార పరిశోధక రసాయనశాల

హైదరాబాదులో ఒక ఆహార పరిశోధక రసాయనశాలను ఇక్కడి మార్చటానికి నిశ్చయం జరిగినట్లు తెలిసింది. ఈశాలనిమిత్తం ఉస్మానియా విశ్వవిద్యాలయం దగ్గర 88 ఎకరాల ప్రదేశం కేటాయించారు.

నీలో పబ్లిసిటీ కమిటీవారు ఎ. వి. సుబ్బారావుగారు, డి ఎల్ పెంటు కమిటీవారు పదవిమీదా పనిచేస్తారు.

డెవలప్‌మెంటు కమిటీవారు జహీర్ అహమ్మద్ భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శిగా నియుక్తులైనారు.

మూడుపాటి మాసుమంతీరావు, స్వామి రామానంద తీర్థగార్లను ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటులో యాజక్షేత్ర సభ్యులుగా ఛాన్సెలరు నియమించారు. మామిడంతి రావు, స్వామితీర్థగార్లు రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా విద్యారంగంలో చేసినసేవల దృష్ట్యా ఈ నియామకం జరిగింది.

బిల్ అలం చెరువువద్ద కానిస్టేబుల్ హత్య: ఒకనిలాకైస్టు

మీర్ అలం చెరువు వద్ద జూలై 6 వ జరిగిన కానిస్టేబుల్ రాజ హత్య సందర్భంలో బనగపల్లి నివాసులు ఒకనిని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన మరిద్దరు కనిపించలేదని నేడు పోలీసు లన్నారు.

మానుకోట విద్యార్థుల సమ్మె-ప్రదర్శనం

మానుకోట ఆగస్టు 6: స్థానిక విద్యార్థులు సుమారు 1000 మంది నేడు శుక్రవారం స్కూళ్ళకు పోకుండా, వీధులలో 'రేషనింగు బెల్లిపోవాలి' అని నినాదాలు చేసుకొంటూ తిరిగారు. వరంగల్లు విద్యార్థి సంఘ తీర్మానాన్ని పాటించి ఇది జరిగింది.

రేషన్యూ విడుదల

వరంగల్లు జైలులో 6 ఎండ్లు రేషన్యూగా వున్న తుమ్మల వేంకయ్యను ఇనుపల విడుదల చేశారు. ఈయనను జి. ప్రా. కో. 151 కు. ప్రకారం మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచారు. రూ. 5000 జామీనుపై మేజిస్ట్రేటు ఈయనను విడిచి పెట్టారు. స్వ. వి.

తెలంగాణా వార్తలు

జనగాం

జూలై 31-వ ఇక్కడ తహశీల్ అవరణలో నవ మహోత్సవము జరిగినది. గాంధర్వదాసు రావు (తహశీల్దారు) గారు ప్రారంభించారు. అధికారులు అధికారులు ఉత్సవములో పాల్గొన్నారు.

ఖమ్మంమెట్టు

స్థానిక తహశీలు దారిగారి అధ్యక్షతన జూలై 31-వ నవమహోత్సవము జరిగినది. ఖమ్మంమెట్టు అదిష్టవల్ కలెక్టరు మొహిదీ అలీగారు ఉత్సవమును ప్రారంభిస్తూ ఒక మెళుకువను తహశీలు ఆఫీసులో పాటారు. ఈ సందర్భంలో తహశీలు ఆఫీసులో ఒక బహిరంగ సమావేశము మొహిదీ అలీగారి అధ్యక్షతను జరిగింది. వరంగల్లు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కొలిపాక వెంకటరావు, హీరాలాల్ మోరియా, కందిబండి రంగారావు, కె. వి. రెడ్డిగార్లు ప్రసంగించారు. తహశీలుదారు మహబూబ్ హుస్సేన్ గారు కృతజ్ఞత తెల్పారు. తదనంతరం సభావదులకు విందు జరిగింది.

మానుకోట

హైదరాబాదు ఆయుర్వేద సంఘ స్థానికశాఖ అధ్యక్షుడు, ప్రశాపురి రత్నయ్యగారి అధ్యక్షతను జూలై 27-వ ఇక్కడొక సభ జరిగింది. డాక్టర్ గోపాలరావు మింగళి రంగారావు డాక్టర్ శ్రీ వీరన్న, కొండారావు స్వామిగార్లు ప్రసంగించారు.

కొత్తగూడెం

వి. వి. వి. అనాథశ్రమ పైమూర్ ఈ మధ్య ఇక్కడికి వచ్చి కాలరీస్ లో కార్మికులకు గల కొత్తశాఖలను పరిశీలించారు.

పాల్వంచా, తాసిల్దార్ కె. జానాదారెడ్డి గారికి బదిలీ అయిన సందర్భంలో ఇక్కడ అధికారులు, అధికారులు వారికి విడ్కోలు విందు చేశారు.

ఆగస్టు 9వ ఇక్కడ అంబుజార్ సబ్ ఇన్‌స్పెక్టర్ రేసురు జాదరలను అరెస్టు చేసి, పాల్వంచ కోర్టులో శిక్ష పెట్టారు.

పట్టణకాంగ్రెస్ పూర్వాధ్యక్షుడు ఎన్. వెంకటేశంగారు కొత్త అధ్యక్షుడు పై శ్రీ రామమూర్తిగారికి కార్యాలయాన్ని స్వాధీన పరిచారు.

వరంగల్లు జిల్లా ముస్తాజరుల సమావేశం

కొత్త కార్యవర్గ ఎన్నిక

వరంగల్లు, ఆగస్టు 4: ఈ జిల్లా ముస్తాజరులు 300 మంది జూలై 30 వ తేదీ సమ్మేళనాలకు జీవాలయములో కంసత్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమై యీ దిగువ కార్యవర్గమును ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: కొమరపల్లి లింగన్న, ఉపాధ్యక్షులు: రాయ వెంకయ్య, యం. లక్ష్మీనరసయ్య, ముడపల్లి వీరన్న, కార్యదర్శులు: యం. మల్లేశం, కె. వి. నరసింహారావు, కోశాధికారి: యల్. భాస్కయ్య, కార్యవర్గ సభ్యులు: పడ్డిపోయిన రామస్వామి, ఎర్రం కనకయ్య, గంగాప్రసాద్, మహమ్మద్ అప్జల్, వి. సత్యనారాయణ, డి వెంకట్రాజం, కె. వెంకటేశ్వర్ గౌడ్, సమ్మడి రామస్వామి, ఓ. లక్ష్మీనారాయణ, ఇల సరపు బాలయ్యగార్లు

ఇంకా అయిదుగురు సభ్యులను కార్యవర్గములో చేర్చుకొనుటకై ఈ సంఘానికి అధికారము ఇయ్యడమైనది. ముగ్గురు సభ్యులతో "నియమావళి" తయారు చేయుటకు ఒక ఉపసంఘమును ఎన్నుకొనైనది.

అమ్మకంపన్ను విధింపులో లోట్లు

వరంగల్, ఆగస్టు 8: ప్రభుత్వం నిర్ణయించిన సేల్సుటాక్సుకు నిరసనగా, స్థానిక వర్తకులు యెన్న, నిన్న, నేడు హర్తాళ్ జరిపారు ఈ సందర్భంలో, స్థానిక ఎం ఎల్. ఎ. యం. యస్. రాజలింగంగారి సమక్షంలో వర్తకుల సమావేశమై యీ పన్నులవల్ల నష్టపడుచున్న సన్నివేశాలను దర్శించారు. ఈ పన్ను ఏ విధంగా అమలుజరుగుతుంది స్పష్టీకరించలేదనీ, పన్ను నిర్ణయించిన కొన్ని వస్తువుల అమ్మకంలో సరిఅగు నిర్వచనం చేయలేదనీ, సం॥ ఒక్కంటికి రు. 2400/- చేలవనీ, కాసనసభా పన్నునికి నిర్ణయించిన ప్రభుత్వం, ఆ మొత్తం ఆదాయం గల మధ్య తరగతి వర్తకులను పన్ను నుండి మినహాయించవలెనని, వాదించారు.

బహుస్థానకుంకంగారి, ఏకస్థానకుంకంగారి, భారతదేశం అంతటా ఒకరీతిగా ఉండటం అత్యవసరమున్న అభిప్రాయాన్ని వర్తక ప్రముఖులు ఏకగ్రీవంగా వెల్లడించారు. పన్నులను కొన్నిటిని, పన్నునుండి మినహాయించినను, ఆ పన్నులు, ఫలితాలు గా మూడ్చవలసినదే పన్ను వెల్లించవలసి రావడంవలన హోటళ్ళకు నష్టం ఏర్పడుతున్నదనీ, అమదంగిం జలకు వలెనే పన్ను విషయంలో వేరుపెడగకుండా వర్తింపచేయాలనీ, అలాగే ఇనుమును వ్యవసాయ పరికరాలు నిమిత్తము అమ్మవలసిరాగా పన్ను ఉండవలదనీ, కొనుగోలుదారులవద్ద వసూలు చేయటం సాధ్యపడదనీ, కాని, వర్తకులు ఈ విషయం చెప్పినను అధికారులు నమ్మకపోవడం, ఇలాగే ప్రత్తిగింజలు తిరిగివస్తువులను గూర్చి జరుగు అవకాశం వున్నదని వర్